తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దిన పత్రిక

TELUGU DAILY

కామారెడ్డి | శుక్రవారం, | పేజీలు: 12

సంపుటి: 2 సంచిక: 274 | ఆగస్టు 09, 2024 | వెల: రూ.3/-

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, VIJAYAWADA, VISHAKHAPATNAM, TIRUPATI

హైదరాబాద్ లో

ఛార్లస్ స్వాబ్

- కొత్తగా టెక్నాలజీ డెవెలప్ మెంట్ సెంటర్
- డల్లాస్లో సీఎంతో కంపెనీ ప్రతినిధుల చర్చలు

12 లో

ఫైనాన్షియల్ సర్వీసెస్లో ప్రపంచంలో పేరొందిన చార్లెస్ స్వాబ్ కంపెనీ హైదరాబాద్ లో టెక్నాలజీ డెవలప్?మెంట్? సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. భారత్లోనే ఈ కంపెనీ నెలకొల్పే మొదటి సెంటర్ ఇదే కావటం విశేషం.అమెరికా పర్యటనలో భాగంగా డల్లాస్ లో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్?బాబుతో ఈ కంపెనీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ లు డెన్నిస్ హెూవార్డ్, రామ బొక్కా సారథ్యంలో ప్రతినిధులు చర్చలు జరిపారు. ఈ సందర్భంగా టెక్నాలజీ అండ్ డెవెలప్?మెంట్? సెంటర్ ఏర్పాటుపై కీలక నిర్ణయాన్ని వెల్లడించారు.

ఆదివాసి గూడేల అభివృద్ధిదే

నిజమైన అభివృద్ధి

- : మంత్రి సీతక్క
- అంబేద్కర్ వర్శిటీ లో "ఆదివాసీ
- జీవనోపాధి పద్ధతులు
- సాధికారత సాధనలో సమస్యలు
- మరియు వ్యూహాలు" అనేఅంశంపై 2 రోజుల
- అంతర్జాతీయ సదస్సు ప్రారంభం

12 లో

ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం గురువారం హైదరాబాద్ లో జరిగింది.
ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సీతక్క.. పిల్లలకు బహుమతులను అందజేసి, డ్రగ్స్ కు వ్యతిరేకంగా వారితో ప్రమాణం చేయించారు.

హైదరాబాద్,

: దేశంలోని మారుమూల ప్రాంతాలు, ఆదివాసీ గూడేల అభివృద్ధి జరిగినప్పుడే నిజమైన అభివృద్ధి అని రాష్ట్ర మంత్రి డా. దాసరి అనసూయ సీతక్క అభిప్రాయపడ్డారు.

త్వరలో పడకల ఆసుపత్రి కి శంఖుస్థాపన.

- సంగారెడ్డి జిల్లా కేంద్రంలో త్వరలో 500 పడకల ఆసుపత్రి కి శంఖుస్థాపన.
- వైద్య వృత్తి పవిత్ర మైనది.
- వైద్య వృత్తి కి న్యాయం చేయాలి .
- వైద్య వృత్తి లో బాధ్యత , జవాబుదారితనం కల్గి ఉండాలి
- తెలంగాణ లో ప్రతి పౌరునికి నాణ్యత తో కూడిన ఉచిత వైద్యం అందించడం ప్రభుత్వ జయం .
- ఆరోగ్య రీత్యా సంగారెడ్డి పట్టణం గుండెకాయ లాంటిది.
- దవాఖానా పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలి

12 లో

సంగారెడ్డి జిల్లా ఆగస్టు08(వుదయం ప్రతినిధి): ప్రైవేటు దవాఖానా లు మెడికల్ చట్టాలను పాటించాలి ఎ– తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మిక చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఔట్ పేషెంట్ వార్డును మంత్రి పరిశీలించారు . ఆసుపత్రిలో శానిటేషన్ కార్యక్రమాలు చేపట్టాలని పరిశుభ్రత పాటించాలని ఆసుపత్రి సూపర్డెంట్ కోసం సూచించారు. ఈ సందర్భంగా మెడిసిన్ స్టాక్ రూమ్ లో డయాలసిస్ సెంటర్ ని మంత్రి పరిశీలించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాల లో అధ్యాపకులతో మేడికో లతో సమావేశం

హైదరాబాదులో పరిశ్రమలు స్థాపించండి

సంపూర్ణ సహకారం అందిస్తాం

- బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ గ్యారెట్

విన్ ఓవెన్ తో డిప్యూటీ సీఎంభట్టి విక్రమార్కమల్లు

హైదరాబాద్ : అన్ని రకాల వసతులు ఉన్న హైదరాబాదులో పరిశ్రమలు స్థాపించండి ప్రభుత్వ పక్షాన సంపూర్ణ సహకారం అందిస్తామని బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ గ్యారెట్ విన్ ఓవెన్ ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కోరారు. గురువారం ఉదయం ప్రజాభవన్లో డిప్యూటీ సీఎంతో బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ గ్యా రెట్, బ్రిటిష్ హై కమిషన్ పొలిటికల్ ఎకానమీ అడ్వైజర్ నలిని రఘురామన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఇరువురు మధ్య మౌలిక సదుపాయాలు, గ్రీన్ ఎనర్జీ, అర్బన్ డెవలప్మెంట్, స్కిల్ డెవలప్మెంట్ వంటి అంశాలు చర్చించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ పరిశ్రమలు స్థాపించడానికి హైదరాబాద్ స్వర్గధామం లాంటిది అని వివరించారు. అందరికీ అనుకూలమైన వాతావరణం, తక్కువ ధరలో మానవ వనరులు, నిరంతరాయం నాణ్యమైన విద్యుత్ సరఫరా , తాగునీటి కొరత లేని పరిస్థితి వంటి సదుపాయాలను వివరించారు. వీటికి తోడు రీజనల్ రింగ్ రోడ్డు, మూసి పరివాహక ప్రాంత అభివృద్ధి కి జరుగుతున్న కార్యాచరణను వివరించారు.

రేపు కేరళ కు మోడీ

- వయనాడ్ లో పర్యటించనున్న ప్రధాని

ప్రధాని నరేంద్రమోదీ కేరళలోని వయనాడ్ జిల్లాలో పర్యటించనున్నారు. వరద, కొండచరియలు విరిగిన ప్రాంతంలో ఈ నెల 10న ఏరియల్ సర్వే నిర్వహించనున్నారు. కొండచరియలు విరిగిపడిన ప్రాంతాన్ని ఆ రోజున 12 గంటలకు సందర్శిస్తారు. అనంతరం సహాయక శిబిరాలను సందర్శిస్తారు.ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించనున్నారు. ప్రత్యేక విమానంలో కన్నూర్ విమానాశ్రయానికి చేరుకొని, ఐఏఎఫ్ హెలికాప్టర్లో వయనాడ్కు వెళతారు. తిరిగి సాయంత్రం 4 గంటలకు ఢిల్లీకి బయలుదేరుతారు. వయనాడ్ విపత్తును పర్యవేక్షిస్తున్న కేరళ కేబినెట్ సబ్ కమిటీ, జిల్లా యంత్రాంగం మోదీకి స్వాగతం పలుకుతుంది. ఈరోజు అడ్వాన్స్ స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ బృందం వయనాడ్ను సందర్శించింది. మోడీ హెలికాప్టర్ కోసం సేఫ్ ల్యాండింగ్ జోన్ను పరిశీలించింది. ప్రధాని పర్యటనను క్రమబద్ధీకరించేందుకు కేరళ పోలీసులు ఎస్పీజీతో సన్నిహితంగా సమన్వయం చేసుకున్నారు.

బంగ్లాదేశ్ హింసాకాండ, అల్లర్లలో 232 మంది హత్య

న్యూ డిల్లీ ఆగష్టు 8 :షేక్ హసీనా ప్రభుత్వ పతనానంతరం సోమవారం నుంచి దేశవ్యాప్తంగా జరుగుతున్న హింసాకాండ, అల్లర్లలో 232 మంది హత్యకు గురైనట్లు గురువారం పత్రికా వార్తలు తెలిపాయి. జులై రెండవ వారంలో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ప్రారంభమైన నిరసనలలో మరణించిన వారితో కలుపుకుంటే ఇప్పటి వరకు 560 మంది పౌరులు మరణించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా యువత చేపట్టిన ఆందోళనలు తీవ్ర రూపం దాల్చడంతో ప్రధాని పదవికి రాజీనామా చేసి షేక్ హసీనా దేశం విడిచి వెళ్లిపోయారు. బుధవారం 21 మంది హత్యకు గురికాగా మంగళవారం 232 మంది మరణించారు. మంగళవారం కషింపూర్ హైసెక్యూరిటీ కారాగారం నుంచి 209 మంది ఖైదీలు పరారయ్యారు.పారి పోతున్న ఖైదీలను పట్టుకునే క్రమంలో కారాగార భద్రతా సిబ్బంది జరిపిన కాల్పులలో ముగ్గురు తీవ్రవాదులతోసహా ఆరుగురు మరణించారు. భద్రతా సిబ్బందిపై దాడులు జరుగుతున్నట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో విధులలో చేరడానికి పోలీసులు నిరాకరిస్తున్నారు. దీంతో పోలీసు సిబ్బంది విధులలో చేరేందుకు వీలుగా ప్రజలు సహకరించాలని పోలీసు ప్రధాన కార్యాలయం విజ్ఞప్తి చేసింది. గత మూడు రోజులుగా రోడ్లపై ట్రాఫిక్ పోలీసులు ఎవరూ కనిపించడం లేదు. దీంతో విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తామే ట్రాఫిక్ నియంత్రణ చేపట్టారు. ఇలా ఉండగా దేశం విడిచి పారిపోవడానికి ప్రయత్నించిన ఆవామీ లీగ్కు చెందిన ఇద్దరు నాయకులను చువదంగలోని దర్శన ఐసిపి చెక్ పోస్టు వద్ద బార్డర్ గార్డ్ బంగ్లాదేశ్(సిసిబి) బుధవారం అదుపులోకి తీసుకుంది. భారత్లోకి చొరబడేందుకు ప్రయత్నించిన వారిద్దరినీ అదుపులోకి తీసుకున్న ప్రశ్నిస్తున్నారు.

న్యూ డిల్లీ ఆగష్టు 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్):షేక్ హసీనా ప్రభుత్వ పతనానంతరం సోమవారం నుంచి దేశవ్యాప్తంగా జరుగుతున్న హింసాకాండ, అల్లర్లలో 232 మంది హత్యకు గురైనట్లు గురువారం పత్రికా వార్తలు తెలిపాయి. జులై రెండవ వారంలో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ప్రారంభమైన నిరసనలలో మరణించిన వారితో కలుపుకుంటే ఇప్పటి వరకు 560 మంది పౌరులు మరణించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా యువత చేపట్టిన ఆందోళనలు తీవ్ర రూపం దాల్చడంతో ప్రధాని పదవికి రాజీనామా చేసి షేక్ హసీనా దేశం విడిచి వెళ్లిపోయారు. బుధవారం 21 మంది హత్యకు గురికాగా మంగళవారం 232 మంది మరణించారు. మంగళవారం కషింపూర్ హైసెక్యూరిటీ కారాగారం నుంచి 209 మంది ఖైదీలు పరారయ్యారు.పారి పోతున్న ఖైదీలను పట్టుకునే క్రమంలో కారాగార భద్రతా సిబ్బంది జరిపిన కాల్పులలో ముగ్గురు తీవ్రవాదులతోసహా ఆరుగురు మరణించారు. భద్రతా సిబ్బందిపై దాడులు జరుగుతున్నట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో విధులలో చేరడానికి పోలీసులు నిరాకరిస్తున్నారు. దీంతో పోలీసు సిబ్బంది విధులలో చేరేందుకు వీలుగా ప్రజలు సహకరించాలని పోలీసు ప్రధాన కార్యాలయం విజ్ఞప్తి చేసింది. గత మూడు రోజులుగా రోడ్లపై ట్రాఫిక్ పోలీసులు ఎవరూ కనిపించడం లేదు. దీంతో విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తామే ట్రాఫిక్ నియంత్రణ చేపట్టారు. ఇలా ఉండగా దేశం విడిచి పారిపోవడానికి ప్రయత్నించిన ఆవామీ లీగ్కు చెందిన ఇద్దరు నాయకులను చువదంగలోని దర్శన ఐసిపి చెక్ పోస్టు వద్ద బార్డర్ గార్డ్ బంగ్లాదేశ్(సిసిబి) బుధవారం అదుపులోకి తీసుకుంది. భారత్లోకి చొరబడేందుకు ప్రయత్నించిన వారిద్దరినీ అదుపులోకి తీసుకున్న ప్రశ్నిస్తున్నారు.

తెలంగాణ సీనియర్ ఐపీఎస్ అధికారులకు పదోన్నతులు..

అదనపు డీజీలకు ప్రమోషన్లు..

1. ఇంటెలిజెన్స్ డీజీగా శివధర్ రెడ్డి..
2. జైళ్ల శాఖ డీజీగా సౌమ్య మిశ్రా..
3. డీజీ కేడర్లో హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస రెడ్డి..
4. సీఐడీ డీజీగా షికా గోయల్..
5. తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్గా అభిలాష బిస్త్..

పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 8: స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా నాగిరెడ్డిపేట మండలం మాల్తుమ్మెద గ్రామంలో గల ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు గులాబీ పూలతో స్వాగతం పలికిన కళాశాల విద్యార్థులు. సువిశాలమైన 25 ఎకరాల స్థలంలో ఏరువాక కేంద్రం ద్వారా నిర్మించిన ఈ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణ గల రాశివనం, గార్డెనింగ్, ఇతర ప్లాంటేషన్ ను సందర్శించి ఆయిల్ ఫామ్ మొక్కల పెంపకానికి అవకాశం ఉన్న జిల్లాలోని ప్రాంతాలలో ఆయిల్ ఫామ్ మొక్కల పెంపకానికి రైతులని ప్రోత్సహించాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి భాగ్యలక్ష్మి ని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అలాగే పాలిటెక్నిక్ పూర్తి అయిన తర్వాత ఏం చదువుతారని విద్యార్థులను అడిగి శ్రద్ధ, క్రమశిక్షణతో చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానానికి ఎదగాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఆర్డీవో మన్నె ప్రభాకర్, డిఆర్డిఓ సురేందర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, ఎంపీడీవో, ఏరువాక శాస్త్రవేత్తలు, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

గోపాల్ పేట జిల్లా పరిషత్ హైస్కూల్ ని ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులతో కలిసి మొక్కలను నాటిన

–జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 8: గురువారం నాగిరెడ్డిపేట మండలం గోపాల్ పేట జిల్లా పరిషత్ హైస్కూల్ ని ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులతో కలిసి మొక్కలను నాటి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన పనులను పరిశీలించారు. పదవ తరగతి గదిలో విద్యార్థులతో మాట్లాడి ఎండాకాలం సెలవుల అనంతరం పాఠశాలకు తిరిగి వచ్చినప్పుడు పాఠశాలలో ఎలాంటి తేడాలు కనిపించాయని విద్యార్థులను అడగగా కొత్తగా ఫ్యాన్లు, విద్యుత్ లైట్లు, కొత్త చాక్ బోర్డు, త్రాగునీటి నల్లాలు, కిటికీల డోర్లు, చిన్నచిన్న రిపేర్లు కనబడ్డాయని విద్యార్థులు జిల్లా కలెక్టర్ కు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలలో మౌలిక సదుపాయాలను కల్పించిందని అన్నారు. అదేవిధంగా ఉన్నత ప్రమాణాలు కలిగిన ఉపాధ్యాయులచే మీకు విద్యాబోధన జరుగుతుందని మీ అభిరుచికి తగ్గట్టుగా భవిష్యత్తులో స్థిరపడేలా చదువుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఆర్డిఓ మన్నె ప్రభాకర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, మండల విద్యాశాఖ అధికారి వెంకటేశం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్రామిరెడ్డి తదితరులు ఉన్నారు.

క్రీడా ప్రాంగణంలో మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 8: స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా నాగిరెడ్డిపేట మండలం మాల్తుమ్మెద గ్రామంలో గల రైతు వేదిక ఆవరణలోని తెలంగాణ క్రీడా ప్రాంగణంలో మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎల్లారెడ్డి ఆర్డీవో మన్నె ప్రభాకర్, డిఆర్డిఓ సురేందర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్. మొక్కలను పెట్టి సంరక్షించడంలో ప్రతిభ కనపరుస్తున్న వనసేవిక రామయ్యను జిల్లా కలెక్టర్ శాలువాతో సన్మానించారు. త్వరలో రాఖి పండగ వస్తున్న నేపథ్యంలో మండలం మహిళా సమాఖ్య సభ్యురాల్లు జిల్లా కలెక్టర్ కు రాఖీని కట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మొక్కలు మానవ మనుగడకు మూలాధారమని రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం మేరకు అధికార యంత్రాంగంతో పాటు ప్రజలు వన మహోత్సవం కార్యక్రమంలో విరివిగా పాల్గొని తమకు నచ్చిన వారి పేరు మీద మొక్కలు నాటాలని అన్నారు. మొక్కలు నాటడంతోపాటు వాటిని చిన్న పిల్లలు లాగా సంరక్షించి పెద్దవి చేస్తే పర్యావరణ పరిరక్షణకు ఉపయోగపడే వృక్షాలుగా తయారవుతాయని అన్నారు.

సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 8): సీజన్ వ్యాధుల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ ఎం ఎల్ హెచ్ పి.రాజు అన్నారు. నాగర్ కర్నూలు జిల్లా ఉప్పునుంతల మండల పరిధిలోగల తాడూరు గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం సబ్ సెంటర్ వైద్యుడు ఎంఎల్ పిహెచ్ రాజు సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో తిరుగుతూ ప్రజలకు సీజన్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలంటూ అవగాహన కల్పించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని దోమలు రాకుండా చూసుకోవాలని పలు జాగ్రత్తలు ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజుతోపాటు ఏఎన్ఎం మల్లేశ్వరి, సుధాకర్, ఆశా వర్కర్ చంద్రకళ, వెంకటమ్మ, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

మెదక్ జిల్లా అక్కన్నపేట రైల్వేస్టేషన్ ను ఎంపీ రఘునాథరావు పట్టించుకోవడం లేదు.

– అక్కన్నపేట గ్రామానికి చెందిన గోవర్ధన్ ఆరోపణ.

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 8: ఎంపీ రఘునందన్ రావుకి సూచించినట్లుగా మెదక్ జిల్లా అక్కన్నపేట రైల్వే స్టేషన్ కు అజంతా, రాయలసీమ ఎక్స్ప్రెస్ ఆపాలని లీటర్ ద్వారా అక్కన్నపేట రైల్వే స్టేషన్కు వచ్చింది. అది వచ్చి కూడా రెండు నెలలు అవుతుంది. అయినా రఘునందన్ రావు ఇప్పటివరకు స్టేషన్కు రాలేదు.

పటాన్చెరువు సైడులోనే ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తున్నా రని అక్కన్నపేట్ ఎందుకు ఇవ్వడం లేదు. రైల్వే స్టేషన్ కు ఎందుకు ఇవ్వడం లేదు. తూర్పు సైడ్ లో రామాయంపేట పడమట్లో మెదక్ మధ్యలో అక్కన్నపేట రైల్వే స్టేషన్ జంక్షన్ ఉన్నందున ప్రతి ఒక్క ఎక్స్ప్రెషన్ ఆపాలని రఘునందన్ రావుకి విజ్ఞప్తి చేశారు. అయినా పట్టించుకోకుండా ఎక్కడో ఉన్న పొటాన్చెరువు మీద కాన్సెంట్ పెట్టి మెదక్ మీద పెట్టకపోవడం చాలా బాధాకరం. ఇప్పటికైనా పక్కన స్టేషన్లో కామారెడ్డి లో ఎన్ని బండ్లు ఆగుతాయో అన్ని బండ్లు ఇక్కడ ఆపాలని ప్రతి ఒక్కరు చెప్పాలి. బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కొత్త ప్రభాకర్ చేసినట్టుగానే రఘునందన్ రావు కూడా అదే మాదిరిగా వెళ్తున్నాడు.

ఇప్పటికైనా సర్దిద్దుకోవాలని వేడుకుంటున్నాం లేకపోతే ఇంకా ఎప్పటికీ కూడా ఆయన మనకు పని చేయడు ఇట్టి విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించి రఘునందన్ రావుకుకి చేరేవరకు షేర్ చేయగలరని అక్కన్నపేట గ్రామానికి చెందిన గోవర్ధన్ కోరారు.

నూతన బాధ్యతలు స్వీకరించిన సీఐ ప్రవీణ్ కుమార్

తెలంగాణ కెరటం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి 8 ధర్మసాగర్ మండల స్థానిక సీఐ మహేందర్ వృత్తి రీత్యా బదిలీపై వెళ్లడంతో నూతన సిఐ పదవి బాధ్యతలు స్వీకరించిన ప్రవీణ్ కుమార్

అచ్చంపేట ఫోటోగ్రాఫర్ యూనియన్ ప్రచార కమిటీ కార్యదర్శిని సన్మానించిన సభ్యులు.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 8): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట తాలూకా ఫోటో మరియు వీడియో అసోసియేషన్ ప్రచార కమిటీ కార్యదర్శిగా పిల్లి బాలరాజును గురువారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రచార కమిటీ కార్యదర్శిగా ఎన్నికైన బాలరాజును ఫోటో యూనియన్ ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట తాలూకా ఫోటో మరియు వీడియో అసోసియేషన్ అధ్యక్షుడు కుంభం నారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శి షరీఫ్, కోశాధికారి మధు యాదవ్, కృష్ణ, గిరి ,తదితరులు పాల్గొన్నారు.

హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో హరితహారం కార్యక్రమం

హుజురాబాద్ నియోజకవర్గం తెలంగాణ కెరటం ప్రతినిధి ఆగస్టు 8, హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో హరిత హర కార్యక్రమంలో చెట్లు నాటడం జరిగింది ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి మనం చెట్ల ద్వారా ఆక్సిజన్ అందడం మరియు చెట్ల కింద కూర్చుని సేద తీర్చుకోవడం చెట్ల ద్వారా ప్రజలకు చాలా ఉపయోగాలు ఉన్నాయని ప్రతి ఒక్కరూ తింటిముందు చెట్లను పెట్టడం యావత్ ప్రజలు అందరూ వినియోగించాలని ఈ కార్యక్రమంలో డాక్టర్, కృష్ణ ప్రసాద్ మరియు డి సి హెచ్ ఎస్, కరీంనగర్ జిల్లా డాక్టర్, రాజేందర్ రెడ్డి మరియు మెడికల్ సూపర్డెంట్ హుజరాబాద్, సుధాకర్ రావు, మరియు ఆర్ ఎం ఓ మరియు నజముల్లా ఖాన్, (అడ్మిట్ స్టేట్ యు ఆఫీసర్), ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

ఎడతెరిపి లేని వర్షాలకు కూలిన స్కూల్ కాంపౌండ్ గోడ.నేర్రెలు బారిన బాలికల హాస్టల్ కాంపౌండ్

తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి ఎడతెరిపి లేని వర్షాలకు మక్తల్ పట్టణంలో ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంపౌండ్ గోడ బుధవారం చీకటి పేసమయంలో కూలిపోయింది. దానికి అనుసంధానంగా బాలికల హాస్టల్ కాంపౌండ్ వాల్ కూడా కలిసి ఉండడంతో అది కూడా బీటలుపారింది. పాఠశాల. బాలికల హాస్టల్ వేనక కొత్త కూరగాయల మార్కెట్ మధ్యలో డ్రైనేజీ కాలువ పారుతుంది. అందులో పందులకు నివాసం కావడంతో మధ్య మధ్యన గోడ డ్యామేజ్ కావడంతో పందులు దూరేందుకు కట్టడి చేయకపోవడం వల్లా విద్యార్థులు మద్యాహ్న సమయంలో భోజనశాలకు పందులు దూరడం వల్లా కాంపౌండ్ గోడ ఇరైఫీట్ల మేర పూర్తిగా దేబ్బతింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు గోడ కూలిపోయింది. దీనిని సరిచేయకుంటే నేర్రెలు బారిన బాలికల హాస్టల్ కాంపౌండ్ కూలిపోవడం జరుగుతుంది దీనితో పాఠశాల్లో. హస్టల్ లోకి పందులు. కుక్కలుదూరడం ఆవర్ణలో సంచరించడంతో విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతాయని పాఠశాల హేడ్ మాష్టారుఅనిల్ గౌడ్ తేలిపారు. అలాగే ఇదే మంచి తరుణం అని పోకిరీలు బాలికల హాస్టల్ లోకి దూరడానికి అవకాశం ఉంది. దీనితొ విద్యార్థులకు ఇబ్బందులు కల్గుతుంది. ఈవిషయాన్ని జిల్లా కలేక్టర్. స్తానిక ఎమ్మెల్యే. ప్రజాప్రతి నిధులు. గమనించి కాంపౌండ్ వాల్ ను తిరిగి పునర్నిర్మాణం చేయాలంటున్నారు.

ఇది రోడేనా..? తండాకు వెళ్లలేని స్థితిలో గిరిజన ప్రజలు.

– దంతపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ని తండాలో దురద మైనా రోడ్లు.
– పట్టించుకునే నాధుడే కరువయ్యారు.

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 8: మెదక్ జిల్లా రామాయంపేట మండలం దంతాపల్లి గ్రామపంచాయతీ తండాలో చినుకు పడితే చిత్తడే, అనే విధంగా తయారయింది రోడ్డు పరిస్థితి. ఈ విషయంలో ప్రభుత్వ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని గిరిజన ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నడిచి వెళ్దాం అన్నా, బైక్ పై వెళ్దాం అన్న వెళ్లలేని పరిస్థితి దాపురించింది. ఈ విషయంలో గత పాలకులు కానీ, అధికారులు గాని తాండా వైపు చూడటానికి పరిస్థితి ఉందని ప్రజలు అర్పించారు. కనీసం అధికారులు స్పందించి మట్టి పోసి బురద లేకుండా చూడాలని గిరిజన ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంలో గతంలో సైతం ఫిర్యాదు చేసిన ప్రభుత్వ అధికారులు పట్టించుకోలేదని గిరిజన ప్రజలు తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలకుమెదక్ జిల్లానుండి ఎంపికైన ఏకైక విద్యార్థి సహస్ర.

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 8: స్థానిక చైతన్య భారతి పాఠశాలలో చదువుతున్న విద్యార్థి రాష్ట్రస్థాయి క్రీడా పాఠశాలకు సహస్ర ఎంపికైంది. చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ విద్యార్థుల సర్వతో ముఖ ముఖాభివృద్ధికి కృషి చేస్తూ విద్యార్థులను చదువుతోపాటు అన్ని రంగాలలో ప్రోత్సాహం అందిస్తూ జిల్లా స్థాయిలో జరిగిన పోటీలలో ఎంపిక కాబడి తరువాత హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి క్రీడా పాఠశాలకు మెదక్ జిల్లా నుండి ఒక్కరికి మాత్రమే ప్రవేశం లభించిందని పాఠశాల యాజమాన్యం తెలిపారు. విద్యార్థులలో దాగివున్న ప్రతిభను వెలికితీస్తూ అన్ని రంగాలలో తోడ్పాటునందిస్తామని చైతన్య భారతి కరస్పాండెంట్ జుబేర్ అహ్మద్, ప్రిన్సిపాల్ శ్రవణ్,వైస్ ప్రిన్సిపల్ నరేందర్ రెడ్డి, ఒక ప్రకటనలో తెలిపారు.

రాడార్స్టేషన్నిర్వహణనిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ కువినతిపత్రంఇవ్వడంజరిగిది.

తెలంగాణ కెరటం వికారాబాద్ జిలా 9 ఈ సందర్భంగా పవర్ జిల్లా కన్వీనర్ వై గీత, ఐకమ్స్ జిల్లా కార్యదర్శి మల్లేష్మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా పూడూరు మండలం దామగుండం అడవిలో 2900 ఎకరాల భూమిని రాడార్ స్టేషన్ నిర్మాణానికి కేటాయించడం జరిగింది. ఈ అడవిలో 12 లక్షల చెట్లను తొలగించడానికి జరుగుతున్న ప్రయత్నాలు వెంటనే రద్దు చేయాలి. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో భాగంగా చెట్లను నాటాలని పిలుపునివ్వడం సంతోషకరం కానీ ప్రాజెక్టుల పేరుతో అనేక ఔషధ గుణాలు కలిగిన 12 లక్షల చెట్లను తొలగించడం కోసం తీసుకున్న నిర్ణయం చాలా బాధాకరం అదేవిధంగా వీఎల్ఎఫ్ వల్ల 60 నుండి 70కిలోమీటర్లదూరంలో రేడియేషన్ ప్రభావం ఉండటం చేత వికారాబాద్ జిల్లా భవిష్యత్తు ప్రమాదంలో పడనుంది కాబట్టి ప్రాంతంలో నేవీ ఆర్డర్ స్టేషన్ కోసం ప్రభుత్వం ఇప్పటివరకు ఇచ్చినటువంటిఅనుమతులను అన్నిటిని రద్దు చేసి దామగుండం అడవినికాపాడగలరని తెలియజేశారు ఈ కార్యక్రమంలదామగుండం అడవి నివాసి సత్యానంద స్వామి, ఐకమ్స నాయకులు రాములు, పిడి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్, పవర నాయకుల

రెండవ రోజు విధులు బహిష్కరించిన న్యాయవాదులు

తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,08 : జనగామాలో న్యాయవాద దంపతులు అమృత రావు, కవితలపై స్థానిక సిఐ, ఎస్సైలు పోలీస్ స్టేషన్ లో అకారణంగా దాడి చేయడాన్ని ఖండిస్తూ ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ తెలంగాణ ఆదేశాల మేరకు కోరుట్ల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు గురువారం రెండవ రోజు విధులు బహిష్కరించి, మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అకారణంగా దాడి చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియెషన్ ఆద్యక్షుడు తన్నీరు శ్రీనివాస్ రావు, జనరల్ సెక్రటరీ సుతారి శ్రీనివాస్, కోశాధికారి చిలువేరి రాజశేఖర్, న్యాయవాదులు చాపకిషోర్, గోనె సందానంద నేత, సదాశివ రాజు, కొంపల్లి సురేష్, భీమనాతి రఘు, బెజ్జారపు ప్రేమ్ సాగర్, సుతారి నవీన్ కుమార్, నరేందర్, గంగాధర్, కటుకం రాజేంద్ర ప్రసాద్, ప్రేమ్ కుమార్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

బిబిపేట విలేజ్ లో ఫోర్ లైన్ రోడ్ చెయ్యాలని ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాం

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 8: ఎన్నో రోడ్లు అభివృద్ధి అవుతున్న యాక్సిడెంట్లు ఎక్కువ అవ్వడం వల్ల బిబిపేటకు గత పదిహేను సంవత్సరాల నుండి ఫోర్ లైన్ వేయమని ప్రజలు ఎంత మొరపెట్టుకున్న ఇప్పటివరకు దానిపైన నిర్మించడానికి కనీసం ఈ ప్రభుత్వమైనా ఫోర్ లైన్ నిర్వహించాలని డిబేడు మధ్యలో ఉంచి ఫోర్ లైన్ నిర్వహించి బిబిపేటను అభివృద్ధి కార్యక్రమంలో ముందు ఉంచాలని ప్రభుత్వాన్ని కోరడం జరుగుతుంది. గత 15 సంవత్సరాల నుండి ఇప్పటివరకు ఇప్పటికైనా ప్రభుత్వం టాప్ బంగ్లా నుండి హెచ్పి పెట్రోల్ బంకు వరకు ఫోర్ లైన్ నిర్మిస్తే ఎలాంటి అపయము కాదు అలాగే బస్టాండు కూడా అందులో పిటి రోడ్డు ఏర్పాటు చేసి అభివృద్ధి కార్యక్రమంలో బిబిపేటను అభివృద్ధి బస్టాండును చేయాలని కోరడం జరుగుతుంది. కనీసం కూర్చున్న అందుకు కుర్చీలు కూడా లేనందున ప్రభుత్వం దృష్టి పెట్టి ప్రజలకు మహిళలకు సౌకారాలు ఉంచి ద్విచక్ర వాహనాలు రోడ్డుపైన సింగల్ రోడ్డు ఉన్నందున ప్రమాదాలు అవుతున్నాయి. కావున వెంటనే మీరు పెట్టిన బడ్జెట్లో బిబిపేటకు స్పెషల్ బడ్జెట్టు కేటాయించి మార్మోల్ ప్రాంతం ఉన్న బిబిపేటను అభివృద్ధి కార్యక్రమాలకు తీసుకురావాలని బిబిపేట్ మాజీ ఎంపీటీసీ భర్త నరసింహులు మాట్లాడడం జరిగింది.

నూతన వధూ వరులను ఆశీర్వదించిన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.

తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి. గురువారం మధ్యాహ్నం ఉట్కూరు మండల కేంద్రం పాతపేట హనుమాన్ దేవాలయంలో జరిగిన వివాహ వేడుకలలో తన వద్ద డ్రైవర్ గా పనిచేస్తున్న సిబ్బంది తమ్ముడి వివాహానికి జిల్లా కలెక్టర్ హాజరై నూతన దంపతులైన అశోక్ లవాన్యాలను పుష్ప గుచ్చలను అందించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే నూతన దంపతులను ఆశీర్వదించారు.

పునరావాస కేంద్రాలను పరిశీలించి న్యాయంచేస్తా గ్రాస్తులకు హామి

తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి. మక్తల్ నియోజకవర్గంలోని నాలుగు నిర్వాసిత గ్రామాలైన భూత్పూర్. అనుగోండ.అంకెన్పల్లి. ముష్టిపల్లి గ్రామాలను గురువారం మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి.జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పర్యటించి నివాస గృహాలను పరిశీలించారు. భూత్పూర్ రిజర్వాయర్ నిర్మాణం పూర్తై సంవత్సా రాలైన భూత్పుర్ ను ముంపు గ్రామమని 2010 సంవత్సరం నవంబర్లోజీవో నెంబర్ 122 జారి చేసిందని పదిహేను సంవత్సరాలు అవుతున్నా నేటికీ ఈ గ్రామాన్ని పునరావాస కేంద్రంగా ప్రకటించక పోవడం గత ప్రభుత్వ నిర్లక్ష్యమని ఊరంత చిత్తడి నేలగా తలపించే విధంగా ఉందని అలాంటి ఇళ్లలో ఎలా ఉంటామని.గ్రామానికి ఎగువన భూత్పూర్ రిజర్వా యర్ వల్లా దిగువన భూత్పూర్ గ్రామంలోని ప్రతి ఇంటిలో నీటి ఊటతో చిత్తడి నేలలో ప్రజలు నివా సయోగ్యంగా లేధని భూత్పుర్ గ్రామంలో దాదాపు 550 కుటుంబాలు నివసిస్తున్నారని చిత్తడి నెలలో ఉండలేక ఊరువదిలి వెళ్లలేక కష్టాలు పడుతున్నా మని మాజీ ఎంపీటీసీ కుర్మయ్య గౌడ్ కలేక్టర్తోచెప్పారు. గ్రామస్థులు కొత్త నివాసాలను నిర్మించు కోలేఖ,వీరి జీవన విధానం అస్తవ్యస్తంగా తయారైంది ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. మక్తల్ కొడంగల్ నారాయణపేట సాగునీటి ప్రాజెక్టు చేపడితే భూత్పూర్ రిజర్వాయర్ని ఇంకా విస్తరించాల్సి ఉంటుందని. ఆ ప్రాజెక్టు చేపడితే భూత్పూర్ గ్రామం నీటి ఊట నిలయంగా మారుతుందని అప్పుడు గ్రామస్తుల పరిస్థితి ఏంటి ఉందని అందుకు త్వరగా రిపోర్ట్ తెప్పించుకొని ప్రభుత్వానికి నివేదిక పంపిస్తే తను సంబంధిత మంత్రి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి గ్రామానికి త్వరగా బాదితులకు నష్ట పరిహారం ఎగువ ప్రాంతాలన

నివాసయోగమైన స్థలాలు ఇప్పిస్తే ఇళ్ళు నిర్మించుకుంటారని మక్తల్ ఎమ్మెల్యే వాకిలి శ్రీహరి అన్నారు. అంతకుముందు భూత్పూర్ గ్రామంలోని పాఠశాలోని విద్యార్థులతో మాట్లాడుతూ మెనూ ప్రకారం భోజనం వడ్డిస్తున్నారా లేదా అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో కలేక్టర్ మొక్కలు నాటారు ఇపునరావాస కేంద్రాల పరిశీలన కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశోక్,ఆర్డీఓ, ఇరిగేషన్, రెవెన్యూ అధికార్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వచ్ఛదనం - పచ్ఛదనం లో ప్రజలు భాగస్వామ్యం కావాలి.

- వర్షాకాలం లో సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలి.
- నీరు నిల్వ ఉండరాదు.
- జ్వరాలు ఉంటే గ్రామ అధికారులకు తెలియజేయండి.
- పరిసరాలు శుభ్రంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటాము.
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 8: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పచ్చదనం స్వచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా నాలుగవ రోజు చిన్న శంకరంపేట మండలంలోని గవ్వలపల్లి గ్రామంలో కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛదనం- పచ్చదనం అనే కార్యక్రమంలో ప్రజలు భాగస్వామ్యం కావాలన్నారు.పారిశుద్ధ్య నిర్వహణ పచ్ఛధనం పెంపు లక్ష్యాలతో ప్రభుత్వం ఆగస్టు 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని అమలు చేస్తుందని అన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు పాటించాలని,ఇంట్లోని పాత టైర్లు,కొబ్బరి చిప్పలు,ప్లాస్టిక్హౌ వస్తువుల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించాలని,ఇల్లు, పరిసరాలు పరిశు భ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా మన ఇంటిని ఎలా శుభ్రంగా ఉంచుతామో అదే విధంగా మన గ్రామాన్ని పరిసరాలను పరిశుభ్రంగాఉంచుకోవాలాన్నారు. విద్యుత్ లైన్లు, త్రాగునీటి సరఫరా పైప్ లైన్లకు దూరంగా అవెన్యూ ప్లాంటేషన్ మొక్కలు నాటాలని కలెక్టర్ సూచించారు. స్వచ్ఛదనం - పచ్ఛదనం కార్యక్రమంలో మంచి ఫలితాలు సాధించాలన్నారు. అంటు వ్యాధులు ప్రబలకుండా మన చుట్టూ ఉండే పరిసరాలను ఎప్పటికప్పుడు శు భ్రపరచుకోవాలని సూచించారు.నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం స్వచ్ఛదనం - పచ్ఛదనం కార్యక్రమాలను క్రమం తప్పకుండా చేయాలన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తి స్థాయిలో తగ్గించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. స్వచ్ఛదనం - పచ్ఛదనం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, పారిశుధ్య నిర్వహణ పై ప్రజలకుఅవగాహన కల్పించాలని సూచించారు.హౌ స్వచ్ఛదనం - పచ్ఛదనం కార్యక్రమం ద్వారా ఆరోగ్య మెదక్ జిల్లా సాధ్యమవుతుందని ఆ దిశగా మనమంతా కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 30 లోగా సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) లక్ష్యాన్ని పూర్తి చేయాలి.

- సీఎంఆర్ రైస్ డెలివరీ లక్ష్యాన్ని చేరుకొని మిల్లర్ల పట్ల కఠినంగా వ్యవహరిస్తాం.
- ప్రతి మిల్లు నుండి రోజుకు రెండు ఏసీకేల బియ్యాన్ని ఎఫ్సిఐకి అందించాలి.
- జిల్లా అదనపు కలెక్టర్ కె సీతారామారావు.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (ఆగస్టు 8): సెప్టెంబర్ 30లోపు సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) లక్ష్యాన్ని పూర్తి చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ కే సీతారామారావు రైస్ మిల్లర్లకు ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో , రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులతో 2023-24 ఖరీఫ్ సీజన్ కు సంబంధించి సీఎంఆర్ రైస్ డెలివరీ పై అదనపు కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైస్ మిల్లులకు సీఎంఆర్ కింద కేటాయించిన ధాన్యాన్ని త్వరిత గతిన మిల్లింగ్ చేసి ఎఫ్సీఐకు బియ్యం నిల్వలు అందించేలా రైస్ మిల్లర్లు సహకరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విధించిన గడువులోగా సెప్టెంబర్ 30లోగా సీఎంఆర్ డెలివరీ చేయాలని ఆదేశించారు. ప్రతిరోజు ప్రతి రైస్ మిల్ రెండు ఎసికెల బియ్యాన్ని అందజేయాలని ఆదేశించారు. ఇట్టి విషయమై అత్యంత ప్రాధాన్యతనిస్తూ రైస్ మిల్లుల వారీగా పూర్తిస్థాయి పర్యవేక్షణ చేయాలని అధికారులకు తెలిపారు. మిల్లర్లు పూర్తి స్థాయి సామర్థ్యం మేరకు మిల్లింగ్ జరపాలన్నారు. ఇంకా ఇవ్వాల్సిన సీఎంఆర్ మేరకు రోజువారి ప్రణాళికతో మిల్లింగ్ జరిపి డెలివరీ చేయాలని మిల్లర్ల కు సూచించారు.సీఎంఆర్ రైస్ డెలివరీ లక్ష్యాన్ని చేరుకొని మిల్లర్ల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని, నిర్ణీత సమయంలోగా అందజేయని వారిపై 6ఏ కింద కేసులు బుక్ చేస్తామని, మిల్లును బ్లాక్ లిస్టులో పెట్టడంతో పాటు సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

49048 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యాన్ని ఇవ్వాల్సి ఉండగా 10730 మెట్రిక్ టన్నుల సిఎంఆర్ బియ్యాన్ని నేటి వరకు అందించగా 38318 మెట్రిక్ టన్నుల సిఎంఆర్ బియ్యం ఇంకా రావాల్సి ఉందని తెలిపారు.ఇప్పటివరకు 21.88 శాతం మాత్రమే సీఎంఆర్ పూర్తయిందని, మరింత వేగవంతం చేయాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి స్వామి కుమార్, డిఎం ఆఫీస్ ఏయం రాజేందర్ జిల్లాలోని రైస్ మిల్లర్లు డిటిఎస్లు తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి వెంకటేశ్వరని దర్శించుకున్న గుమ్ముడాల్ టైగర్ సర్వేశ్వర్ రెడ్డి

తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 9 దోమ మండల్ గుండాల గ్రామం పట్లోళ్ల సర్వేశ్వర్ రెడ్డి తిరుపతి వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకొని గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్నారు సర్వేశ్వర్ రెడ్డి తో పాటు మున్నూరు సాయి మల్లేష్ మున్నూరు నరేందర్ గ్రామ ప్రజలు చల్లంగా ఉండాలని పూజించడం జరిగింది...

బుద్ధదేవ్ బట్టాచార్యకు మక్తల్ ఏరియా కమిటీ నివాళులు.

తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి సిపిఎం పార్టీ మక్తల్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో సంతాపం ప్రకటిస్తూ నివాళులర్పించడం జరిగింది. సిపిఎం పార్టీ అగ్ర నాయకుడు, పక్షమ బెంగాల్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కామ్రేడ్ బుద్ధదేవ్ భట్టాచార్య శ్వాస సంబంధ సమస్యతో ఆసుపత్రిలో చనిపోవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి జి వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ, బుద్ధదేవ్ గారి మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి సిపిఎం పార్టీకి తీరని లోటని పార్టీ నాయకునిగా ముఖ్యమంత్రిగా నిలుపుకున్నటువంటి గొప్ప వ్యక్తి అని పేర్కొన్నారు. ఏరియా కమిటీ కార్యదర్శి పి ఆంజనేయులు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గోవిందరాజు, ఆంజనేయులు పార్టీ సీనియర్ నాయకుడు భరత్ కుమార్ వి.వెంకటయ్య, లక్ష్మణ్ ఎస్ ఎస్ ఆంజనేయులు, మంగలి సూర్య ప్రకాష్, గజలప్ప, చంద్రాములు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి.

- ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో యూత్ పార్లమెంట్ పేస్ట్.
- చదువుకునే కాకుండా క్రీడల్లో కూడా విద్యార్థులు రాణించాలి.
- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్. మైనంపల్లి రోహిత్ రావు.

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 8: క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగించడమే కాకుండా ఆరోగ్యానికి ఆరోగ్యానికి ఎంతగానో దోహదపడతాయని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్. మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. గురువారం హైదరాబాద్ నాచారంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో జరిగిన యూత్ పార్లమెంట్ పేస్ట్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ చదువుల్లోనే కాకుండా క్రీడల్లో కూడా విద్యార్థులు రాణించాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.

వికారాబాద్ ఆర్డిఓ కు డిమాండ్ శ్రీకాంత్ రెడ్డి కి సూచన

తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 9 పరిగి , పూడూరు , దోమ, కుల్కచర్ల మండలాల్లో తహసీల్దార్ కార్యాలయం లో ఫైల్స్ ఆర్డిఓ ఆఫీస్ కి ఫార్వర్డ్ చేస్తున్నారుకానీ ఆర్ డి ఓ ఆఫీస్ లో మాత్రం ధరణి ఫైల్స్ ఎందుకో కలెక్టర్ లాగిన్ ఫార్వర్డ్ కావడం లేదుఅని ప్రజలు అందరూ చర్చించుకుంటున్నారు ఆర్ డి ఓ కి మా సూచన ఏమిటంటే మీ ఆఫీసు నుండి పని జరగడం లేదు అనే అపవాదు కంటే ప్రజలకు జవాబుదారీ తనంగా మీ ఆఫీసు లో రోజుకి ఎన్ని ఫైల్స్ ఫార్వర్డ్ చేస్తున్నారో ఒక నోటీస్ బోర్డు పెట్టగలరు అన్నిటికంటే పెద్ద అపవాదు ఏమిటంటే పైరవీలు చేసిన వారి ఫైల్స్ ముందుగా ఫార్వర్డ్ అవుతున్నాయి అని అంటున్నారుదీని కోసం ఫస్ట్ ఇన్ ఫస్ట్ అవుట్ అనే కాన్సెప్ట్ ఇంప్లీమెంట్ చేయాలని సలహా ఇస్తున్నారునోట్ : తప్పు ఎవరు చేసినా సరే దాని యొక్క దరిద్రాన్ని ప్రజలు అనుభవిస్తున్నారు.

కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన బహుజన సమాజ్ పార్టీ (బిఎస్పీ)నాయకులు

తెలంగాణ కెరటం, ఆగస్టు 08, మందమర్రి మంచిర్యాల జిల్లా కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి కాదాసి రవీందర్ గారు, పార్టీ నాయకులు జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం గురువారం అందజేశారు .ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత నాలుగు రోజుల క్రితం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనం చేశారనే ఆరోపణతో దళిత మహిళను రాత్రి వేళల్లో పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి విచక్షణ రహితంగా బట్టలు విప్పి కన్న కొడుకు ముందటనే కొట్టి ,శిక్షించిన విషయములో డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రాంరెడ్డి ని, అతనికి సహకరించిన నలుగురు కానిస్టేబుల్ లను కఠినంగా శిక్షించాలని, అతనిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి ఉద్యోగం నుండి తొలగించాలని బిఎస్పి నాయకులు డిమాండ్ చేశారు. బాధితురాలు సునీత కుమారునికి విద్యను అభ్యసించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని, ఆ కుటుంబానికి 25 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పి చెన్నూరు నియోజకవర్గ అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్, బాంసేపు సీనియర్ నాయకులు వేముల కిరణ్, మంచిర్యాల నియోజకవర్గ బీఎస్పీ నాయకులు కొంకటి రవీందర్, వేల్పుల తిరుపతి, గద్దల రమేష్ రామగిరి గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు: మరికల్ సీఐ. రాజేందర్ రెడ్డి

తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి సమాజంలో అసాంఘిక శక్తులు, అల్లరి మూకల నుండి ప్రజలకు రక్షణ కల్పించడానికి, ప్రజల భద్రతపై భరోసా కల్పించడానికి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని సిఐ రాజేందర్ రెడ్డి తెలిపారు. గురువారం సాయంత్రం మరికల్ మండలంలోని సమస్యాత్మక గ్రామలైన చిత్తనూర్, ఎక్లాస్పూర్ లో మరికల్ పోలీసులు, కేంద్ర బలగాలచే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. సమాజంలో శాంతి భద్రతలు పరిరక్షించడానికి పోలీసులు నిరంతరం కృషి చేస్తుంటారని ప్రజల్లో మనోధైర్యం కల్పించడంతోపాటు గ్రామాలు పట్టణాలలో ప్రశాంత వాతావరనం నెలకొల్పేందుకు పోలీస్ శాఖ నిత్యం కృషి చేయడం జరుగుతుందని సిఐ తెలిపారు. మరికల్ మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన వెంటనే సంఘటన స్థలానికి రాపిడ్ యాక్షన్ ఫోర్స్ చేరుకొని పరిస్థితులను చక్కదిద్దేందుకు ఏరియాపై అవగాహన కొరకు కేంద్ర సాయుధ బలగాలచే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ వినోద్, సిఐ లు రోషన్, రాజు, మరికల్ ఎస్సై 2 కృష్ణయ్య, ఏఎస్ఐ ఎల్లయ్య, మారికాల్ పోలీసులు, రాపిడి యాక్షన్ ఫోర్స్ తది తరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహన కార్యక్రమం

తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,08 : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గురువారం మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణంలోని అన్ని వార్డులలో (%ూన+%) సభ్యులు, ఆశ వర్కర్లు, హెల్త్ సిబ్బందితో సీజనల్ వ్యాధుల నివారణ పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నీరు నిలిచిన చోట దోమలు వృద్ధి చెందకుండా నిరోధించడానికి ఆయిల్ బాల్స్, గంబుషియా చేపలు వేసి, ఫాగింగ్ చేశారు. వీధులలో కుక్కల నుండి ప్రజల రక్షణకై తగు సూచనలు చేశారు. నీరు నిలిచిన గుంతలలో మట్టి పోయించి, రోడ్డుపై నిలిచిన నీటిని దగ్గరలోని మురికి కాలువలోకి మళ్లించారు. కల్లూరు రోడ్డు లో సబ్ రిజిస్టర్ కార్యాలయము వద్ద మొక్కల నాటారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి, వార్డు కౌన్సిలర్లు, హెల్త్ సూపర్వైజర్, ఆశ వర్కర్స్, అంగన్వాడీ సిబ్బంది, వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది, ఆర్పిలు, మహిళా సంఘ సభ్యులు, ప్రజాప్రతినిధులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

నేడే ప్రపంచ ఆదివాసి దినోత్సవం

- ఆదివాసి జిల్లా నాయకులు మాంతయ్య

తెలంగాణ కెరటం,ఆగస్టు 08 కౌటాల ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహిస్తు న్నామని డిసిఎంఎస్ వైస్ చైర్మన్ ఆదివాసి జిల్లా నాయకులు కొమురం మాంతయ్యా ఇక ప్రకటనలో తెలిపారు. ఆదివాసీలు ప్రపంచంలో ఎక్కడ ఉన్నా వారి జీవన సంస్కృతులు ప్రత్యే కంగా, విశిష్టంగా ఉ ంటాయని గుర్తించిన యూఎన్ఏ ఆగస్టు 9 న ప్రపంచ ఆదివాసీ దినోత్స వాన్ని నిర్వహించాలని ప్రపంచ దేశాలకు విజ్ఞప్తి చేసింది. తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా శుక్రవారం ఆదివాసీ దినోత్స వాన్ని నిర్వహిస్తోంది.ఉట్నూరు ఐటీడీఏ పరిధి లో ఉన్న అన్ని మండలాలు, ఆదివాసి గ్రామాలతో పాటు దాదాపు గిరిజన విద్యా సంస్థలలో సంబురాలు నిర్వహిస్తున్నారు. రాజధాని హైదరాబాద్లోని సంక్షేమ భవన్లో ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. శుక్రవారం ఉదయం 11గంటల నుండి ఈ కార్యక్రమాలు జరుగుతాయి. గిరిజన సాంస్కృతిక కార్య క్రమాలు, చిత్రలేఖనం, జీసీసీ ఉత్పత్తుల ప్రదర్శన, విక్రయాలు ఉ ంటాయనీ తెలిపారు.

బాధితులకు ఫోన్లను అప్పగించిన ఇన్స్పెక్టర్

– సిద్దిపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మార్కెట్లో తదితర ప్రాంతాల్లో పోయిన 04 సెల్ ఫోన్ లు అందజేత

– సీఈఐఆర్ టెక్నాలజీ ద్వారా గుర్తింపు

– వన్ టౌన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ బాబు

తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ లక్ష్మీ బాబు మాట్లాడుతూ సెల్ ఫోన్ ఎక్కడైనా పడిపోయిన, ఎవ్వరైనా దొంగలించకపోయినా వెంటనే సీఈఐఆర్ డాటా నమోదు చేయాలి, ఫోన్ రికవరీ చేసే అవకాశం ఎక్కువగా ఉంటుంది ఈ అవకాశం సెల్ఫోన్ పోగొట్టుకున్న ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. సెల్ఫోన్ అప్పగించిన తర్వాత బాధితులు పోయిందనుకున్న ఫోన్ దొరికినందుకు ఆనందం వ్యక్తం చేసి పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు

పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ల ను బాధితులకు అప్పగించిన సబ్ ఇన్స్పెక్టర్

– సి ఈ ఐ ఆర్ టెక్నాలజీ సహాయంతో ఫోన్లు స్వాధీనం

– సిద్దిపేట రూరల్ ఎస్ఐ అపూర్వ రెడ్డి

తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ చిన్న గుండవెల్లి గ్రామానికి చెందిన అందే రామ్ రెడ్డి తన ఫోన్ పోగొట్టుకుని పోలీస్ స్టేషన్ కు రాగా కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన www.ceir.gov.in అనే వెబ్సైట్లో ఫోన్ యొక్క ఐఎంఈఐ నెంబర్ ను ఎంటర్ చేసి, బ్లాక్ చేయడం జరిగింది. ఫోన్ దొరికిన వ్యక్తి దానిలో సిమ్ కార్డు వేసుకోవడంతో, ఈ వెబ్సైట్ ద్వారా అతని వివరాలతో కూడిన సమాచారం రాగానే ఫోన్ దొరికిన వ్యక్తి నుంచి ఫోన్ను స్వాధీనం చేసుకుని ఈరోజు బాధితుడికి ఫోన్ అందజేయడం జరిగింది. ఎవరైతే ఫోన్ పోగొట్టుకుంటే మరియు గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనంగా ఎత్తుకొని పోయిన వారు వెంటనే కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్) పూర్తి వివరాలు నమోదు చేసి పోగొట్టుకున్న ఫోన్ ను నేరుగా బ్లాక్ చేయవచ్చని, తద్వారా కోల్పోయిన ఫోన్ను తిరిగి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు.

ఈ పోర్టల్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మరియు ఎవరన్నా సెకండ్ హ్యాండ్ ఫోన్స్ అమ్మితే కొనవద్దని సూచించారు.

వివాహ వేడుకలకు హాజరై నూతన వదువరులను ఆశీర్వదించినా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

తెలంగాణ కెరటం ఆగష్టు 08 దర్మపురి నియ్యెజక వర్గ ప్రథినిది జగిత్యాల జిల్లా దర్మపురి నియ్యెజక వర్గ ఎండపల్లి మండలం కొత్తపేట్ గ్రామానికి చెందినా బిర్ఎస్ నాయకులు గాజుల వెంకటేష్ వివాహం వెల్గటూర్ మండల కేంద్రం లో జరుగగా వివాహ వేడుకలకు హజరై నూతన వదువరులను ఆశీర్వదించినా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అలాగె పెగడపెల్లి మండలం లింగపూర్ గ్రామ బిఆర్ఎస్ గ్రామశాఖ అద్యక్షుడి చెల్లేలు వివాహానికి హాజరై నూతన వదువరులను ఆశీర్వదించినా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఈ కార్యక్రమంలో మాజీ వెల్గటూర్ జెడ్పిటీసి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దోరిశెట్టి వెంకటయ్య జుపాక కుమార్ మూగళ సత్యం కూనమల్ల లింగయ్య పెద్దూరి భరత్ పోడేటి రవిగౌడ్ అల్లం శంకరయ్య బాల్ సాని సత్యం బాల్ సాని రవి రామిల్ల సనీల్ అనుమాల తిరుపతి కొత్త హరిష్ ద్యావనపెల్లి రాజయ్య బండెల నర్సయ్య గౌడ్ చొప్పదండి సంతోష్ కోడి గంగయ్య మేకల అనీల్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు

గుర్తింపు లేని ప్రైవేట్ స్కూల్ హాస్టల్ లను తక్షణమే మూసివేయాలి.

– సంక్షేమ హాస్టల్ పైన జిల్లా అధికారుల పర్యవేక్షణ కరువు.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 8): జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రవేట్ స్కూల్ హాస్టల్ అను తక్షణమే మూసివేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.శివ వర్మ ప్రభుత్వ అధికారులని డిమాండ్ చేశారు.స్థానిక సిఐటియు కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు వర్ధన్ సైదులు అధ్యక్షతన గురువారం నిర్వహించిన జిల్లాస్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న బి.మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రవేట్ స్కూల్ హాస్టల్ లను తక్షణమే అధికారులు మూసివేయాలని వారు డిమాండ్ చేశారు. హాస్టల్ కి గుర్తింపు లేకుండా ఎక్కువమంది విద్యార్థులని నమోదు చేసుకొని వేల ఫీజులు దండుకుంటున్నారని వారు అన్నారు. ఒక్కొక్క విద్యార్థి దగ్గర నుంచి 30 నుంచి 60 వేల వరకు హాస్టల్ ఫీజులు వసూలు చేస్తున్నారని వారు ఆరోపించారు. ప్రైవేటు హాస్టల్లో కనీస మౌలిక వసతులైన త్రాగునీరు బాత్రూములు లైట్లు స్టేషనరీ వసతులు కల్పించకుండా ఇరుకు ఇరుకు గదుల్లో విద్యార్థులని ఉంచుతున్నారని వారు అన్నారు. ప్రభుత్వ ప్రైవేటు హాస్టల్లో కుళ్ళిపోయిన తక్కువ ధరగల సామానులను తీసుకువచ్చి విద్యార్థులకి నాసిరకమైన భోజనం పెడుతూ అధిక డబ్బులు వసూలు చేస్తూ యజమాన్యం జేబులు నింపుకుంటున్నారని వారు విమర్శించారు. సంక్షేమ హాస్టల్లో మెనుపాటించకుండా విద్యార్థులకి నాసిరకమైన భోజనం అందిస్తున్నారని వారు ఆరోపించారు. నాసిరకమైన భోజనం అందించడం వల్ల సంక్షేమ హాస్టల్లో ఫుడ్ పాయిజన్ సమస్యలు జిల్లా వ్యాప్తంగా విస్తుమిస్తున్నాయని వారు ఆరోపించారు ఇలాంటి సమస్యలు జిల్లా వ్యాప్తంగా వస్తున్నప్పటికీ జిల్లా అధికారుల పర్యవేక్షణ పూర్తి స్థాయిలో కరువైందని వారు మండిపడ్డారు.ఇప్పటికైనా జిల్లావ్యాప్తంగా ఉన్నటువంటి ప్రైవేట్ స్కూల్ హాస్టల్ లను మరియు సంక్షేమ హాస్టలను అధికారులు స్పందించి పర్యవేక్షణలను చేసి సంబంధించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

లేకుంటే జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ స్కూల్ హాస్టల్ పైన మరియు సంక్షేమ హాస్టల్లో పైన సర్వే చేసి పూర్తిస్థాయిలో ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వర్ధన్ సైదులు, ఉపాధ్యక్షులు శివశంకర్,జిల్లా సహకార దర్శి సురేష్, కమిటీ సభ్యులు సురేష్, నరేష్లు, పాల్గొన్నారు.

స్వతంత్ర పఠన అభివృద్ధి కోసం డిక్కోడేబుల్ బుక్స్

తెలంగాణ కెరటం ఆగస్టు 08 కౌటాల కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా విద్యాశాఖ మరియు రూమ్ టు రీడ్ ఇండియా ట్రస్ట్ ద్వారా మండలంలోని కౌటాల కాంప్లెక్స్ పరిధిలో ఉన్న ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో ఒకటవ,రెండవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు డిక్కోడేబుల్ టెక్స్ట్ బుక్స్ ని స్థానిక ఎంపీపీఎస్ కౌటాల పాఠశాలలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పి హెచ్ ఎస్ కౌటాల కాంప్లెక్స్ హెచ్ఎం నారాయణ సింగ్ మాట్లాడుతూ ఈ పుస్తకాల వల్ల అక్షర గుర్తింపు, ధ్వని గుర్తింపు రీడింగ్ హాబిట్స్, పెరిగి స్వతంత్ర పఠన అభివృద్ధి జరుగుతుందని భావించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీఎస్ కౌటాల స్కూల్ హెచ్ఎం గణపతి రూమ్ టు రీడ్ లెటర్సి ఫెసిలేటర్స్ సంపతి ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

శుక్రవారం జిల్లా కేంద్రంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వ్యాయామ ఉపాధ్యాయులతో సమావేశం.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 8): జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరే ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థుల క్రీడల టోర్నమెంట్ కం సెలక్షన్స్ 2024-25 ఈ విద్యా సంవత్సరము నిర్వహించుకొనుటకు జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులతో ఈనెల 9వ తేదీ శుక్రవారం సమావేశం ఏర్పాటును జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎం గోవిందరాజులు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ ఉదయం 10 గంటలకు ఏర్పాటు చేశారు. కావున జిల్లాలోని జిల్లా పరిషత్, ప్రభుత్వ పాఠశాలల, కేజీబీవీలలో విధులు నిర్వహిస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులు విధిగా హాజరు కావాలని డిఇఓ నేడోక్క ప్రకటనలో కోరారు.

పాలిటెక్నిక్ కళాశాలలో మిగిలిన సీట్లకు అడ్మిషన్లు ప్రారంభం

తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి. పాలిటెక్నిక్ కళాశాలలో మిగిలిన సీట్లలో ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్ల కోసం దరఖాస్తులు చేసుకోవాలని కోస్గి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీ. యం. శ్రీనివాసులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నేటి నుంచి ఈ నెల 11వ తారీకు వరకు కళాశాలలో దరఖాస్తులు స్వీకరిస్తానని, 18న తేదీన స్పాట్ అడ్మిషన్లు నిర్వహించునట్లు తెలిపారు. అన్ని ఒరిజినల్ వెబ్సైట్ ను సందర్శించాలని, అడ్మిషన్లకు అభ్యర్థులు ద్రువపత్రాలతో హాజరు కావాలని సూచించారు. స్పాట్ అడ్మిషన్ వివరములు: దరఖాస్తు చివరి తేది: 11.08.2024 స్పాట్ అడ్మిషన్ జరుగు తేది: 19.08. 2024 స్పాట్ అడ్మిషన్ ఫీజు: 1. పాలిసెట్ అర్హత పొందిన వారు %=నా. 5680008 %2. పాలిసెట్ అర్హత పొందని వారు %=నా. 6180=00 1 %సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు 1 జి. ఉమాశంకర్ 905967165

కలెక్టర్ సార్ నా భూమి నాకు ఇప్పించి న్యాయం చేయండి సార్.

– కమ్మరి రేణయ్య ఆవేదనతో కలెక్టర్కు విన్నపం.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (ఆగస్టు 8): అయ్యా కలెక్టర్ సార్ నా భూమి నాకు ఇప్పించి న్యాయం చేయండి సార్ అంటూ నాగర్ కర్నూలు జిల్లా బల్మూర్ మండల కేంద్రానికి చెందిన కమ్మరి రేణయ్య తండ్రి నారాయణ అనే నిరుపేద రైతు కలెక్టర్కు ఒక ప్రకటన ద్వారా విన్నవించుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే బల్మూరు మండల కేంద్రానికి చెందిన ఓ అనాధ వృద్ధుడు కమ్మరి రేణయ్య తండ్రి నారాయణ గ్రామంలో ఓ చిన్న పూరి గుడిసె గుడిసెలో జీవనం కొనసాగిస్తున్నాడు. వారి తాతలనాటి నుండి ఇదే గ్రామంలో వడ్రంగి పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. ఏజెన్సీ గ్రామం అయిన బల్మూరు గ్రామ శివారులో సర్వేనెంబర్ 147,148,204/ఆ లో మొత్తం 2.19 (2 ఎకరాల 19 కుంటలు) భూమి ఉందని ఇట్టి భూమి పట్టా పాస్ పుస్తకాలను 2015లో ఇదే గ్రామానికి చెందిన రెడ్డి వర్గానికి చెందిన పల్లె శ్యామలమ్మ భర్త శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తి దగ్గర 50 వేల రూపాయలు అప్పుగా తీసుకుని పట్టా పాస్ బుక్ పుస్తకాలు పెట్టి డబ్బు తీసుకున్నాను. ఇది కొంత సమయం పట్టడంతో ఇదే అదనగా చేసుకొని ఈ అప్పు ఎలా తీరుస్తాడని, తీర్చలేడనే భావించి ఉద్దేశంతో ఎవరికీ తెలియకుండా ఎలాంటి ఆధారాలు లేకుండా తాసిల్దార్ కార్యాలయ సిబ్బందితో కొముక్కై పై నంబర్ల లో గల భూమిని వారి పేర ఆన్లైన్లో మార్పిడి చేయించుకున్నాడు. ఇట్టి విషయం నాకు తెలియ కుండా జరిగింది. గత ప్రభుత్వం 2017 లో భూముల సమగ్ర సర్వే కార్యక్రమంలో పట్టాదార్ పాస్ పుస్తకాల 1 బిల్లు ఇచ్చినప్పుడు చూసుకుంటే అందులో ఆమె పేరు ఆన్లైన్లో చేసినట్లుగా ఉంది. ఇదే కాకుండా 2008లో పనిచేసిన తహసిల్దార్ లక్ష్మీనారాయణ ఫోర్జరీ సంతకం తో తయారుచేసిన పట్టా పాస్ పుస్తకం ఇచ్చినట్లుగా ఉంది. ఇట్టి విషయంపై నేను 2017 లో ఆర్డీవో కార్యాలయంలో కేసు ఫైల్ చేశాను కేసు బి /157/2017 (ఎల్ టి ఆర్) కేసు నడిచిన నాటి జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి విచారణ జరిపి 2021లో స్పెషల్ ట్రిబ్యునల్/ ఏసిపిటి/ డి 1/ 504/2021 లో నా పేరున ఆర్డర్ వచ్చింది. దానిపై మా ప్రత్యర్థి మళ్లీ కొంతమంది అధికారుల, రాజకీయ నాయకుల, అండదండలతో నా భూమి నా పేర కాకుండా అడ్డుపడుతున్నారు. ఎమ్మార్వో కార్యాలయంలో ఇప్పటికీ నా పేరా మాన్యువల్ ఆర్ఓఆర్, స్కాన్ ఆర్ ఓ ఆర్ లో ఉన్నాయి. ఆన్లైన్లో మాత్రం వారి పేరు ఉంది అధికారులు మాత్రం ఎన్నిసార్లు విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదు దీని వెనక మర్మం ఏమిటో తెలియడం లేదు సార్ కలెక్టర్ గారు దయచేసి ఇట్టి విషయంపై విచారణ జరిపించి ఈ పేదవాడికి న్యాయం చేయాలని బాధితుడు కోరుచున్నారు.



IN THE COURT OF THE SPECIAL TRIBUNAL NAGARKURNOOL DISTRICT

Spl Tribunal/ACPT/01/504/2021.

Present: T/Sri. L.Shankar, I.A.S., Collector. ... Member
2/Sri. N.Manu Chowdary, I.A.S., Addl. Collector (R) ... Member

BETWEEN:

1.Sri.Kammari Venkataiah s/o Parvathalu, R/o Balmoor Village and Mandal, Nagarkurnool District. ...Petitioners

AND

1.Sri.Kammari Renaiah s/o Narayana, R/o Balmoor Village and Mandal.
2.Smt.Palle Syamalamma w/o Srinivas Reddy R/o Balmoor Village and Mandal. ... Respondents

@@@

The Government of Telangana State vide G.O. Ms. No.4 Revenue (Assignment-I) Department dated:12.01.2021 have constituted the Special Tribunal with District Collector, Nagarkurnool and Additional Collector (Revenue) Nagarkurnool District as Members for disposal of cases pending before the various Revenue authorities under Telangana Rights in Lands and Pattadar Pass Books Act, 2020.

As per the direction of the Government the Case No. B/1571/2017 which is pending at Revenue Divisional Officer, Achampet Sy.No. 147 & Sy.No.204/AA, Ac. (1-02) gts extent Ac. (1-17) gts of Balmoor Village & Mandal, Nagarkurnool District, is now transferred to the Special Tribunal, Nagarkurnool District, so constituted. Accordingly the case has been taken up.

Brief facts of the case:

The plaintiff is neither pattadar nor share holders of the land in Sy.No.204/AA extent of Ac.(1-02) gts and 147 extent of Ac. (1-17) gts situated at Balmoor Village but he filed complainant against the respondents that the Balmoor Village is one of the schedule Villages and attract the provision of LTR Regulation 1959, where transaction of land between non Tribal to Non Tribal is also void. But the 2nd respondent intentionally purchased the land to an extent of Ac.(1-17)gts and Ac. 1-02) in Sy.No.204/AA and admitted her name in the Revenue Records as pattadar and possessor.

As per regulation 3 of the A.P.S.A.L.T.R 1959 any transfer of immovable property situated in the Agency tracts by a person, whether or not such person is a member of Scheduled Tribe shall be absolutely null and void, unless such transfer is made in favour of person who is a member of a Scheduled Tribe or a Society registered under the Cooperative Societies Act composed solely of members of Scheduled Tribes.

పునరావాస కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్, ఎమ్మెల్యే

తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిది: నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని పునరావాస కేంద్రాలను గురువారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో కలిసి పరిశీలించారు. ముందుగా భూత్పూర్ గ్రామాన్ని సందర్శించిన కలెక్టర్, ఎమ్మెల్యే గ్రామంలోని మండల పరిషత్ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన%శీ% నాణ్యతను పరిశీలించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమాన్ని వారు పర్యవేక్షించారు. అనంతరం భూత్పూర్ రిజర్వాయర్ ను, రిజర్వాయర్ నుంచి వస్తున్న నీళ్ల ఊటను కలెక్టర్ పరిశీలించారు. అయితే భూత్పూర్ రిజర్వాయర్ నిర్మాణం పూర్తయి సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ ఈ గ్రామాన్ని పునరావాస కేంద్రంగా ప్రకటించకపోవడంతో ప్రస్తుతం గ్రామస్తులు ఉంటున్న ఊరిలోకి రిజర్వాయర్ నీళ్ళ ఊట ఊరుతోందని తద్వారా గ్రామస్థులు కొత్త నివాసాలను నిర్మించుకోలేక ,వారి జీవన విధానం అస్తవ్యస్తంగా తయారైందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన కలెక్టర్ గత 20 సంవత్సరాలుగా సమస్య ఉందని, పాత ఫైల్ ను చూసి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమస్య పరిష్కారానికి ప్రభుత్వం వైపు నుంచి, పొలిటికల్ వైపు నుంచి సహాయం తీసుకుంటామని ఆమె చెప్పారు. అనంతరం జూరాల ప్రాజెక్టు ముంపు గ్రామాలైన అనుగొండ, ఆంకెన్ పల్లి,గడ్డంపల్లి, దాధన్ పల్లి గ్రామాలను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో కలిసి పర్యటించిన జిల్లా కలెక్టర్ స్వచ్ఛదనం- పచ్చదనంలో భాగంగా అనుగొండ క్లస్టర్ లోని గడ్డంపల్లి రైతు వేదిక వద్ద మొక్కలు నాటారు. అయితే జూరాల ప్రాజెక్టు బ్యాక్ వాటర్ (వెనక జలాలు) వలన గ్రామాల్లోకి మొసళ్ళు,పాములు, తేళ్ళు తదితర విషపూరితమైన జంతువుల వలన ప్రజల ప్రాణాలకు ఇబ్బంది అవుతుందని, జి.ఓ. నెం.1050 ద్వారా అనుగొండ, అంకెన్ పల్లి, దాధన్ పల్లి గ్రామాలకు పునరావాస కేంద్రాలుగా ప్రకటించడం జరిగిందని అప్పటినుండి ఇప్పటివరకు సుమారుగా 15 సంవత్సరాలుగా ఎలాంటి అభివృద్ధి పనులు చేయక,నూతన ఆర్ అండ్ ఆర్ సెంటర్ లు ఏర్పాటు చేయక పోవడంతో ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఈ సందర్భంగా మక్తల్ ఎమ్మెల్యే కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఎమ్మెల్యే అభ్యర్థన పై స్పందించిన కలెక్టర్ పునరావస కేంద్రాల సమస్యల వీలైనంత త్వరగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాగా అంతకుముందు జిల్లా కలెక్టర్ మక్తల్ చెరువు కట్టపై మున్సిపల్ దుకాణ సముదాయం నిర్మాణం కోసం ఎమ్మెల్యే తో కలిసి స్థలాన్ని పరిశీలించారు. ఆయా కార్యక్రమాలలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డీవో మధుమోహన్, ఎస్ డి సి, ఇరిగేషన్ శాఖల అధికారులు, తహసిల్దార్, ఎంపీడీవో, , రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

అస్వస్థతకు గురై చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించిన జిల్లా వైద్యాధికారి స్వరాజ్యలక్ష్మి.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (ఆగస్టు 8): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండలం లింగోటం గ్రామములోని ప్రైవేటు పాఠశాల విద్యార్థులు గురువారం ఉదయం అల్పాహారం తీసుకున్న తర్వాత 34 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. విద్యార్థులను వెంటనే 108 వాహనం ద్వారా అచ్చంపేట పట్టణంలోని ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న నాగర్ కర్నూల్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ కె.వి స్వరాజ్యలక్ష్మి అచ్చంపేట పట్టణంలోని ప్రాంతీయ ఆసుపత్రి కి చేరుకుని ఆసుపత్రిని సందర్శించి విద్యార్థులను పరామర్శించారు. ఆస్పత్రిలోని వైద్యాధికారులతో వారికి అందిస్తున్న చికిత్స తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతము 34 మంది విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వారిని ఈరోజే డిశ్చార్జ్ చేస్తామని తెలియజేశారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని భయపడాల్సిన పనిలేదని విద్యార్థుల తల్లి తండ్రులకు తెలియజేశారు. అనంతరం బల్మూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. బల్మూర్ ప్రాథమిక ఆరోగ్య పరిధిలో అమలవుతున్న వైద్య కార్యక్రమాల గురించి తెలుసుకున్నారు. ఆస్పత్రిలోని ప్రసాద్ గదిని, స్టోర్ రూమ్ , పరీక్షించి మందుల సరఫరా గురించి అడిగారు. ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలని, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచనలు తెలియజేశారు. తదుపరి అచ్చంపేట నియోజకవర్గం లోని ఉప్పునుంతల మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కూడా సందర్శించి వైద్య అధికారులు మరియు సిబ్బందితో మాట్లాడి ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ తారా సింగ్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఏ శ్రీనివాసులు, డాక్టర్ ప్రశాంతి, డాక్టర్ భూపాల్, డాక్టర్ బికు నాయక్ , కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ అశోక్ ప్రసాద్, డిపిఎమ్ఓ మధుమోహన్, శ్రీను తదితరులు ఉన్నారు.

ప్రవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి.

– బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు డ్యాగ అనిల్ కుమార్.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 8): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని ప్రైవేటు పాఠశాలలో నరైన వసతులతో కూడినటువంటి విద్యానందించాలని ఎన్నోసార్లు అధికారులకు విన్నవించిన పట్టించుకోకపోవడం వల్ల నేడు లింగోటం గ్రామంలో గల ఆక్స్ఫర్డ్ పాఠశాల విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయిందని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు డ్యాగ అనిల్ కుమార్ తన ఆవేదన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని ప్రవేటు పాఠశాలలో అధిక ఫీజుల వసూలు చేయడంలో ఉన్న శ్రద్ధ విద్యార్థులకు కనీసం నాణ్యమైన భోజనం అందించడంలో లేదని, ప్రవేటు పాఠశాలలోనే హాస్టల్ ఏర్పాటు చేసుకొని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నటువంటి ప్రైవేట్ పాఠశాలలను గుర్తించి వెంటనే సీజ్ చేయాలని,అదేవిధంగా తక్షణమే విద్యాశాఖ అధికారులు పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలో తనిఖీలు నిర్వహించి హాస్టల్లో నిర్వహిస్తున్నటువంటి ప్రైవేట్ పాఠశాలలో వంట సామాగ్రిని తనిఖీ చేయాలని అన్నారు..లేని ఎడల అన్ని విద్యార్థి సంఘాలని కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడుతామని అన్నారు.అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ వసతి గృహాలలో విద్యార్థులు సమస్యలతో బాధపడుతున్న జిల్లా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం జరుగుతుంది అని అధికార యంత్రాంగం జిల్లా వ్యాప్తంగా వసతి గృహాలలో తనిఖీలు చేపట్టాలని అన్నారు.

మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన

– మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి,

(తెలంగాణ కెరటం) ఘట్ కేసర్ ప్రతినిధి / ఆగస్టు 8 : ఘట్ కేసర్ 163 వరంగల్ నేషనల్ హైవే జోడిమెట్ల, నారపల్లి మరియు కొర్రెముల జంక్షన్ల లో రోడ్డు దాటుతున్న క్రమంలో రోడ్డు ప్రమాదాలకు గురై ఎంతోమంది క్షతగాత్రులై ప్రాణాలు కోల్పోతున్నారని తక్షణమే నిర్మించాల్సిన ఫ్లై ఓవర్ల నిర్మాణం యొక్క ఆవశ్యకతను గత నెల 27 వ తేదీన ఢిల్లీలో మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ కు ఘట్కేసర్ మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, రాతపూర్వకంగా తెలియజేశారు. ఈ అంశంపై ఇప్పటికే కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ లేఖ రాయడంతో పాటు నేడు పార్లమెంటు ప్రశ్నోత్తరాల సందర్భంగా పార్లమెంటులో ఈ అంశంపై ప్రస్తావించిన ఎంపి ఈటెల రాజేందర్ కు మేడ్చల్ నియోజకవర్గ ప్రజలందరి తరపున మా యొక్క ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఏనుగు సుదర్శన్ రెడ్డి, అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నమ్మించడం మోసగించడం వంటివి మాత్రమే పరిపాటిగా మారిన నేటి రాజకీయాల్లో ఎన్నుకున్న ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న వ్యక్తులు బహు అరుదుగా ఉంటారని అటువంటి వారికే అత్యున్నత బాధ్యతలు అప్పగిస్తే ప్రజలకు నిజమైన న్యాయం దక్కుతుంది అని ఆశాభావం వ్యక్తంచేశారు.

అబివృద్ధి పనులు ప్రారంబించినా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మన్ కుమార్

తెలంగాణ కెరటం ఆగష్టు 08 దర్మపురి నియ్యెజక వర్గ ప్రథినిది జగిత్యాల జిల్లా దర్మపురి పట్టణంలోని కూరగాయల మార్కెట్ లో గురువారం నాడు ఏర్పటు చేసినా అమృత్ 2.0ప్యాకేజీ -1 ద్వారా దర్మపురి ప్రాంతానికి నీరు అందించాలని రూపొందించినా నీటి సరపరా ప్రాజెక్టు కు సంబందించినా అబివృద్ధి పనులను శంకుస్తాపన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ దర్మపురి ఎంఎల్ఏ అడ్లూరి లక్ష్మన్ కుమార్ పాల్గొని ప్రారంబించారు అనంతరం దర్మపురి మున్సిపాలీటి లోని ఇందిరమ్మ కాలనికి సంబందించినా అర్హులైనా 60 మంది లబ్దిదారులకు ఇంటినెంబర్ లను కెటాయించగా ఇంటినెంబర్లకు సంబందించినా ఓనర్ షిప్ సర్టిబికెట్లను అందజేశారు ఈ సందర్భంగా అడ్లూరి మాట్లాడుతు దర్మపురి ప్రాంతానికి నీరు అందించాలనె ఉద్దెశంతో రూపొందించినా ప్రాజెక్టు కు శంకుస్తాపన చెయ్యడం చాలా సంతోషంగా ఉన్నదని గతప్రభుత్వ నాయకులు అనాలోచిత నిర్ణయాలవల్ల తలాపున గోదావరి ఉన్న ఇక్కడి ప్రాంతానికి నీరు అందని పరిస్థితి ఉండేదని దర్మపురి నియ్యెజక వర్గ ప్రాంతానికి సాగునీరు త్రాగునీరు అందించె విషయం గురించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వివరించడం జరిగిందని సి ఎం కూడ దర్మపురి నియ్యెజక వర్గం కు నీరు అందిచె విషయంతో పాటు అన్ని రకాల సహాయ సహకారాలు ఉంటాయని హామి ఇచ్చినట్లు తెలిపారు అన్ని రంగాలలో నియ్యెజక వర్గం ను అబివృద్ధి లో ముందు వరుసలో ఉంచుతామని పేర్కొన్నారు

ఈ కార్యక్రమం లో మున్సిపాలీటి చైర్మన్ సత్తం మాజీ ఆలయ నాయకులు రామన్న అలీమ్ మున్సిపాలీటి అదికారులు కౌన్సీలర్లు కాంగ్రెష్ పార్టి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

బిఆర్ఎస్ పార్టీ దళిత బహుజన వర్గాలకు సంబంధించినటువంటి అసైన్మెంట్ భూములకు రుణాలు మంజూరు విషయంలో ఆంక్షలు విధించింది

- మెదక్ డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి
- దుబ్బాక పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాల్వ నరేష్

దుబ్బాక:ఆగస్టు08,(తెలంగాణ కెరటం) తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ రెండు లక్షల లోపు రుణాలను ప్రతి రైతుకు ఇయ్యాలని మహా యజ్ఞంల సాగుతున్న ఈ కార్యక్రమానికి గత మాజీ ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీ దళిత బహుజన వర్గాలకు సంబంధించినటువంటి అసైన్మెంట్ భూములకు రుణాలు మంజూరు విషయంలో ఆంక్షలు విధించింది.అట్టి విషయమై మెదక్ డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి ని దుబ్బాక పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాల్వ నరేష్ రుణాలు మంజూరు చేయాలని విషయంలో తక్షణమే స్పందించి సహాయ సహకారాలతో అసైన్మెంట్ భూమిల కు రైతులకు అందరికీ రుణమాఫీ వర్తింపు చేస్తూ తిరిగి వాళ్ళ రుణాలు ఇవ్వడం జరుగుతుంది. అని చెప్పి ఇట్టి విషయమై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మరియు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకువెళ్లి వారి చొరవ చూపి దళితుల ఆత్మగౌరవాన్ని మరోసారి చాటి చెప్పారన్నారు.

వారికి దళిత సమాజం తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల భవన దగ్గర పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు.

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 8: పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమములో బాగంగా మెదక్ లోని తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల భవన్ దగ్గర మెదక్ ఆర్డీవో రమాదేవి ఆధ్వర్యములో మొక్కలు నాటటం జరిగింధీ.ఇట్టి కార్యక్రమములో ఆర్డీవో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ వంతుగా ఒక్క మొక్క నాటిన పచ్చదనం సంతరీచుకుంటుంది. వర్షాలు సంవృద్ధిగా కూరస్థాయి అన్నారు ఇట్టి కార్యక్రమములో మెదక్ తహసీల్దార్ శ్రీనివాస్, ట్రెసా అధ్యక్షుడు మహేందర్ గౌడ్, డి ఏ ఓ బలరాం, గీర్దావర్ లక్ష్మణ్ తో పాటు తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది,ఆర్డీవో కార్యాలయ సిబ్బందితో మొక్కలు నాటటం జరిగింది.

వ్యాపారస్తులు ఫాస్టక్ ట్రైనింగ్ సర్టిఫికెట్ తప్పనిసరిగా పొంది ఉండాలి

తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 8 : వ్యాపారస్తులు ఫాస్టక్ సర్టిఫికెట్ తప్పనిసరిగా కలిగి ఉండాలని శిక్షకులు సంజయ్ మధుకర్ కాలే, యశోద దేవి లు అన్నారు. గురువారం రోజు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్లో ఎఫ్.ఎస్.ఎస్.ఏ.ఐ. అథారిటీ శిక్షకులు బేసిక్ రిటైల్ కోర్స్ పై, సంజయ్ మధుకర్ కాలే, క్యాటరింగ్ పై యశోద దేవి శిక్షణ ఇవ్వడం జరిగింది. సంజయ్ మధుకర్ కాలే ఈ సందర్భంగా మాట్లాడుతూ రిటైల్ వ్యాపారస్తులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, సామాన్లు ఎలా భద్రపరుచుకోవాలి, ప్రతి వస్తువుపై ఎక్స్పైర్ డేట్ చూసుకోవాలని, అమ్మకం దారులు ప్రతి ఒక్కరు ఫాస్టక్ శిక్షణ పొంది ఉండాలని, నాణ్యత కలిగిన ఆహారం పదార్థాలను అందించాలని వారు పాస్టక్ శిక్షణ సందర్భంగా 300 వ్యాపారస్తులకు శిక్షణ ఇచ్చారు. ప్రతి మండలంలో ఒక ఎగ్జిక్యూటివ్ కు వ్యాపారస్తులు సహకరించాలని సింధుజోస్ తెలిపారు. ఆహార ఉత్పత్తుల తయారీదారులు, అమ్మకం చేసేవారు ప్రతి ఒక్కరూ ఫాస్టక్ శిక్షణ సర్టిఫికెట్ పొంది, ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్ యాక్ట్ 2006 ఎస్ఈసి (3) యాక్టు ప్రకారం ఫాస్టక్ సర్టిఫికెట్ పొంది ఉండాలన్నారు. అదేవిధంగా తెలంగాణ కోఆర్డినేటర్ మాలతి, తెలంగాణ.టీం. కోఆర్డినేటర్ మామిడాల మనోహర్, తెలంగాణ టీం హెడ్ పాపాగోని వినోద్ కుమార్ గౌడ్ లు మాట్లాడుతూ, అన్ని మండలాల ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ లు పాల్గొన్నారని . ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రతిభ చాటిన వారికి సన్మానాలు, సత్కారాలు, బహుమానాలు అందించినట్లు తెలిపారు.

రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ ఆధ్వర్యంలో డివిజన్ స్థాయి పండితుల సమావేశం.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 8): రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షులు విజయకుమార్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు ఆధ్వర్యంలో నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట డివిజన్ స్థాయి పండితుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు విజయకుమార్ మాట్లాడుతూ మన జిల్లాలో పెద్ద మొత్తంలో పండితులు పదోన్నతి పొందిన విషయాన్ని వారికి క్లుప్తంగా సమావేశంలో వివరించారు. అదేవిధంగా రెండు దశాబ్దాల కాలం తర్వాత పెద్ద మొత్తంలో మన రాష్ట్రంలోనే అత్యధికంగా పండితులు పదోన్నతి పొందినందుకు వారు పండితులకు అందరికీ అభినందనలు తెలియజేశారు. మన మాతృ సంఘమైన రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ ను మనం బలోపేతం చేసుకోవాలని సూచించారు. ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ పదోన్నతి పొందిన పండితులకు అభినందనలు తెలియజేస్తూ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు చేసిన కృషికి జిల్లా కార్యవర్గం శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా అచ్చంపేట డివిజన్లోని అన్ని మండలాలకు ఆర్ యు పి పి టి ఎస్ బాధ్యులను నియమించడం జరిగిందని నూతన మండలాల బాధ్యులను అభినందిస్తూ మీరు బాధ్యతాయుతంగా ప్రతి పండితునికి అండగా ఉండాలని, వారికీ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు రూప్ల నాయక్ , బురాన్, బసవయ్య, అర్జున్ గౌడ్, సాజిద్, సాయిజ్యోతి, జహంగీర్, జానయ్య, కిషోర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు తమ విధిగా మొక్కలు నాటాలి.

- రామాయంపేట మున్సిపాలిటీ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్.

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 8: ప్రతి ఒక్కరూ తమ విధిగా ఒక మొక్క నాటాలని రామాయంపేట మున్సిపాలిటీ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ అన్నారు. గురువారం రామాయంపేట పట్టణంలో ఆయన మున్సిపల్ సిబ్బంది, కౌన్సిలర్లు, ఆయాలు, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరుడు తమ విధిగా ఇంటి వద్ద మొక్కలు నాటాలని అందుకోసం ఇంటింటా తిరిగి మొక్కలు పంపిణీ చేశారు.

అడ్వకేట్ బాలముకుందు ముదిరాజ్ ఘనంగా సన్మానం

తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 9 పరిగి కోర్టు ఏ జి పి గా ఎన్నికైన చెలిమిల బాలముకుందం అన్నకి ఈరోజు కుల్కచర్ల మండల కేంద్రంలో గిరిజన సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది...

స్వచ్ఛ పచ్చ దనం పై అవగాహన

తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 09: స్వచ్ఛ పచ్చ దానంపై అవగాహన సదస్సు కార్యక్రమం చేర్యాల మున్సిపాలిటీలోని స్థానిక శ్రీ గాయత్రి పాఠశాలలో గురువారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో హెల్త్, మరియు ఐసిడిఎస్ శాఖకు సంబందించిన అధికారులు విజయకుమారి పాల్గొని మాట్లాడుతూ... విద్యార్థులు పరిశుభ్రత విషయంలో ముందుండాలన్నారు.చుట్టూ పక్కల ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.ఈ నెల 5నుండి 9వరకు నిర్వహించే కార్యక్రమంలో అందరు ప్రజలకు తెలియజేయాలని పేర్కొన్నారు. ఈ మేరకు అంగన్వాడి టీచర్ తాటిపాముల కృష్ణవేణి మాట్లాడుతూ.. వ్యక్తిగత పరిశుభ్రత అందరికి అవసరమన్నారు.

ఇంటింటా ఫీవర్ సర్వే.

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 8: మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో గురువారం వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఫీవర్ సర్వే చేపట్టారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాల్కొండ గ్రామపంచాయతీ ఎదుట డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసుల ధర్నా నిరసన

తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 8: నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండల కేంద్రంలోని డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసులు బాల్కొండ గ్రామపంచాయతీ ముందు ధర్నా నిర్వహించారు. డబుల్ బెడ్ రూమ్ కాలనీలో వర్షపు నీటితో కాలనీ బురద గుంటలుగా మారిందని, సీసీ డ్రైనేజీ లు, విద్యుత్ సౌకర్యాలు లేవని, తాగునీటి సదుపాయం సైతం కల్పించాలని, వర్షపు నీటి వల్ల దోమలు పెరిగిపోయాయని, కుక్కలు, పందులు కాలనీ వద్దే నివాసం ఏర్పాటు చేసుకుని ఉంటున్నాయని, దీంతో కాలనీవాసులు , మలేరియా, డెంగ్యూ, పలు అంటువ్యాధులు సోకే అవకాశాలు ఉన్నాయని కాలనీవాసులు నిరసన వ్యక్తం చేస్తూ అధికారులకు విన్నవించారు. డబుల్ బెడ్ రూమ్ కాలనీలో గ్రామపంచాయతీ అధికారులు బలవంతంగా ఇంటి పన్ను నీటి పన్నులు వసూలు చేస్తున్నారని, సౌకర్యాలు కల్పించ లేక పోతున్నారని వారు వాపోయారు. ఇకనైనా తమ డబుల్ బెడ్ రూమ్ కాలనీలో అన్ని సదుపాయాలు కల్పించాలని మండల ఎంపీడీవో విజయ్ భాస్కర్ రెడ్డి కి, స్థానిక గ్రామపంచాయతీ అధికారికి పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.

మాజీ ఎంపీటీసీ మీసాల లక్ష్మయ్య సంతాప సభ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీ.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (ఆగస్టు 8): నాగర్ కర్నూలు జిల్లా వంగూరు మండలంలో గల వై వి ఫంక్షన్ హాల్ లో గురువారం నిర్వహించిన వంగూర్ మాజీ ఎంపీటీసి కీ. శే.మీసాల లక్ష్మయ్య సంతాప సభ కార్యక్రమంలో మాజీ ఎంపీ పోతుగంటి రాములు పాల్గొని లక్ష్మయ్య గారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాగర్కర్నూల్ మాజీ ఎంపీ పోతుగంటి రాములు మాట్లాడుతూ మాజీ ఎంపీటీసీ కీర్తిశేషులు మీసాల లక్ష్మయ్య ఎంతో సౌమ్యడని మండల అభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ కెవి ఎన్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు గణేష్ రావు, నారాయణ రావు, రామనాధం, జూలూరి శ్రీను, అమీద్, ఆనంద్ రెడ్డి, రామకృష్ణ రెడ్డి, సైదులు, రజియా బేగం, ఏపీ మల్లయ్య,తదితరులు ఉన్నారు.

విజృంబిస్తున్న విష జ్వరాలపై ఆందోలన తెలియజేసినా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

తెలంగాణ కెరటం 08 దర్మపురి నియ్యెజక వర్గ ప్రథినిది జగిత్యాల జిల్లా దర్మపురి నియ్యెజక వర్గం ధర్మారం మండలం పత్తిపాక గ్రామంలో విజృంభించిన విష జ్వరాల బారినపడి తీవ్ర ఇబ్బందులు పడుతున్న పలువురిని స్వయంగా కలిసి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న మాజీ మంత్రి కొప్పుల ~~ఈశ్వర్ ఈ~~ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ గ్రామస్తులతో మాట్లాడి విష జ్వరాలపై ఆరా తీశారు.అనంతరం ప్రజలు విష జ్వరాలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ జ్వరాలు రావడంతో ఒక్క ఇంట్లో చికిత్స కోసం దాదాపు 1 లక్ష రూపాయల పైచిలుకు ఖర్చు అయిందని వాపోయారు గత కొన్ని రోజుల క్రితం హెల్త్ క్యాంపు నిర్వహించిన, ఎలాంటి ఫలితం కనిపించలేదని కొప్పుల ఈశ్వర్ కు గ్రామస్తులు విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని, కంటి తుడుపు గా కాకుండా వైద్యులను సమక్షంలో అన్ని రకాల పరీక్షలు నిర్వహించి మందులు సరఫరా చేయాలని కోరారు. అలాగే గ్రామ పంచాయతీలకు నిధులను విడుదల చేసి, పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, దోమల నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బల రాంరెడ్డి ఆవుల శ్రీనువాస్ లక్ష్మినారాయణ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

విద్యా ప్రమాణాలు పెంచాలి.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (ఆగస్టు 8): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచి విద్యార్థులకు నాణ్యమైన, గుణాత్మక విద్యను అందించే లక్ష్యంతో ఉపాధ్యాయులు కృషి చేయాలని నాగర్ కర్నూల్ డిఈఓ గోవిందరాజులు అన్నారు.గురువారం ఊరుకొండ, వంగూర్, ఉప్పునుంతల, అచ్చంపేట మండలాల్లోని పలు ఉన్నత పాఠశాలలు కేజీబీవీలను డిఇఓ గోవిందరాజులు ఆకస్మికంగా సందర్శించారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థుల గ్రేడింగ్ను, నోట్ పుస్తకాలను, పాఠశాల పరిసరాలను పరిశీలించారు.గణితం, ఆంగ్లం, ఫిసికల్ సైన్స్ సబ్జెక్టుల్లో విద్యార్థుల విద్యా ప్రమాణాలను పరిశీలించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచేలా సబ్జెక్టు ఉపాధ్యాయులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు నవంబర్లో జరగనున్న జాతీయస్థాయి విద్యా ప్రమాణాల స్థాయి పరిశీలించే పరీక్షల నాటికి విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని సూచించారు. పాఠశాలల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా ప్రధానోపాధ్యాయులు చూడాలన్నారు.మధ్యాహ్న భోజనాన్ని మెనూ ప్రకారం రుచికరమైన పరిశుభ్రత వాతావరణం లో విద్యార్థులకు అందజేయాలని సూచించారు. కేజీబీవీలలో పరిశుభ్రత వాతావరణంలో విద్యార్థుల భోజనాన్ని అందించాలన్నారు. వంటగది సరుకులను పరిశీలించారు విద్యార్థులకు అందించే కూరగాయలు, చికెన్, గుడ్లు తాజాగా ఉండేలా చూసుకోవాలని ప్రత్యేక అధికారులకు సూచించారు. కేజీబీవీలలో బాలికల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థుల ఆరోగ్య పరమైన సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని డీఈవో ఆదేశించారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి.

తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా తాండూర్ ప్రతినిధి 9 - ప్రజా ప్రభుత్వంలో పేదల సంక్షేమానికి పెద్దపీట- నియోజకవర్గ పరిధిలో 197 మంది లబ్దిదారులకు చెక్కులు పంపిణీ.చెక్కులను వెంటనే అకౌంట్స్ లో జమ చేసుకోవాలని సూచన ఈ రోజు తాండూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గం పరిధిలో గల అన్ని మండలాలకు మరియు మున్సిపల్ పరిధిలో సి.యం సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను లబ్దిదారుకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రజా ప్రభుత్వం అందిస్తున్న నిరుపేద కుటుంబాలకు ఆపదలో ఆపద్బాంధవుడిగా ముఖ్యమంత్రి సహాయ నిధి ఉపయోగ పడుతుందని, కష్ట సమయాల్లో వైద్యం చేయించుకోలేని నిరుపేదలు సి.యం సహాయనిది - ఎల్ ఓ సి వినియెగించుకోవాలని అన్నారు ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఎవరైనా సరే ఆపదలో వైద్య ఖర్చుల నిమిత్తం క్యాంపు కార్యాలయానికి వస్తే కులం,మతం, పార్టీ అనే సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి సహాయ నిధికింద ఎల్ ఓ సి అందజేశామని అన్నారు .అలాగే భవిష్యత్తులో కూడా ఎవ్వరికీ ఏ ఆపద వచ్చినా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని మెరుగైన వైద్యం పెదాలకు అందించడమే మన ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. గత ప్రభుత్వంలో ఆరోగ్య శ్రీ సేవలు పూర్తిగా నిలిపివేయడం ద్వారా నిరుపేదలకు ఏదైనా వైద్య సమస్య వస్తే కార్పోరేట్ ఆస్పత్రుల్లో డబ్బులు కట్టలేక అప్పులపాలైన సంఘటనలు ఉన్నాయని అన్నారు.

అదే మన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంబడే ఆరోగ్య శ్రీ పథకాన్ని తిరిగి ప్రారంభించాడం జరిగిందని.అందులో కూడా అదనంగా మరికొన్ని వ్యాధులను చేర్చి 10 లక్షల వరకు ప్రభుత్వం ఉచిత వైద్యం అందిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో అన్ని మండలాల నాయకులు, కార్యకర్తలు, లబ్దిదారులు పాల్గొన్నారు...

ఖాతాదారులకు సేవలు అందించడమే లక్ష్యం.

- సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియారీజినల్ మేనేజర్ కృష్ణమోహన్.
- తెలంగాణలో 39 బ్యాంకులో ఉన్నాయి
- మరో మూడు కొత్త బ్యాంకులను ఏర్పాటు చేస్తున్నాం.
- రాయపోల్ సెంట్రల్ బ్యాంక్ తనిఖీ

తెలంగాణ కెరటం :రాయపోల్ ప్రతినిధి: ఆగస్టు 8 బ్యాంకు ఖాతాదారులకు మెరుగైన సేవలను అందించడమే ప్రధాన లక్ష్యమని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వరంగల్ రీజినల్ మేనేజర్ కృష్ణమోహన్ స్పష్టం చేశారు. గురువారం ఆయన రాయపోల్ సెంట్రల్ బ్యాంకు ను తనిఖీ చేశారు. సిబ్బంది పనితీరు ను గ్రామస్తులను ఖాతాదారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నో సంవత్సరాల నుంచి పాత భవనంలోని బ్యాంక్ కొనసాగుతుందని దీంతో ఖాతాదారులకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని. నూతన భవనానికి బ్యాంకు ద్వారా రుణం అందిస్తే పక్కనే కొత్తగా బ్యాంక్ నిర్మించేందుకు సిద్ధంగా ఉన్నామని గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకురాగా నెల రోజుల్లోకి సెంట్రల్ బ్యాంక్ కొత్త భవనం నిర్మాణం కోసం కృషి చేస్తామని రీజినల్ మేనేజర్ కృష్ణమోహన్ హామీ ఇచ్చారు. తెలంగాణ వ్యాప్తంగా 38 సెంట్రల్ బ్యాంకులు ఉన్నాయని. అదనంగా మరో మూడు బ్యాంకులను ఏర్పాటు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే రీజినల్ పరిధిలో సుమారు 6 లక్షల మంది ఖాతాదారులు ఉన్నట్లు ఆయన తెలిపారు. బ్యాంకుల ద్వారా రుణాలు పొందిన వారు వాయిదాల పద్ధతిలో వెంటనే చెల్లిస్తే మరి కొంతమందికి కొత్త రుణాలు ఇచ్చేందుకు అవకాశం ఉంటుందన్నారు. రైతుల రుణమాఫీ ప్రక్రియ సెంట్రల్ బ్యాంకులో వేగంగా కొనసాగుతుందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం తాము రైతు రుణమాఫీ చేయడం జరుగుతుందన్నారు. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా వివిధ రకాల కొత్త రుణాలను అందిస్తామని ఖాతాదారులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన సూచించారు. వరంగల్ రీజినల్ పరిధిలోని రాయపోల్ సెంట్రల్ బ్యాంకులో ఖాతాదారుల సంఖ్య అధికంగా ఉందని. అందుకు అనుకూలంగా కొత్త భవనం నిర్మించి ఏటీఎం. ఏర్పాటుతోపాటు సిబ్బందిని పెంచి బ్యాంకును మరింత అభివృద్ధి చేస్తామని ఆయన ఏర్పాటుతోపాటు సిబ్బందిని పెంచి బ్యాంకును మరింత అభివృద్ధి చేస్తామని ఆయన ఖాతాదారులకు గ్రామస్తులకు హామీ ఇచ్చారు. రాయపోల్ సెంట్రల్ బ్యాంకు వచ్చిన వరంగల్ రీజినల్ మేనేజర్ కృష్ణమోహన్ ను ఖాతాదారులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జనరల్ మేనేజర్ చంద్రకాంత్ ఆజాద్. రాయపోల్ శాఖ మేనేజర్ సుమన్ బాగే. అసిస్టెంట్ మేనేజర్ విద్య. బ్యాంక్ క్యాషియర్ శ్రీకాంత్ఏ ఎఫ్ ఓ ఆర్య. సిబ్బంది రమేష్ ఖాతాదారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

10 శాతం రాయితీతో ఆర్టీసీ అద్దె బస్సులు

(తెలంగాణ కెరటం) ఘట్ కేసర్ ప్రతినిధి / ఆగస్టు 8 : చెంగిచెర్ల: వివాహాది శుభకార్యాలు, విహార యాత్రలకు గాను ఆర్టీసీ సంస్థ 10 శాతం రాయితీతో కూడిన అద్దె బస్సులను అందిస్తుందని ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ కే కవిత తెలిపారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో గురువారం మాట్లాడుతు ఈ నెల నుండి వివాహాది శుభకార్యాలు అధికంగా ఉన్నందున వివాహాలు, విహార యాత్రల కొరకు అద్దె బస్సులు బుక్ చేసే వారికి అధిక భారం పడకుండా రాయితీతో కూడిన బస్సు సౌకర్యం సంస్థ కల్పిస్తున్నట్లు చెప్పారు. రాయితీతో పాటు ఆర్డినరీ, మెట్రో బస్సులకు డిపాజిట్ లేకుండా ఇస్తున్నామన్నారు. ఈనెల 5 నుండి వచ్చేనెల 10 వ తేదీ వరకు పెళ్లిళ్ల కోసం బస్సును బుక్ చేసుకుంటే 10 శాతం రాయితీ లభిస్తుందని ఆమే తెలిపారు. మరిన్ని వివరాలకు డిపో మేనేజర్ ఫోన్ నెంబర్లు 7893088433, డీ.సీ. 7382817239, లను సంప్రదించి ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని మేనేజర్ కే కవిత కోరారు.

విధికుక్కల బెడద నివారణపై చర్యలు చేపట్టిన అధికారులు

తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 8 : నిజామాబాద్ జిల్లా ముప్కాల్ మండలంలోని కొత్తపల్లి ,వేంపల్లి, నాగంపేట్, నల్లూరు, వెంచిర్యాల,రేంజర్ల, గ్రామాలతో పాటు ముప్కాల్ మండల కేంద్రంలో సైతం స్వచ్ఛదనం ,పచ్చదనం కార్యక్రమాన్ని గురువారం ఆయా గ్రామాలలో మండల కేంద్రంలో గల ప్రభుత్వ కార్యాలయాల్లో మొక్కలను నాటడమే కాకుండా, పిచ్చి మొక్కలను తొలగించి, పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని మండల ఎంపీడీవో ముజాఫరుద్దీన్, ఎం.పీ.ఓ. గౌస్ మొయినుద్దిన్ లు తెలిపారు. అంతేకాకుండా ఆయా గ్రామాలలో జ్వరాల బారిన గురైన సర్వే సైతం పరిశీలించడం జరిగిందన్నారు. గ్రామాలలో కుక్కల బెడద నివారణ పై చర్యలు చేపట్టి, సంరక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, పారిశుద్ధ కార్మికులు, ఉపాధి హామీ కూలీలు, వివిధ శాఖల అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మజివాడి వద్ద స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం

08 ఆగస్టు తాడ్వాయి,ఎల్లారెడ్డి ప్రతినిధి తాడ్వాయి మండలం బ్రహ్మజీవాడ గ్రామం వద్ద వన మహోత్సవం, స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా రోడ్డు ఇరువైపులా మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్. గురువారం జిల్లా కలెక్టర్ తాడ్వాయి మండలం బ్రహ్మజీవాడ గ్రామం వద్ద స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఈజీఎస్ ద్వారా రోడ్డుకు ఇరువైపులా 800 మొక్కలను నాటే కార్యక్రమాన్ని మండల ప్రత్యేక అధికారి, ఎంపీడీవో ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఈ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటి మొక్కలు నాటడం మరియు వాటి సంరక్షణకు తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు. ఒక్కొక్క ముక్క నాటి దాని చుట్టూ రక్షణ కంచెను ఏర్పాటు చేసేందుకు ఈజీఎస్ కూలీలకు ఎంత కూలి పడుతుందని అడిగి తెలుసుకున్నారు. గతంలో నాటిన మొక్కలు చనిపోయిన వాటి స్థానంలో మొక్కలను నాటి కంచెను ఏర్పాటు చేసి సంరక్షిన చర్యలు పగటి మందిగా చేయాలని మండల ప్రత్యేక అధికారి సిపిఓ రాజారామ్, ఏంపిడిఓ సజ్జత్ సాజిద్ అలీ ని, పంచాయతీ కార్యదర్శి, ఈజిఎస్ టిఏ ని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

జ్వరాలపై సర్వే చేస్తున్న ఆశ వర్కర్ల పనితీరు పరిశీలించిన - ఎంపీడీవో తిరుమల

తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 8 : నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో ప్రజల ఆరోగ్యం పై సర్వే నిర్వహిస్తున్న అంగన్వాడి కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్ల పనితీరును మోర్తాడ్ ఎంపీడీవో తిరుమల, స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ సందర్శించి పరిశీలించారు. జ్వరాల బారిన గురైన వారి సంఖ్య సర్వే సక్రమంగా చేయాలని, జ్వరాల బారిన గురైన వారిని వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించి చికిత్స చేయించాలని, మోర్తాడ్ ఎంపీడీవో తిరుమల సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ ఆపరేటర్లకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 8: గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో గ్రామపంచాయతీ ఓటర్ జాబితా తయారీపై ఎంపిడిఓలు, ఎంపిఓలు, ఈ పంచాయతీ ఆపరేటర్లకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఓటరు జాబితాను రూపొందించడం పై గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పాల్గొనే అధికారులు అవగాహన చేసుకోవాలని అన్నారు. పార్లమెంట్ ఎలక్షన్లలో రూపొందించిన ఓటర్ జాబితా ఆధారంగా గ్రామపంచాయతీ ఓటర్ లిస్ట్ 2024 తయారు చేయడం జరుగుతుందని రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారిక వెబ్సైట్ టీ పోల్స్ లో గ్రామపంచాయతీ ఓటర్ జాబితా నుండి వార్డుల వారీగా మ్యాపింగ్ చేయాలని అన్నారు. అదేవిధంగా వనమహోత్సవం కార్యక్రమం ద్వారా నాటిన మొక్కలకు వివరాలను అటవీశాఖ వెబ్సైట్ మేరీ లైఫ్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని అన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించడం పై అధికారులు దృష్టి పెట్టాలని, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ప్రతిరోజు ఎల్ఆర్ఎస్ డిస్పోజల్ పై సమీక్షిస్తున్నారని అన్నారు. దరఖాస్తులను ఫీల్డ్ విజిట్ చేసి ఇరిగేషన్ భూములు, రోడ్డు మార్కింగ్ లో పోయిన భూములు, వివిధ ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల భూములు, పట్టా కానీ భూములు తదితర భూములు లేకుండా చూసుకొని ఎలాంటి వివాదం లేని భూముల దరఖాస్తులను జాగ్రత్తగా మండల పంచాయతీ అధికారి, డిప్యూటీ తాసిల్దార్ లేదా రెవెన్యూ ఇన్స్పెక్టర్ మరియు పరిశీలించి ఇలాంటి వివాదాలు లేని భూముల దరఖాస్తులను డిస్పోజల్ చేసేందుకు జిల్లా పంచాయతీ అధికారి ద్వారా పంపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, డిఆర్డిఓ సురేందర్, కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ డివిజనల్ పంచాయతీ అధికారులు శ్రీనివాస్, సురేందర్, నాగరాజు, మాస్టర్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

చలో ఢిల్లీ పిలుపునిచ్చిన జాతీయ మాల మహానాడు..

- మెదక్ జిల్లా అధ్యక్షులు కల్లూరు సంజీవయ్య

తెలంగాణ కెరటం మెదక్ జిల్లా ప్రతినిధి :- ఇటీవల సుప్రీంకోర్టులో ఎస్సీ వర్గీకరణ అంచనాలకు మించి రాజ్యాంగాన్ని ప్రాంతీయ భాషల్లో నాన్ - డీటెయిల్ గా అందించాలని డిమాండ్ చేస్తూ చూడాల్సిన చోట మౌనంగా ఉండటం మౌనంగా ఉండాల్సిన చోట మాట్లాడటం మాల మహానాడు గొంతెత్తి ఢిల్లీ పోరుబాటకు పిలుపునిచ్చింది. ఈ సామాజిక చైతన్య పోరాటానికి దళిత బహుజన మేధావి లు సబ్బండ వర్గాలు మద్దతు ఇయ్యాలని ఆగస్టు 7,8,9 తేదీలలో జరిగే సామాజిక చైతన్య దీక్షలను విజయవంతం చేయాలని మెదక్ మాల మహానాడుజిల్లా అధ్యక్షులు కల్లూరి సంజీవయ్య పిలుపునిచ్చారు

మోర్తాడ్ లో బైక్ స్నాచర్ బంగారు గొలుసు చోరీ

తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 8 :నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలం వద్యాట్ గ్రామంలో నీ మండల పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు తొగిటి శ్రావణి పాఠశాలలో విధులు ముగించుకొని బుధవారం రోజు సాయంత్రం వద్యాట్ నుండి మోర్తాడ్ గ్రామంలోకి రాగానే ఒక గుర్తు తెలియని వ్యక్తి బైక్ పై ముఖానికి మాస్క్ దరించి ఆమె మెడలో ఉన్న అందజ తులం బంగారు గొలుసు లాక్కొని పారిపోయాడని బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంబించనైనది అని మోర్తాడ్ ఎస్ఐ జి అనిల్ కుమార్ తెలిపినారు.

జింక్ సల్ఫర్ పోషకాలతో వరి పంట సాగులో అధిక దిగుబడులు

తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 8 : నిజామాబాద్ జిల్లామోర్తాడ్ మండలం సుంకేట్ గ్రామంలో వరి పంటలో జింక్ సల్ఫర్ పోషకలతో కూడిన మందులు వాడడం వల్ల అధిక దిగుబడులు, లాభాలు సాధించవచ్చని, సల్ఫర్ మిల్స్ లిమిటెడ్ సౌత్ ఇండియా మేనేజర్ రాజశేఖర్ రెడ్డి రైతులకు వివరించారు. ఈ సందర్భంగా మోర్తాడ్ మండలంలోని సుంకేట్ గ్రామంలోని తీగల కిషన్ రెడ్డి కి చెందిన వ్యవసాయ క్షేత్రంలో వరి పంట పొలాలను సందర్శించి పరిశీలించారు. సల్ఫర్ మిల్స్ లిమిటెడ్ కంపెనీ యొక్క ఇమారా మందును వాడడం వల్ల వరి పంటను, ఆశించే చీడపీడల నివారణ జరుగుతుందని, వరిపంట ఎదుగుదల, ఎక్కువ పిలుకల శాతం, భూమి లోపల ఉన్న అన్ని పోషకాలు సమర్ధవంతంగా పనిచేస్తాయని, దీంతో రైతులు వరి పంట సాగులో అధిక దిగుబడులు, లాభాలు సాధించవచ్చు అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సల్ఫర్ మిల్స్ లిమిటెడ్ సౌత్ ఇండియా మేనేజర్ రాజశేఖర్ రెడ్డి ,జిల్లా మేనేజర్ సుమంత్ రెడ్డి, రీజినల్ మేనేజర్ విజయకుమార్, మార్కెటింగ్ మేనేజర్ మధుకర్, గ్రామ రైతులు కోమనపల్లిలక్ష్మణ్ , చిన్న గంగారం, మల్లెం గంగారెడ్డి , కడారి రవి, అశోక్ తదితరులు పాల్గొన్నారు

హుస్నాబాద్ నియోజకవర్గం అభివృద్ధి పనులకు నిధులు కేటాయించండి

తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి ఆగస్టు 08 గౌరవెల్లి రిజర్వాయర్ నిర్వాసితుల పెండింగ్ సమస్యలు పరిష్కారం చేయాలని, నీటిపారుదల సౌకర్యం లేని రామవరం అక్కన్నపేట, కట్కూరు, కన్నారం తదితర ఎగువ ప్రాంతాలకు గండిపల్లి రిజర్వాయర్ ద్వారా నీరు అందించే అవకాశం ఉన్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, గండిపల్లి రిజర్వాయర్ పనులు చేపట్టాలని, హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలో (నేషనల్ హైవే) కేంద్రం నిధులతో ఎల్కతుర్తి వరకు జరుగుతున్న రోడ్డువిస్తరణ లో కొన్ని మార్పులు చేయించాలని, పందిళ్ళ నుండి హుస్నాబాద్ శివారు వరకు డివైడర్ తో కూడిన 4 వరుసల రోడ్డు వెయ్యాలని , అంతకపేట్ నుండి కొత్తకొండ డబుల్ రోడ్డు పనులను నిధులతో వెంటనే ప్రారంభించాలని, హుస్నాబాద్ నుండి రామవరం వరకు గౌరవెల్లి మీదుగా రోడ్డు లేక ప్రజలు ఇబ్బంది పడున్నందున నిధులు మంజూరైన రోడ్డు నిర్మాణానికి చేపట్టుటకు సంబంధిత అధికారులకు వెంటనే ఆదేశాలు ఇవ్వాలని కోరడం జరిగింది. సానుకూలంగా స్పందించిన కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హుస్నాబాద్ నియోజకవర్గం సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అన్ని గ్రామాలల్లో కాషాయ జెండా ఎగరవేయాలని బండిసంజయ్ కుమార్ సూచించడం జరిగింది. కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి తో అక్కన్నపెట్ మండల అధ్యక్షులు రామంచ మహేందర్ రెడ్డి.కట్కూరు గ్రామ మాజీ సర్పంచ్ జిల్లెలఅశోక్ రెడ్డి, భార్గవపురం ఖండ ప్రముఖ్ చందుపట్ల నాగరాజు గారు తదితరులు పాల్గొన్నారు

మాజీ ఎంపీటీసీ మీసాల మీసాల లక్ష్మయ్య సంతాప సభలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నేత మోపతయ్య.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (ఆగస్టు 8): నాగర్ కర్నూలు జిల్లా వంగూరు మండల కేంద్రంలో గల వై వి ఫంక్షన్ హాల్లో గురువారం ఏర్పాటు చేసిన వంగూర్ మాజీ ఎంపీటీసీ కీ. శే.మీసాల లక్ష్మయ్య సంతాప సభ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మోపతయ్య పాల్గొని లక్ష్మయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ఎంపీటీసీ కీర్తిశేషులు మీసాల లక్ష్మయ్య మండల అభివృద్ధికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం పోల్కంపల్లి గ్రామంలో ఎర్రవోలు రాములు ముదిరాజ్ మృతి చెందిన విషయాన్ని తెలుసుకుని గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నిరంజన్ ముదిరాజ్, కాసిం, ఎర్రవోలు శ్రీనివాసులు, సురేష్ తదితరులు ఉన్నారు.

15 ఆగస్టు స్వాతంత్ర దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించాలి.

తెలంగాణ కెరటం 8 ఆగస్టు కామారెడ్డి ప్రతినిధి 15 ఆగస్టు స్వాతంత్ర దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 15 ఆగస్ట్ స్వాతంత్ర దినోత్సవం కార్యక్రమాలను ఇందిరా గాంధీ స్టేడియంలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా ప్రజలకు ఎప్పటికీ గుర్తిండి పోయేలా స్వాతంత్ర పోరాటంలో పాల్గొని తమ జీవితాలను అంకితం చేసిన మహానుభావుల స్ఫూర్తితో కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చే ముఖ్య అతిథి, వీఐపీలు, స్వాతంత్ర సమరయోధులు, ప్రజా ప్రతినిధులు అధికారులు విద్యార్థిని విద్యార్థులు, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు మరియు జిల్లా ప్రజానీకానికి ఎలాంటి ఇబ్బంది కాకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పెరేడ్ గ్రౌండ్ ముస్తాబు, సెక్యూరిటీ, స్టేజి, సౌండ్ సిస్టం, సీటింగ్, షామియానా, త్రాగునీరు, సంస్కృతిక కార్యక్రమాలు, వివిధ శాఖలు శకటాలు, అధికారులకు, సిబ్బందికి ప్రశంస పత్రాలు, ముఖ్య అతిథి ప్రసంగం కాఫీ తయారీ, కలెక్టరేట్ ను విద్యుత్ బల్బులతో డెకరేషన్ పూర్తిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ శ్రీనివాస్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ నరసింహారెడ్డి, సిపిఓ రాజారామ్, కలెక్టరేట్ ఏవో, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీకి ఫాగింగ్ మిషన్ వితరణ చేసిన మార్క అనూష రాజు కూమార్ గౌడ్..

- శాలువా కప్పి సత్కరించిన గ్రామ ప్రజలు,కాంగ్రెస్ నాయకులు..

తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి ఆగస్టు 08 ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా చిగురుమామిడి మండలంలోని కొండాపూర్ గ్రామంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడం పట్ల ప్రజలకు అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగిందని,దోమల నివారణ కొరకు గ్రామంలో ఫాగింగ్ చేయుటకు గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ వార్డు సభ్యులు మార్క అనూష రాజ్ కుమార్ గౌడ్ తన సొంత ఖర్చులతో దాదాపు 25వేల రూపాయల విలువ కలిగిన ఫాగింగ్ మిషన్ ను గ్రామపంచాయతీకి విరాళంగా అందజేశారు. పాగింగ్ మిషిన్ గ్రామపంచాయతీకి విరాళంగా ఇచ్చినందుకు మార్క రాజ్ కుమారును స్పెషల్ ఆఫీసర్ గ్రామ కార్యదర్శి గ్రామ స్థాయి అధికారులు,కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలందరూ శాలువాతో కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ నిరంజన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి, మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్,జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టమల్ల రవీందర్ కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎస్ఎల్ గౌడ్,కిసాన్ సెల్ అధ్యక్షులు కాంతాళ మహిపాల్ రెడ్డి,మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి షాబుద్దీన్,గ్రామపంచాయతీ కార్యదర్శి రేణుక,గ్రామ కారోబార్ బింగి గణేష్,తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు త్రాగునీటి సమస్య తీర్చుటకు బోర్ వేయడానికి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన

-దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి

దుబ్బాక:ఆగస్టు08,(తెలంగాణ కెరటం) సిద్దిపేట జిల్లా అక్బర్ పేట భూంపల్లి మండలం చిట్టాపూర్ గ్రామ హైస్కూల్లో త్రాగునీటి సమస్య తీర్చుటకు బోర్ వేయడానికి కొబ్బరికాయ కొట్టి ప్రారంభోత్సవం చేసిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, చిట్టాపూర్ గ్రామ అధ్యక్షులు తీగల స్వామి గౌడ్, మహిళా అధ్యక్షురాలు నగరం లక్ష్మి, మంతూరి బాబు, రెడ్డి బాల నరసింహులు, జంగి బిక్షపతి, మాజీ ఎంపీటీసీ అబ్బుల ఉమారాణి బాలా గౌడ్, ఎనగుర్తి మాజీ సర్పంచ్ గుండా శంకర్, నగరం మాజీ సర్పంచ్ ఆరుట్ల శ్రీనివాస్ రెడ్డి,బొమ్మెర శ్రీధర్, సోలిపేట ప్రసాద్ రెడ్డి, విజయపాల్ రెడ్డి, అనంతుల రాజు, కోరంద రవీందర్ రెడ్డి, పాతూరి భూపాల్ రెడ్డి, సాయి గౌడ్, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వచ్ఛదనం- పచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా రోడ్డు ఇరువైపులా మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 8: తాడ్వాయి మండలం బ్రహ్మాజీవాడ గ్రామం వద్ద వన మహోత్సవం, స్వచ్ఛదనం పచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా రోడ్డు ఇరువైపులా మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్. గురువారం జిల్లా కలెక్టర్ తాడ్వాయి మండలం బ్రహ్మాజీవాడ గ్రామం వద్ద స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఈజీఎస్ ద్వారా రోడ్డుకు ఇరువైపులా 800 మొక్కలను నాటే కార్యక్రమాన్ని మండల ప్రత్యేక అధికారి, ఎంపీడీవో ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఈ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటి మొక్కలు నాటడం మరియు వాటి సంరక్షణకు తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు. ఒక్కొక్క ముక్క నాటి దాని చుట్టూ రక్షణ కంచెను ఏర్పాటు చేసేందుకు ఈజీఎస్ కూలీలకు ఎంత కూలి పడుతుందని అడిగి తెలుసుకున్నారు. గతంలో నాటిన మొక్కలు చనిపోయిన వాటి స్థానంలో మొక్కలను నాటి కంచెను ఏర్పాటు చేసి సంరక్షిన చర్యలు పగటి మందిగా చేయాలని మండల ప్రత్యేక అధికారి సిపిఓ రాజారామ్, ఏంపిడిఓ సజ్జత్ సాజిద్ అలీ ని, పంచాయతీ కార్యదర్శి, ఈజిఎస్ టిఏ ని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంచిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

తెలంగాణ కెరటం నందిగామ మండల ప్రతినిధి ఆగస్టు 8 : పేదలకు ఆపదలో ఆపన్న హస్తంలా సీఎం రిలీఫ్ ఫండ్ ఉపయోగపడుతుంది అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్ నగర్ ఎమ్మెల్యే కార్యాలయం లో నందిగామ మండలలోని రంగాపూర్ గ్రామస్తులకు 7 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకుల తో కలిసి పంపిణి చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూసీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు ఆపన్న హస్తం లాంటిదని సబ్బండ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ ప్రియాంక శివశంకర్ గౌడ్, మండేల్ పార్టీ ప్రైసిడెంట్ జంగా నర్సింహా, మాజీ ఎంపీటీసీలు కొమ్ము క్రిష్ణ, కుమారస్వామి గౌడ్ చంద్రపాల్ రెడ్డి,రూప్ సింగ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు శ్రీను నాయక్, ఆకుల జ్ఞానేశ్వర్, రవీందర్ గౌడ్, లబ్ధిదారులు పాల్గొన్నారు..

అమ్రాబాద్ ముస్లిం మైనార్టీ నాయకుడు సర్దార్ తప్పులు ఆరోపణలు చేయడం తగదు.

-నోముల శంకర్ గౌడ్.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 8,):నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ కోదండ రామాలయ భూమికి మరియు ముస్లిం మైనార్టీ స్మశాన వాటిక సంబంధించిన విషయం పై నిన్న నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు అమ్రాబాద్ ముస్లిం మైనార్టీ నాయకుడు నాయక్ సర్దార్ గారు తప్పుడు ఆరోపణలు చేయడం తగదని హిందూ సంఘం నాయకుడు నోముల శంకర్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ రామాలయానికి సంబంధించిన సర్వే నెంబరు 1330లో 15 ఎకరాల 22 గుంటలు విస్తీర్ణం ఉన్నది. అలాగే గవర్నమెంట్ హాస్పిటల్ ముందు ఉన్న ముస్లిం మైనార్టీ స్మశాన వాటిక లకు సంబంధించిన భూమి సర్వే నెంబర్ 1327 లో 0.17 గుంటలు. 1328 లో0. 16 గుంటలు .1329 లో 0.16 గుంటలు భూమి రికార్డులలో ఉన్నది. ఈ విషయంపై దేవాలయ భూమి ఆక్రమణకు గురైందని ఎమ్మార్వో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కానీ అది తప్పుడు ఆరోపణ అని వారు బుధవారం రోజు సాక్షాత్తు జిల్లా న్యాయమూర్తి (కలెక్టర్) కార్యాలయము ముందే 899 సర్వే నెంబర్ అని అందులో 3 ఎకరాల 13 గుంటల భూమి ఉన్నదని తెలిపినారు కానీ దేవాలయానికి ఆనుకొని ఉన్న సర్వే నెంబర్లు పైన తెలిపిన మూడు సర్వే నెంబర్లు కానీ వారు 899 సర్వే నెంబర్ని చూయిస్తూ ప్రజలను మరియు రెవెన్యూ అధికారులను తప్పుదోవ పట్టించడానికి వారు 899 సర్వేనెంబర్ పై మాట్లాడుతున్నారు. కానీ మేము 899 సర్వేనెంబర్ పై ఆరోపణ చేయలేదు. కావున ప్రజలు గమనించాలిఒక ఉన్నతమైన స్థానంలో ఉండి తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించడం సరైన పద్ధతి కాదని, సరైన ఆధారాలు సేకరించి నిజాలను ప్రజలకు తెలియజేసి గౌరవాన్ని కాపాడుకోవాలని తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ సంఘం నాయకులు కంభంపాటి కృష్ణయ్య, గోలి రాజు, ఎలిజాల శ్రీను ,గోలి లింగం ,ఎలిజాల జాంగిర్, మొగిలి మడేల్, ఎలిజాల చంద్రయ్య, కంచర్ల చంద్రయ్య ,ఎలిజాల తిరుపతయ్య,

పాడి రైతుల బిల్లులు చెల్లించాలని ధర్నా

తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 09:పాడి రైతుల బకాయి బిల్లులు వెంటనే చెల్లించి, వారి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బీజేపీ మండల అధ్యక్షుడు బూరుగోజు నాగరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం కొమురవెల్లి మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో పాడి రైతులకు మద్దతుగా ఆందోళన చేపట్టారు. పాడి రైతుల బిల్లులు చెల్లించకుండా ప్రభుత్వం వారిని మోసం చేస్తోందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు 8 నెలలు కావస్తున్నా.. ఇప్పటివరకు బిల్లులు ఇవ్వడం లేదని మండిపడ్డారు. పాడి పశువులకు దాణ, బీమా సౌకర్యం, పశువుల డాక్టర్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల పాడి రైతులు, బీజేపీ మండల నాయకులు, కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల ఒక్క రోజు సమ్మె

తెలంగాణ కెరటం, ఆగస్టు 08కౌటాల మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గురువారం గ్రామ పంచాయతీ కార్మికుల ఒక్కరోజు సమ్మె నిర్వహించారు. ఈ కార్య క్రమంలో సీఐటీయూ మండల అధ్యక్షులు జాడే.మోరశ్వర్ మాట్లాడుతూ మల్టిపర్పస్ విధానం రద్దు, కారోబార్ మరియు బిల్ కలెక్టర్ల కు స్పెషల్ స్టేటస్ అదేవిదంగా జిఓ నెం. 51 సవరణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికు లను వెంటనే పర్మినెంట్ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలు వెంటనే ప్రభుత్వం నేర వెర్చా లని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మండలాంలోని 20 గ్రామాల కారోబార్లు, కార్మికులు పాల్గొన్నారు.

జవహర్ నగర్ స్వచ్ఛదనం - పచ్ఛదనం

-మలేరియా డెంగ్యూ సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన సదస్సు..

జవహర్ నగర్ – తెలంగాణ కెరటం. జవహర్ మున్సిపల్ కార్పొరేషన్ లో బాలాజీ నగర్ ఫైరింగ్ గడ్డ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు సీజనల్ వ్యాధులు, మలేరియా, డెంగ్యూ వ్యాధుల పైన అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కుక్కలు కరవడానికి వచ్చినప్పుడు ఎలా నడుచుకోవాలి అని పిల్లలకు మెలుకువలు తెలపడమైనది. అదే విధముగా డెంటల్ కాలేజ్ దగ్గర వున్నటువంటి నాలాల దగ్గర ఆయిల్ బాల్స్, స్ప్రే చేపట్టారు. బ్లీచింగ్ పిచికారి చేయడమైనదని తెలిపారు. కార్యక్రమంలో మునిసిపల్ మేయర్ దొంతగాని శాంతి, స్వచ్ఛదనం పచ్ఛదనం ప్రోగ్రామ్ ప్రత్యేక అధికారి క్రిష్ణా రెడ్డి, మునిసిపల్ కమీషనర్ ఎల్ తాజ్ మోహన్ రెడ్డి, డిప్యూటి మేయర్ రెడ్డి మాట్లాడుతూ సీఎంఆర్టి శ్రీనివాస్, మేనేజర్ నగేష్ బాబు, ఆరోగ్య సిబ్బంది, కార్పొరేటర్లు, మెప్మా సిబ్బంది, మునిసిపల్ అధికారులు పాల్గొన్నారు.

పిట్లం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మాజీ అధ్యక్షులు,సీనియర్ పాత్రికేయులు షేక్ మహబూబ్ జన్మదిన వేడుకలు

తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి ఆగష్టు 8 పిట్లం మండల మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు,సీనియర్ పాత్రికేయులు(సాక్షి రిపోర్టర్)షేక్ మహబూబ్ జన్మదినం సందర్భంగా గురువారం పిట్లం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శాలువా కప్పి,కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో భాగంగా మహేబూబ్ రిపోటర్ గ్రూపు సభ్యులందరికి కృతజ్ఞతలు తెలప్యారు .ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లోక శ్రీనివాస్,ఉపాధ్యక్షులు లక్ష్మణ్,క్యాషియర్ హన్సు,సలహాదారులు వడ్ల రవి,భూమయ్య,గైబాల్‌రాజ్,సభుర అంజి,నవీన్,పండరి,సాయులు,మునిర్,సాయిబాబా,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 11న మాదిగల విజయోత్సవ ర్యాలీని విజయవంతం చేయండి.

-ఎమ్మార్పీఎస్.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 8):ఆగస్టు 11న నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మాదిగల విజయచార్యాలీ నిర్వహించడం జరుగుతుందని, ఎమ్మార్పీఎస్ నాయకులు గురువారం ర్యాలీకి సంబంధించిన కరపత్రాలను అచ్చంపేట మండలం లింగోటం గ్రామంలో విడుదల చేశారు. అనంతరం ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ మాదిగల చిరకాల స్వప్నం ఎస్సీ వర్గీకరణ నెరవేరిందని, అందుకు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పట్టణాల్లో భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జయప్రకాష్, సుధాకర్, బాలస్వామి, మసన్న, జగదీశ్వర్, చంద్రశేఖర్, రాజశేఖర్, ఉదయ్, పరశురాం, మహేష్, ముసలయ్య, దేవేందర్, చిరంజీవి, నడిపయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆక్స్ఫర్డ్ బెస్ట్ అవైలబుల్ పాఠశాలలో హాస్టల్ విద్యార్థులకు ఫుడ్ పాయిజన్.

-అస్వస్థతకు గురైన 40 మంది విద్యార్థులు.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 8)బీనాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని ఆక్స్ఫర్డ్ బెస్ట్ అవైలబుల్ పాఠశాలలో గురువారం పాఠశాలలో గల హాస్టల్ లో విద్యార్థులు ఉదయం చపాతి పెసరపప్పు తిన్న 40 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థకు గురయ్యారు. వెంటనే పాఠశాల యజమాన్యం అస్వస్థతకు గురైన విద్యార్థులను అంబులెన్స్ లో అచ్చంపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని తమ పిల్లల వద్దకు చేరుకుని పరామర్శిస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న వైద్యులు విద్యార్థులను పరీక్షించి వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ విషయమై కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ రామనాథం, కౌన్సిలర్ గౌరీ శంకర్ ఆసుపత్రికి చేరుకుని జరిగిన సంఘటనను ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకు వివరించారు. ఉదయం చపాతి పెసరపప్పు విద్యార్థులు తిన్నారని ఫుడ్ పాయిజన్ తో విద్యార్థులు కడుపునొప్పి వాంతులు అవడంతో ఆసుపత్రిలో చేర్చారని సమాచారం ఎమ్మెల్యేకు అందించారు. ఈ విషయమై స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.

కీర్తిశేషులుముక్తపూర్ జర్నగొండ జ్ఞాపకార్థం బస్సు పాసులు పంపిణి

తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 8సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ డిపో. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు. కాంగ్రెస్ పార్టీ నాయకులుసుధాకర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కార్ వైస్ చైర్మన్ దారం శంకర్, డిపో మేనేజర్ మల్లేశం, మొరిగి ప్రిన్సిపల్ రమేష్,ఆదేశానుసారం మన డిపోకు. గ్రామం దోవూరు. మండలం మనూర్. వాస్తవ్యులు. స్నేహితుడు జర్నగొండ,కుమారులకు అడిగిన వెంటనే స్పందించి పాండు అన్న మీరు ఎలా చెప్తే అలానే వెంటనే స్పందించి దాతలు కీర్తిశేషులుముక్తపూర్ జర్నగొండ గారు.వాళ్ల భార్య శంకరమ్మ.తండ్రిజ్ఞాపకార్థం కుమారులు,%ూఅంఽవతీం% అడ్వకేట్,శివ కుమార్,రాజు,వెంకట్ చదువుకునే పిల్లలకు ఉచిత బస్సు పాసుల గురించి. దాతలు నారాయణఖేడ్ ప్రాంత పిల్లలకు. 500 మంది పిల్లలకు ఫ్రీ బస్సు పాసులు అందజేయడం జరిగింది. 500 మంది పిల్లలు ఒక్క సంవత్సరం పాటు బస్సులో 20 కిలోమీటర్ల వరకు రోడ్ వైస్ గా ప్రయాణించవచ్చు. ఒక బస్సు పాసు. ఐడెంటి కార్డు రుసుము 50 రూపాయలు. కీర్తిశేషులు జర్నగొండ గారి ఫ్యామిలీకి. ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఆ భగవంతుడు చల్లగా ఉంచాలని ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లేశం. జర్నగొండ గారి ప్రాణ స్నేహితుడు మార్కెటింగ్ సెల్ ఇంచార్జ్ పాండు,ఆర్టీసీ ఉద్యోగులు పిట్ల రవి,బీరయ్య యాదవ్, కంప్యూటర్ ఆపరేటర్ మోహన్, జడ్.పి.హెచ్,ఎస్ స్కూల్ టీచర్లు, వెంకట్రావు,చరణ్ సింగ్,జైపాల్‌రెడ్డి, ధన్సింగ్,వెంకటేశం,జడ్పీహెచ్ఎస్ స్కూల్ పిల్లలకు పాసులు అందజేయడం జరిగింది జర్నగొండ గారి ఆత్మకు శాంతి కలగాలని ఆర్టీసీ యజమాన్యం ఆ భగవంతుని కోరుకుంటున్నాము

కేరళ వయనాడ్ బాధితులకు అండగా ఉంటాం

-సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్

తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 09: కేరళ రాష్ట్రం వయనాడ్ లో వరద బాధితుల సహాయార్థం కోసం చేర్యాల పట్టణంలో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో విరాళాల సేకరణ చేపట్టారు. ఈసందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్ మాట్లాడుతూ.. వరదలు, కొండచరియలు విరిగి పడి వందలాది మంది ప్రాణాలను బలికొన్నాయని, ఇది హృదయ విదారకమైన సంఘటన అని ఆవేదన వ్యక్తం చేశారు. ధీన పరిస్థితిని ఎదుర్కొంటున్న వయనాడ్ ప్రకృతి విపత్తు బాధితులను ఆదుకోవడం మన సమిష్టి బాధ్యత అని అన్నారు. పశ్చిమ కనుమల వెంట విస్తరించి ఉన్న పచ్చని పర్వత ప్రాంతమైన వయనాడ్, కేరళను సందర్శించే ప్రజలకు ప్రధాన పర్యాటక కేంద్రం అని తెలిపారు. కొబ్బరి, తాటి చెట్లు, దట్టమైన అడవులు, వరి పొలాలు, ఎత్తైన శిఖరాలు గొప్ప ప్రకృతి దృశ్యాలతో అలంకరించి ఉంటాయని తెలిపారు. వీటిని రంక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. చేర్యాల ప్రజల సహాయం వయనాడ్ ప్రజలకు, గాయపడిన వందలాది మంది బాధితులకు తక్షణ సహాయాన్ని పొందడంలో సహాయపడుతుందని, తెలిపారు. ప్రకృతి విపత్తుతో నిర్వాసితులుగా మారి, ఆత్మీయులను కోల్పోయిన కుటుంబాలకు అండగా నిలవడం దేశ ప్రజల బాధ్యత అని, వారికి తక్షణ సహాయం, పునరావాసం అందించడానికి ప్రజలు ముందుకు వచ్చి విరాళాలు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, నాయకులు జంగలి యాదగిరి, పొన్నబోయిన మమత, మల్లం అంజయ్య, గూడెపు సుదర్శన్, తిగుళ్ల కనకయ్య, గజ్జల సురేందర్, చేరాల స్వామిదాసు, బింగి పోషయ్య, ఎగుర్ల ఎల్లయ్య, సిరిగిరి రాజు, కొమ్ము మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

"స్వచ్ఛదనం - పచ్ఛదనం" కార్యక్రమం

తెలంగాణకెరటందమ్మాయిగూడదమ్మాయిగూడ మున్సిపల్ చైర్ పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ అద్వర్యములో దమ్మాయిగూడ అన్ని వార్డులలో ఈ రోజు ప్రభుత్వ పాటశాల విద్యార్థులు, మహిళా సంఘాల ఆర్ పి లు , మహిళా సంఘాల నాయకుల తో, అంగన్వాడి టీచర్స్ , బస్తి దావఖాన డాక్టర్స్, నర్సింగ్ ఆఫీసర్లు, ఏఎన్ఎంలతో దమ్మాయిగూడలో వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ వంటివి ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ర్యాలీల నిర్వహణ చేపట్టారు. నీరు నిల్వ ఉన్నచోట ఆయిల్ బాల్స్ వేసామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ నాగమణి, కౌన్సిలర్స్, సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రభు, వార్డు ఆఫీసర్స్, బిల్ కలెక్టర్స్, బస్తి దావఖాన డాక్టర్ అలేక్య, నర్సింగ్ ఆఫీసర్లు, ఏఎన్ఎంలు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, మహిళా సంఘాల ఆర్.పి లు, మహిళా సంఘాల నాయకులు, మహిళలు, అంగన్ వాడి టీచర్స్, మున్సిపల్ సిబ్బంది కార్యక్రమం లో పాల్గొన్నారు.

కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయ హై స్కూల్ కు 20 కుర్చీలు.

–దాత మహీంద్రా ఆయిల్ అండ్ జనరల్ మర్చంట్ కాజీపేట.

తెలంగాణ కెరటం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ఆగస్టు 8ధర్మసాగర్ మండల కేంద్రం లోని ముప్పారం గ్రామ శివారులో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ హైస్కూలూకు ఇరవై కుర్చీలు దాత మహీంద్రా ఆయిల్ అండ్ జనరల్ మర్చంట్ ఖాజీపేట వారి సహకారంతో సమకూర్చిన కుర్చీలను కస్తూరిబా పాఠశాల ప్రిన్సిపాల్ మాధవి కి అందజేశారు. పెద్ది శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీల పోరం అధ్యక్షులు, గడ్డం లక్ష్మిరాజన్న మాజీ సర్పంచ్, ముప్పారం ముంజ వెంకట రాజ్యం గౌడ్ రిటైర్డ్ పిఎస్ హెచ్ఎం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ మరియు మహాత్మ జ్యోతిరావు పూలే అవార్డ్స్ గ్రహీత రాష్ట్ర అధ్యక్షులు తెలుగు నాడు ఉపాధ్యాయ ఉద్యోగ సంఘం తెలంగాణ, కుర్చీల దాతకు గ్రామం తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముంజ రజిత టీచర్, స్వాతి టీచర్, సిబ్బంది గ్రామ పెద్దలు గొల్లన లింగయ్య, మాజీ వార్డ్ మెంబర్ రఫీ, రజమహమ్మద్లు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ సిద్ధిపేట జిల్లా ఆఫీస్ బేరర్ మీటింగ్ లో పాల్గొన్న లక్కిరెడ్డి తిరుమల,బత్తుల శంకర్ బాబు,తోట స్వరూప.

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 8:సిద్ధిపేట జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో సిద్ధిపేట జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డి అధ్యక్షతన జిల్లా ఆఫీస్ బేరర్ మీటింగ్ నిర్వహించి,భవిష్యత్తు కార్యాచరణ,ప్రణాళిక,స్థానిక సంస్థలఎన్నికల్లో విజయం దిశగా ముందుకు పోవాలని దిశానిర్దేశం చేశారు.ఈ నెల11 నుంచి 15 వరకు తిరాంగ యాత్ర,ఇంటింటికి జాతీయ జెండా పంపిణీ,బూత్ స్థాయిలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం, బైక్ ర్యాలీ,9 నుంచి 25 వరకు రుణమాఫీ,రైతు సమస్యలపై ప్రతి గ్రామానికి బీజేపీ,తదితర అంశాలపై చర్చించారు.ఈ కార్యక్రమానికి హుస్నాబాద్ నియోజకవర్గం నుంచి బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ లక్కిరెడ్డి తిరుమల,మహిళా మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తోట స్వరూప,బీజేపీఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తుల శంకర్ బాబు,(ఆఫీస్ బేరర్) పదాధికారుల సమావేశంలో పాల్గొనడం జరిగింది.

ఈనెల 19న 44వ నోము పూర్ణిమ గాయత్రి యజ్ఞోపవి తధారణ.

–అన్నదాన కార్యక్రమానికి క్వింటాల్ బియ్యం విరాళంగా అందించిన గోపు రాఘవేందర్.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 8):నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలో శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 19 వ తేదీ సోమవారం రోజున 44 వ నూలు పూర్ణిమ గాయత్రి యగ్నోపవీతధారణ కార్యక్రమం ఘనంగా నిర్వహించేందుకు పద్మశాలి సంఘం నేతలు నిశ్చయించారు అని పద్మశాలి సంఘం అధ్యక్షులు పులిజాల శ్రీనివాసులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశాలీయులు ప్రతి ఇంటికి తిరుగుతూ ఆహ్వాన పత్రికను ఇవ్వడం జరిగిందని. ఈ కార్యక్రమంలో అన్నదానం నిర్వహించేందుకు నడింపల్లి వాస్తవ్యులు గోపు రాఘవేందర్ 1 క్వింటాలు బియ్యం, మరియు పద్మశాలి కుల బంధువులకు విరాళం ఇవ్వడం జరిగిందని. ఈ సందర్భంగా 18 వ తేదీ ఆదివారం రోజు సాయంత్రం పార్వతి పరమేశ్వరులను అశ్వవాహన రథంపై ఊరేగింపుగా మహిళల కోలాటాలు, భజనలతో అచ్చంపేట నగర పురవీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్లడం జరుగుతుందని. 19 వ తేదీ ఉదయం 8 గంటలకు గాయత్రి ధారణ కార్యక్రమం, 11 గంటలకు సర్వసభ్య సమావేశం.తదుపరి అన్నదానం కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు పులిజాల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి కోట కిషోర్, మ్యాకల సత్యనారాయణ, గుర్రం మల్లికార్జున్, రంగ రాజు, గంజి రమేష్, మాకం సైదులు, కుకుడాల శ్రీనివాసులు, సాక వెంకట్ లు పాల్గొన్నారు.

రెజ్లర్ వినేష్ పోగట్ పై అనర్హత వేటు బాధాకరం.

–సాంకేతిక కారణాలతో పోటీ నుంచి తప్పించడం దురదృష్టకరం.
–భారత రెజ్లర్లపై ఏదో కుట్ర జరుగుతుంది.
–పోగట్ అనర్హత పట్ల భారత రెజ్లింగ్ సమాఖ్య విచారణ జరిపించాలి.
–మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి
–ఎడ్మ శ్రీను యాదవ్.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (ఆగస్టు 8):పారిస్ లో జరుగుతున్న ఒలంపిక్స్ క్రీడా పోటీలలో భారత పతక ఆశదారి రెజ్లర్ దినేష్ పోగట్ పై అనర్హత వేటు వెనుక కచ్చితంగా ఏదో కుట్ర ఉందని,ఆమెను పోటీల నుంచి తప్పించడం వెనక ఉన్న ఆంతర్యం ఏమిటని మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి ఎడ్మ శ్రీను యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు.గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వినేష్ పోగట్ ఫైనల్ బవుట్ ఎప్పుడేప్పుడు అని ఎదురుచూస్తున్న సమయంలో పోగొట్ పై అనర్హత వేటు వేయడంతో తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యామని అన్నారు.స్వర్ణ పథకం లేదా కాంస్య పథకం ఖాయం అనుకున్న సమయంలో ఫైనల్ బోటు ముందట 100 గ్రాముల బరువు ఎక్కువగా ఉందని సాకు చూపి అనర్హత వేటు వేయడం సమంజసం కాదని ఆయన మండి పడ్డారు.పొగట్ పై అనర్హత వేటు తనను చాల బాధించిందని కన్నీటి పర్యంతమయ్యారు. 23 సంవత్సరాల సుదీర్ఘ క్రీడా కెరియర్లో ఎన్నో ఆటు పోట్లు ఎదుర్కొంటే తప్పా ఈ స్థాయికి చేరుకోలేరని ఆ కష్టం,భాద క్రీడాకారులకే తెలుస్తుందని అన్నారు. 100 గ్రాముల బరువును తగ్గించుకునేందుకు ఒలంపిక్ కమిటీ ఒక అవకాశం ఇచ్చి ఉండాల్సిందన్నారు.

బంగారు పతకవేటలో ఉన్న వినేష్ పోగట్ లాంటి అథ్లెట్ల విషయంలో ఎప్పటికప్పుడు బరువు చూడాల్సిన కోచ్ లు, న్యూట్రిషనిస్ట్,సహాయ సిబ్బంది నిర్లక్ష్యమే కారణమై ఉండవచ్చని ఆయన అనుమానం వ్యక్తం చేశారు.ఈ ఘటనపై భారత రెజ్లింగ్ సమాఖ్య పూర్తి విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.దేశానికి పథకం అందించడం కోసం పోగట్ చేసిన పోరాటం చిరస్మరణీయమని,ఎన్నటికీ మరువలేనిదని ఆయన అభిప్రాయపడ్డారు.

రామాయంపేట మున్సిపల్ పట్టణంలో మొక్కల పంపిణీ, మురికి కలలో దోమల మందు పిచికారి చేయడం జరిగింది.

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి ఆగస్టు 8: మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపల్ పట్టణంలో గురువారం మొక్కల పంపిణీ, మురికి కాలువలలో దోమల మందు పిచికారి చేయడం జరిగింది. ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, అంగన్వాడి సెంటర్లలో, వీధులలో సీజనల్ వ్యాధి ప్రబలకుండా ప్రజలకు వివరించారు. మహిళ రిసోర్స్ పర్సన్ వార్డ్ అధికారులు, హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

తెలంగాణ కెరటం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ఆగస్టు 8 ఘనపూర్ మండలంలో చాగల్ గ్రామంలో వైట్ల వెంకయ్య గారి పెద్ద కుమారుడు వైట్ల నర్సయ్య మరణించారు. వారి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి 2.000 వేల రూపాయలను ఆర్థిక సాయం చేసిన పోగుల సారంగపాణి జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ మాజీ స్టేషన్ ఘనపూర్ మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు జనగాం జిల్లా మున్నూరు కాపు సంఘ%శీ% అధ్యక్షులు వీరితోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు చేపూరి ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు ఐలాపాక శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పొన్న రాజేష్, ముకేశ్ ఇతర పార్టీ శ్రేణులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ధర్మసమాజ్ పార్టీ కరీంనగర్ జిల్లా కన్వీనర్ గా తాళ్ల నరేష్ నియామకం.

తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి ఆగస్టు 08 ధర్మసమాజ్ పార్టీ కరీంనగర్ జిల్లా కన్వీనర్ గా చిగురుమామిడి మండలంలోని బొమ్మనపల్లి గ్రామానికి చెందిన తాళ్ల నరేష్ ను నియమించినట్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లా రీజినల్ ఇంచార్జ్ చిలువేరు శ్రీకాంత్ తెలిపారు.గురువారం జిల్లా కార్యాలయంలో జిల్లా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా తాళ్ల నరేష్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, కాన్షిరామ్ పోరాటాన్ని కొనసాగించే ఏకైక పార్టీ ధర్మ సమాజ్ పార్టీ మాత్రమేనని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో తొంబై శాతం ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజల రాజ్యాధికారమే లక్ష్యంగా ధర్మ సమాజ్ పార్టీ పనిచేస్తుందని తెలిపారు.నా పైన నమ్మకం ఉంచి జిల్లా బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర అధ్యక్షులు విశారదాన్ మహారాజ్,రీజినల్ ఇంచార్జ్ చిలువేరు శ్రీకాంత్,జిల్లా కమిటీకి ధన్యవాదాలు తెలిపారు.జిల్లాలో పార్టీ బలపేతం కోసం పనిచేస్తానని తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి కి ఘన స్వాగతం పలికిన నాయకులు.

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 8:ఇటీవల అమెరికా పర్యటన ముగించుకొని గురువారం మెదక్ జిల్లా పార్టీ కార్యాలయం వచ్చిన సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డికి పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా పుష్పగుచ్చం ఇచ్చి శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి,పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్,కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు,కో కన్వీనర్ లు లింగారెడ్డి, జుబేర్,మున్సిపల్ కౌన్సిలర్లు కృష్ణారెడ్డి ఆర్కే శ్రీనివాస్,జయరాజ్,మెదక్ మండల పార్టీ అధ్యక్షుడు అంజ గౌడ్,నాయకులు ప్రభు రెడ్డి, సలాం,మోచి కిషన్, కిష్టయ్య,గోపాల్,శ్రీనివాస్, మధు,ఫాజిల్,మోహన్, బాలయ్య, శ్రీధర్,రాంజ, నవీన్,సుభాష్, మల్లేశం,చందు పాషా తదితరులు పాల్గొన్నారు.

నాగిరెడ్డి పేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 8:ఆసుపత్రిలోని అన్ని విభాగాలను .. మందుల నిలువ గది, రోగుల ఇన్ పేషంట్ వార్డు , ఆపరేషన్ థియేటర్, ల్యాబ్ తదితర విభగాలను తనిఖీ చేశారు.ఆసుపత్రి ఆవరణ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని వైద్యాధికారికి సూచించారు. ఆసుపత్రిలో అందుతున్న సేవల గురించి రోగులను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఆరోగ్య కేంద్రంలో కాన్పులు ఎక్కువగా జరిగేటట్లు చూడాలని, వర్షాకాలం సీజనల్ వ్యాధులు అధికంగా వ్యాపించే కాలం కాబట్టి వైద్యులు వైద్య సిబ్బంది ఎప్పుడూ అప్రమత్తంగా ఉండి వైద్య సేవలు అందించాలని సూచించారు. పాము కాటు మందులతో పాటు అన్ని అత్యవసర మందులను అందుబాటులో ఉంచుకోవాలని, ప్రజలు రోగాల బారిన పడకుండా ముందస్తుగా వ్యక్తిగత మరియు పరిసరాల పరిశుభ్రత ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా.చంద్రశేఖర్, పి.హెచ్.సి.వైద్యాధికారి డా.హిమబిందు పాల్గొన్నారు.

రామాయంపేట మున్సిపల్ లోని ఫస్ట్ వార్డ్ లో రేషన్ దుకాణం ఏర్పాటు.

–మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే సమస్య పరిష్కారం.
–స్థానిక కాంగ్రెస్ నాయకులను రేషన్ డీలర్ షాప్ ఏర్పాటుపై ఆదేశించడంతో వెంటనే రెవెన్యూ అధికారులు స్పందించి రేషన్ షాప్ ఏర్పాటు.
–సంబరాలు జరుపుకున్న ఫస్ట్ వార్డ్ ప్రజలు.

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 8:మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపల్ ఫస్ట్ వార్డ్ లోఎన్నో ఏళ్లుగా రేషన్ సమస్యలు ఎదుర్కొంటున్న ప్రజల కష్టాలు చూసి స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు దృష్టికి తీసుకెళ్లగానే సమస్యను స్పందించి అధికారులదృష్టికి తీసుకువెళ్లి వివరాలు తెలపాలని స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులకు ఆదేశించడంతోపాటు మండల రెవెన్యూ అధికారి ని సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆదేశించి గురువారం రామాయంపేట ఫస్ట్ వార్డులో రేషన్ దుకాణంను ప్రారంభించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న అధికారి ఎమ్మార్వోకి రేషన్ డీలర్ సంఘం అధ్యక్షుడు డీలర్లు అందరికీ ఈ కార్యక్రమాన్ని తమ భుజస్కాంతాల మీద వేసుకొని సమస్యను పరిష్కరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరికీ కార్యక్రమంలో భాగస్వాములైన వార్డు ప్రజలకు వివిధ పార్టీల కార్యకర్తలు, నాయకులకు పేరుపేరునా రామాయంపేట ఫస్ట్ వార్డ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రభాత్ రావు, రమేష్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు డాకి స్వామి, రామాయంపేట మున్సిపల్ కౌన్సిలర్లు, చిలుక గంగాధర్, విప్లవ కుమార్, సిద్ధ రాములు, లక్ష్మాపూర్ మాజీ ఎంపీటీసీ సభ్యుడు మల్లన్న గారి చిన్ననాగులు, రామాయంపేట తహసిల్దార్ రజిని, అధికారులు పాల్గొన్నారు.

కేరళ రాష్ట్ర వై నాడు బాధితులకు విరాళాలు సేకరిస్తున్న సిపిఎం నేతలు.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 8):నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలో కేరళ రాష్ట్ర వైనాడు బాధితులకు సహాయార్థం భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఐ ఎం పార్టీ ఆధ్వర్యంలో కేరళ రాష్ట్రంలోని వైనాడు జిల్లాలో వరద బాధితులకు సహాయం అందించేందుకు నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని ప్రతి షాప్ టు షాప్ తిరిగి విరాళాలు సేకరించారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్ దేశ నాయక్ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్ మల్లేష్ మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలో వయనాడులో కొండ చర్యలు విరిగిపడి వర్ష బీభత్సం సృష్టించి వయనాడులో 350 మంది పైచిలుకగా మరణించారని వారిని ఆర్థికంగా ఆదుకోవడానికి విరాళాలు సేకరణ చేస్తున్నామని అన్నారు. కానీ దురదృష్టం ఏమిటంటే కేంద్రంలో ఉన్న బిజెపి నాయకులు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా కేరళ రాష్ట్రానికి మేము ముందస్తుగానే ప్రమాదం ఉంది అని హెచ్చరించామని అంటున్నారు. కానీ ఇదంతా కేంద్ర ప్రభుత్వంశుద్ధ అబద్ధం ప్రచారం చేస్తుందన్నారు. విపత్తులు జరిగినప్పుడు రాజకీయాలు చేయడం మాని ప్రజలను ఎలా ఆదుకోవాలని ఆలోచన చేయడం గొప్ప విషయమని అన్నారు. ఇప్పటికైనా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అటువంటి ఆలోచనలను పక్కకు పెట్టి కేరళ రాష్ట్ర వైనాడు బాధితులను ఆదుకోవాలని సూచించారు. తెలంగాణ సిపిఐ ఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. అందరూ దాతలు ముందుకు వచ్చి కేరళ రాష్ట్ర వైనాడు బాధితులను ఆదుకోవాలని అన్నారు. ఇప్పటికే సినిమా హీరోలు కొంతమంది దాతలు అందరు కూడా ముందుకు వచ్చి వైనాడు బాధితులను ఆదుకుంటా ఉన్నారని, అందరు కూడా ప్రజలందరూ కూడా ముందుకు వచ్చి కేరళ వరద బాధితులను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎండి సయ్యద్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు చింత శివకుమార్, ఎస్ఎఫ్ఐ నాయకులు మల్లికార్జున్, హరి, కెవిపిఎస్ నాయకులు సంతోష్, కార్తీక్, ఐద్వా మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు ఏ.నిర్మల, పార్వతమ్మ, శివలీల ,రజిత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ ని మరింత అభివృద్ధి చేసుకోవాలి..

–నాబార్డ్ డిడిఎం జయప్రకాష్

తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి ఆగస్టు 08కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం గాగ్గిరెడ్డిపల్లి గ్రామంలొ రైతు ఉత్పత్తి దారుల సంఘ సభ్యుల సమావేశం సొసైటీ అధ్యక్షులు మంద శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగినది.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథి గా నాబార్డ్ డిడిఎం జయప్రకాశ్ హాజరై మాట్లాడుతూ గాగిరెడ్డిపల్లి సొసైటీ కి ఎఫ్ పి ఓ చాలా మంచి పేరు ఉంది అని రానున్న రోజుల్లో సొసైటీ మరింత డెవలప్ చేసుకోవాలని సంఘ సభ్యులు అందరు ఒకే మాటగా నిలబడి, సంఘాన్ని మరింత అభివృద్ధి పథం లో నడిపించుకోవాలని సభ్యులకు తెలియ జెప్పారు.అలాగే మరో ముఖ్య అతిథి డాక్టర్ వెంకటేశ్వరరావు వ్యవసాయ నిపుణులు సీనియర్ సైంటిస్ట్ మాట్లాడుతూ రైతు ఉత్పత్తి దారుల సంఘాల వల్ల రైతులకు లాభం చేకూరుతుంది అని దానికి గాను రైతు లందరు సమష్టిగా కృషి చేయాలని కోరారు అదేవిధంగా రైతులు వ్యవసాయంలో కాంపోస్ట్ ఎరువులను వాడాలని సాధారంగా వర్షకాలం లో రసం పీల్చే పురుగులు ఎక్కువగా ఉండే అవకాశం ఎక్కువ ఉంటుంది కాబట్టి జాగ్రత్తలు తీసుకోవాలని అదేవిధంగా వరిలో ఎర్రబొమ్మిడి రోగం రాకుండా జింకు ను వాడాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు మంద శ్రీనివాస్ వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ మహేష్ జెల్ల కుమార్ రాజాబహదూర్ అన్నాడి స్వరూప నరాల రాజయ్య వెంకన్న సన్నీళ్ల వెంకటేష్ అన్నాడి మల్లిఖర్జున్ రెడ్డి రాజేశ్వర్ రెడ్డి మధుగౌడ్ మల్లయ్య చంద్రయ్య సతీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పరిగి పురపాలక సంఘం వ్యాసరచన పోటీల్లో విద్యార్థులకు బహుమతులు అందజేసిన పురపాలక చైర్మన్ అశోక్ కుమార్

తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 9పరిగి పట్టణ కేంద్రంలోని 4వ వార్డ్ లో స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో భాగంగా న్యామత్ నగర్ లోని ఎంపీపీస్ పాఠశాలలో విద్యార్థులకు సీజనల్ వ్యాధులు, వ్యక్తిగత పరిశుభ్రత, మొక్కల పెంపకం అంశాల పైన వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరిగింది.. గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు గౌరవ మున్సిపల్ చైర్మన్ శ్రీ ముకుంద అశోక్ కుమార్, కమిషనర్ వెంకటయ్య, వార్డ్ కౌన్సిలర్ వారాల రవీంద్ర గార్లచే బహుమతులు ప్రధానం చేయడం జరిగింది...
ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ వెంకటేష్ ఎదిరే కృష్ణ మీర్ తహేర్ అలీ ఇన్చార్జి వార్డ్ ఆఫీసర్ నీరటి శ్రీనివాస్ హెల్త్ డిపార్ట్మెంట్ వెంకన్న రాఘవేందర్ మెక్మా సి ఓ భాగ్యలక్ష్మి అధ్యాపక బృందం విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు ఆయా కాలనీవాసులు తదితరులు పాల్గొనడం జరిగింది...

మాత ఘట్టమ్మ దేవతా స్థిర విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మెదక్ మాజీ ఎమ్మెల్యే జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి.

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 8:గురువారం మెదక్ పట్టణంలో కొలిగడ్డ వీధిలోని మాత ఘట్టమ్మ దేవతా స్థిర విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, అనంతరం ఆలయ అర్చకులు దేశాయిపేట లింగమూర్తి అమ్మవారి తీర్థప్రసాదాలుఅందజేశారు,అనంతరం కోలిగడ్డ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు చింతకుంట లచ్చయ్యముదిరాజ్,సంఘం నాయకులు ఇప్ప కిషన్, నాగులు,దుర్గాపతి,శివరాజు, రాంకిషన్,మల్లేశం,కిషన్, అంజయ్య, కుమార్,అరుణ్ లు పద్మ దేవేందర్ రెడ్డి ని శాలువాతో సన్మానించి మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి,మున్సిపల్ కౌన్సిలర్లు కృష్ణారెడ్డి, మామిళ్ల ఆంజనేయులు,ఆర్కే శ్రీనివాస్,జయరాజ్,మాజీ కౌన్సిలర్ రబ్బి దివాకర్, నాయకులు ప్రభు రెడ్డి,లింగారెడ్డి,గోపాల్, చంద్రశేఖర్, మోచికిషన్,అంజా గౌడ్, కిష్టయ్య,మోహన్ నవీన్, మల్లేశం,చందు,పాషా తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసినా మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 8:కామారెడ్డి పరిధిలోని మున్సిపల్ కార్యాలయంలో ఎంపీ సురేష్ షెట్కర్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసిన శు భాకాంక్షలు తెలియజేసిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ, మరియు కామారెడ్డి పట్టణ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు

ఘనంగా జహీరాబాద్ ఎంపీ సురేష్ షేట్కార్ జన్మదిన వేడుకలు కంగ్టి.

తెలంగాణ కెరటం:కంగ్టి నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 8 సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం మండల కేంద్రమైన కంగ్టిలోని సుభాష్ చంద్రబోస్ చౌక్ వద్ద కంగ్టి మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్దలు,మృదుస్వభావి,మన ప్రియతమా నేత జహీరాబాద్ ఎంపీ సురేష్ షేట్కార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కంగ్టి ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చెయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ మారుతి రెడ్డి,కంగ్టి గ్రామ అధ్యక్షుడు చంద్ర రెడ్డి,మాజీ చైర్మన్ మనోజ్ పాటిల్,షెట్కార్ షేంకు,శివాజీ మాజీ సర్పంచ్,బసి రెడ్డి,కుపెదర్ రెడ్డి సంతోష,మొగులప్ప,చెన్న బసప్ప సంతోష్ పాట్నా,భూమా రెడ్డి, అలుగుల సాయిలు శ్రీనివాస్, హాజీ వినయ్,నర్సింలు,విఠల్,బర్ధపూర్ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతాయి.

–పదోన్నతులు జీవన శైలిని మార్చే విధంగా ఉత్సాహాన్ని కలిగిస్తాయి.లి
–నిజాయితీగా ప్రజలకు సేవలు అందించాలి.
–హెడ్ కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐ గా పదోన్నతులు పొందిన ఇద్దరిని అభినందించిన పోలీస్ కమిషనర్.
–పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ.

తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి పదోన్నతులు పొందిన ఇద్దరు ఏఎస్ఐలు మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ ని కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు, ప్రమోషన్ పొందిన ఏఎస్ఐలను అభినందించారు.
ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ శాఖలో పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతాయని అన్నారు, పదోన్నతులు పొందిన పోలీస్ సిబ్బంది రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు సేవలు అందించాలని కోరారు. పోలీసు శాఖలో క్రమశిక్షణతో బాధ్యతగా విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించే ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు, గౌరవ మర్యాదలు లభిస్తాయని తెలియజేశారు, హెడ్ కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐ గా ప్రమోషన్ రావడంతో సిబ్బంది ఆనందం వ్యక్తం చేసి ఉన్నత అధికారులకు ధన్యవాదలు తెలిపినారు.

బోడుప్పల్ లో స్వచ్ఛదనం – పచ్చదనం.

బోడుప్పల్ – తెలంగాణ కెరటం :బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్వచ్ఛదనం –పచ్చదనం కార్యాక్రమంలో పాల్గొన్న బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్. ఈ కార్యాక్రమంలో డీప్యూటీ మేయర్ కొత్త ప్రవంతి కిషోర్ గౌడ్, బోడుప్పల్ మున్సిపల్ కమిషనర్, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

గౌరారం పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ

–సబ్ ఇన్స్పెక్టర్గా పదవీ బాధ్యతలు చేపట్టిన బి. కరుణాకర్ రెడ్డి.

తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి గౌరారం పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా బి. కరుణాకర్ రెడ్డి, పదవీ బాధ్యతలు చేపట్టిన తదానంతరం ఈరోజు మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ ని కలసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ అభినందించి శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని, గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. నూతన చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి దరఖాస్తుపై విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల రక్షణకు పెద్దపీట వేయాలని తెలిపారు. నేను సైతం కార్యక్రమం ద్వారా గ్రామాలలో పనిచేయని సీసీ కెమెరాలు గ్రామస్తులు మరియు వ్యాపారస్తులతో కలసి వెంటనే రిపేర్ చేయించాలని సూచించారు. మరియు గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని తెలిపారు.

తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 9 పరిగి తుంకలగడ్డ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ లో మా చిన్న బాబు యు రోహిత్ 12 వ పుట్టినరోజు వేడుకలు మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు ముందుగా పూలమాలలు వేసి పూలతో అలంకరించి కొబ్బరి కాయలు కొట్టి అగర్బత్తీలు వెలిగించి ఆ మహనీయుల పాదాలకు మొక్కి ఆశీర్వాదం తీసుకున్న తర్వాత స్కూల్లో కుటుంబ సభ్యులతో మరియు ఉపాధ్యాయులతో తన తోటి విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం...

సర్వాయి పాపన్న విగ్రహం ఏర్పాటు చేయాలి



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,08 : కోరుట్ల పట్టణ సుందరీకరణలో భాగంగా జాతీయ జగిత్యాల రహదారి సాయిబాబా దేవాలయం దగ్గర, కోరుట్ల, మాధాపూర్ రోడ్ జంక్షన్ (చౌరస్తా) వద్ద సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరుట్ల గౌడ సంఘాల నాయకులు గురువారం మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా నిర్మిస్తున్న జంక్షన్ ల వద్ద వివిధ మహనీయులు విగ్రహాల ఏర్పాటు చేయుచున్న సందర్భంగా పోరాట యోధుడైన సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదిపెల్లి మహేష్ గౌడ్, బలిజ రాజరెడ్డి, మద్దుల గంగాధర్, కోట అశోక్ గౌడ్, మర్రిపెల్లి రవి గౌడ్, బట్టు శేఖర్ గౌడ్, శామల్ల వేణు గౌడ్, తిరుమల శేఖర్ గౌడ్, బర్ల శ్రీనివాస్ గౌడ్, పోతుగంటి రాము గౌడ్, పోతుగంటి రవి గౌడ్, జగ్గిల్ల రమేష్, దోసరపు బాబు, కోట ప్రభాకర్, పోతుగంటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బాలికల బిసి హాస్టల్ మరియు కాలేజీను పరిశీలించిన జిల్లా అడిషనల్ కలెక్టర్, శ్రీనివాస్ రెడ్డి,

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 8:కామరెడ్డి పట్టణంలోని అశోక్ నగర్ 15,16,వ వార్డులో ఉన్న ప్రభుత్వ బాలికల బిసి హాస్టల్ మరియు కాలేజీను పరిశీలించిన జిల్లా అడిషనల్ కలెక్టర్, శ్రీనివాస్ రెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ అశోక్ నగర్ కాలనీలో 15,16 వార్డులో ఉన్న ప్రభుత్వ బాలికల బీసీ హాస్టల్ మరియు కాలేజీలను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ మాట్లాడుతూ,స్వచ్ఛదనం పచ్చదనం అలాగే చుట్టుపక్కల పరిశీలించి సిజనల్ వ్యాధుల దోమల నివారణకు చర్యలు చేపడతామని అధికారులతో హెచ్చరించారు ఆమె మాట్లాడుతూ పరిశుద్ధ నిర్వాహనకు అత్యంత ప్రాధాన్యతిస్తున్నామని ఆమె అన్నారు మరియు జోన్ 1 జోన్ 2 గా మాస్ క్లీనింగ్ కొరకు పెట్టడం జరిగిందని చైర్పర్సన్ తెలియజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో,మున్సిపల్ కమిషనర్ సుజాత,వార్డ్ కౌన్సిలర్, వనిత రామ్మోహన్, చాట్ల వంశీ, పాత శివ కృష్ణమూర్తి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు...

రామాయంపేట మున్సిపల్ ఫస్ట్ వార్డులో వెంకటాపూర్ నర్సవ అనే వృద్ధురాలు మృతి.

–ఆర్థిక సహాయం అందజేసిన జిల్లా నాయకుడు కంటరెడ్డి తిరుపతిరెడ్డి.

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 8:మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీలో నీ ఫస్ట్ వార్డులో ఎస్సీ కాలనీకి చెందిన వెంకటాపూర్ నర్సవ్వ అనే వృద్ధురాలు గురువారం మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న కంటారెడ్డి తిరుపతిరెడ్డి వారికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఆ కుటుంబానికి అంత్యక్రియల నిమిత్తం ఐదువేల రూపాయలు అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో కేటిఆర్ టీం వార్డ్ కౌన్సిలర్ అనిల్ కుమార్, చింతల యాదగిరి, స్వామి దాసు, రమేష్, నరేష్, మల్లేష్, కాలనీవాసులు బోట్ల బాబు, వరుణ్, రాజేందర్ కుల పెద్దలు పాల్గొనడం జరిగింది.

కీర్తిశేషులుముక్తపూర్ జర్నగొండ జ్ఞాపకార్థం బస్సు పాసులు పంపిణి

తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 8సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ డిపో. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు. కాంగ్రెస్ పార్టీ నాయకులుసుధాకర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కర్ వైస్ చైర్మన్ దారం శంకర్, డిపో మేనేజర్ మల్లేశం, మొరిగి ప్రిన్సిపల్ రమేష్,ఆదేశానుసారం మన డిపోకు. గ్రామం డోవూరు. మండలం మనూర్. వాస్తవ్యులు. స్నేహితుడు జర్నగొండ,కుమారులకు అడిగిన వెంటనే స్పందించి పాండు అన్న మీరు ఎలా చెప్తే అలానే వెంటనే స్పందించి దాతలు కీర్తిశేషులుముక్తపూర్ జర్నగొండ గారు.వాళ్ల భార్య శంకరమ్మ. తండ్రి జ్ఞాపకార్థం కుమారులు,Answers అడ్వకేట్,శివ కుమార్,రాజు,వెంకట్ చదువుకునే పిల్లలకు ఉచిత బస్సు పాసుల గురించి. దాతలు నారాయణఖేడ్ ప్రాంత పిల్లలకు. 500 మంది పిల్లలకు ఫ్రీ బస్సు పాసులు అందజేయడం జరిగింది. 500 మంది పిల్లలు చార్జీలు 25 వేలు డవ్వూర్ గ్రామానికి చెందిన సంగమేష్, శివకుమార్, రాజు, విద్యార్థుల తరపున భరించాలన్నారు
ఒక బస్సు పాసు. ఐదెంటి కార్డు రుసుము 50 రూపాయలు. కీర్తిశేషులు జర్నుగొండ గారి ఫ్యామిలీకి. ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఆ భగవంతుడు చల్లగా ఉంచాలని ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లేశం. జర్నుగొండ గారి ప్రాణ స్నేహితుడు మార్కెటింగ్ సెల్ ఇంచార్జ్ పాండు,ఆర్టీసీ ఉద్యోగులు పిట్ల రవి,బీరయ్య యాదవ్, కంప్యూటర్ ఆపరేటర్ మోహన్, జడ్.పి.హెచ్,ఎస్ స్కూల్ టీచర్లు, వెంకట్రావు,చరణ్ సింగ్,జైపాల్ రెడ్డి, ధన్సింగ్,వెంకటేశం,జడ్పీహెచ్ఎస్ స్కూల్ పిల్లలకు పాసులు అందజేయడం జరిగింది జర్నగొండ గారి ఆత్మకు శాంతి కలగాలని ఆర్టీసీ యజమాన్యం ఆ భగవంతుని కోరుకుంటున్నాము

ఆరోగ్యం, పరిశుభ్రం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి : సిడిఏంఏ అడిషనల్ డెరైక్టర్ శ్యామ్సన్...

తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా ప్రతినిధి 9 విద్యార్థుల ఆరోగ్యం పరిశుభ్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సిడిఏంఏ అడిషనల్ డెరైక్టర్ శ్యామ్సన్ లి అన్నారు. స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఈరోజు సిడిఏంఏ అడిషనల్ డెరైక్టర్ శ్యామ్సన్ తో కలిసి లివికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగులపల్లి మంజుల రమేష్ వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 15వ వార్డు సంఘం లక్ష్మీబాయి పాఠశాలలో నిర్వహించిన స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని... విద్యార్థుల ఆరోగ్యం పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. అలాగే కుక్కల బెడదపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మున్సిపల్ అధికారులకు సూచించారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, స్థానిక నాయకులు వెంకట్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, ప్రిన్సిపల్ వేణుగోపాల్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు...

తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలకు మెదక్ జిల్లానుండి ఎంపికైన ఏకైక విద్యార్థి సహస్ర.

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 8:స్థానిక చైతన్య భారతి పాఠశాలలో చదువుతున్న విద్యార్థి రాష్ట్రస్థాయి క్రీడా పాఠశాలకు సహస్ర ఎంపికైంది. చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ విద్యార్థుల సర్వతో ముఖ ముఖాభివృద్ధికి కృషి చేస్తూ విద్యార్థులను చదువుతోపాటు అన్ని రంగాలలో ప్రోత్సాహం అందిస్తూ జిల్లా స్థాయిలో జరిగిన పోటీలలో ఎంపిక కాబడి తరువాత హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి క్రీడా పాఠశాలకు మెదక్ జిల్లా నుండి ఒక్కరికి మాత్రమే ప్రవేశం లభించిందని పాఠశాల యాజమాన్యం తెలిపారు.విద్యార్థులలో దాగివున్న ప్రతిభను వెలికితీస్తూ అన్ని రంగాలలో తోడ్పాటునందిస్తామని చైతన్య భారతి కరస్పాండెంట్ జుబేర్ అహ్మద్, ప్రిన్సిపాల్ శ్రవణ్,వైస్ ప్రిన్సిపల్ నరేందర్ రెడ్డి, ఒక ప్రకటనలో తెలిపారు.

వెటర్నరీ కళాశాలలో వనమహోత్సవం కార్యక్రమం

తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,08 : జాతీయ సేవా పథకంలో భాగంగా జగిత్యాల జిల్లా అటవీ శాఖ సహకారంతో కోరుట్ల పీవీ నరసింహారావు పశు వైద్య కళాశాల ఆవరణంలో గురువారం వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. కళాశాల అసోసియేట్ డీన్ డా.దాసరి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో 200 పైచిలుకు మొక్కలను నాటారు. అనంతరం కళాశాల అసోసియేట్ డీన్ డా.దాసరి శ్రీనివాస్ మాట్లాడుతూ మొక్కల పెంపకం యొక్క ఆవశ్యకతను వివరించారు. ప్రస్తుత కాలంలో చూస్తున్న వాతావరణ మార్పులు, ప్రకృతి వైపరీత్యాలను ఎదురుకొని మనుష్యుల జీవన మనుగడను భూమిపై కాపాడాలంటే మొక్కల పెంపకం ఒక్కటే మార్గం అని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ అంబిక, డాక్టర్ పరశు రాములు, డాక్టర్ సురేశ్, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టర్ డీపీతో ఫేక్ వాట్సాప్ అకౌంట్ అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండండి



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 8:సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి అమాయకులతో అందినకాడికి కాజేస్తున్నారు. అంతేకాకుండా ఏకంగా జిల్లా కలెక్టర్ ల పేర్లతో ఫేక్ వాట్సప్ అకౌంట్ క్రియేట్ చేస్తున్నారు.అదే క్రమంలో కామారెడ్డి జిల్లా కలెక్టర్ వాట్సప్ డీపీతో బుధవారం నకిలీ అకౌంట్‌ను క్రియేట్ చేశారు.పలువురు అధికారులతో చాటింగ్ చేశారు.ఈ విషయాన్ని కొందరు కలెక్టర్ దృష్టికి తేవడంతో ఏ ఓ కలెక్టరేట్ దేవునిపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి వెంటనే సంబంధిత అకౌంట్ ఫోన్ నెంబర్‌పై పోలీసులు దృష్టి పెట్టారు. ం94782893140 నెంబర్‌తో నకిలీ అకౌంట్‌ను సృష్టించారని తెలిపారు.ఈ నెంబర్ నుంచి కాల్ చేసిన, చాటింగ్ చేసిన వెంటనే పోలీసులు కోరారు. సైబర్ నేరాల విషయంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా దేవునీపల్లి ఎస్ఐ రాజు కోరారు.

సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలి...
సైబర్ నేరాలపై మోడల్ స్కూల్ విద్యార్థులకు పోలీసుల అవగాహన...

తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి ఆగస్టు 08:సైబర్ నేరాల పట్ల ప్రజలు,విద్యార్థులు,యువత పూర్తిగా అవగాహన కలిగి ఉండి, ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తిమ్మాపూర్ సిఐ స్వామి తెలిపారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ముల్కనూర్ మోడల్ స్కూల్ నందు తిమ్మాపూర్ సీఐ స్వామి,చిగురుమామిడి ఎస్సై బండి రాజేష్ లు కలిసి విద్యార్థులకు సైబర్ క్రైమ్ మాదకద్రవ్యాల నివారణపైన అవగాహన కల్పించారు.నకిలీ ఫోన్ కాల్స్,ఎస్ఎంఎస్ లు,ఈ సిమ్ కార్డు మోసాలు,మోసపూరిత లింకులు, ఓటీపీలు వంటి నేరాల నివారణలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు తెలియపరిచారు.ఎవరైనా సైబర్ క్రైమ్ గురైనట్లయితే 1930నెంబర్ కు సంప్రదించవలసిందిగా తెలిపారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాలు పడితే,100నెంబర్ కు సమాచారం అందించవలసిందిగా సూచనలు చేశారు.అసాంఘిక కార్యకలాపాల పైన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని, ప్రజలు ఎల్లవేళలా పోలీసులకు సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు.సైబర్ నేరాలు, జరుగుతున్న మోసాల పట్ల విద్యార్థులు తమ తల్లిదండ్రులకు నేరుగా తెలియపరచాలని సీఐ,ఎస్సై విద్యార్థులకు సూచించారు.

మోర్తాడ్ బాలికల ఉన్నత పాఠశాలకు సౌండ్ సిస్టం వితరణ చేసిన వ్యాపారవేత్త

తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 8 :నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు 30 వేల రూపాయల సౌండ్ సిస్టం ను వేల్పుల విజయ్ అనే వ్యాపారవేత్త గురువారం రోజున అందజేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ తెలిపారు. ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న మనోజ్ రెడ్డి మిత్రులైన హైదరాబాద్ వాస్తవ్యులు, వ్యాపారవేత్త వేల్పుల విజయ్ హౌజా సౌండ్ సిస్టంను పాఠశాలకు అందజేయడం పట్ల, వేల్పుల విజయ్ కు, ఆయన మిత్రుడు మనోజ్ రెడ్డికి, ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ తో పాటు, ఉపాధ్యాయుల బృందం అశోక్, వినోద్ ,దీపిక, ఎం. రవీందర్, పి.మాలతి, కే. అనిత,వి. పద్మ, మౌనేశ్వరి, రాము, ఫిజికల్ డైరెక్టర్ శ్యామ్, విద్యార్థినిలు ప్రత్యేక అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేశారు.

మనం ఆరోగ్యంగా ఉండాలంటే మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.
-ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి .

తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా తాండూరు ప్రతినిధి 9:యాలాల్ మండల కేంద్రములోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా నేడు సీజనల్ వ్యాధులపై విద్య మరియు వైద్యశాఖ అధికారులు సంయుక్తంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హాస్టల్ లో ఉండే విద్యార్థులకు ఏదైన ఆరోగ్య సమస్యలు తలెత్తే మెరుగైన వైద్యం అందించేట్లు చూడాలని, మలేరియా,టైఫాయిడ్ డెంగ్యూ వంటి విషజ్వరాల లక్షణాలు విద్యార్థులకు తెలిసే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు సూచనలు చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,విద్య, వైద్య , అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

పేదల పెన్నిటి ఆపద్బాంధవుడు కౌన్సిలర్ అర్చన రవికుమార్

తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 9:పరిగి రెండవ వార్డ్ కి చెందిన మేస్త్రి నర్సిములు రోడ్డు ప్రమాదం లో గాయపడిన మేస్త్రి నర్సిములు ని నిమ్స్ హాస్పిటల్లో పరామర్శించి వారి కుటుంబానికి ధైర్యం చేపి వారికి ఐదువేల రూపాయలు అందించిన కౌన్సిలర్ అర్చన రవి కుమార్ తదిరులు పాల్గొని మనోధైర్యం చెప్పారు.

ఏఐసీసీ అధ్యక్షుడిని కలిసిన షబ్బీర్ అలీ

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 8:ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున్ కార్గే ను ఢిల్లీలోని ఆయన నివాసం లో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు మహ్మద్ షబ్బీర్ అలీ కలిశారు. అనంతరం రాష్ట్ర రాజకీయల గురించి ఇరువురు చర్చించుకున్నారు. తెలంగాణలో ఒకేసారి 2 లక్షల రుణమాఫీ చేయడం దేశ చరిత్రలో ఓ చరిత్రక నిర్ణయం అని అన్నారు.

ఏ తిరుపతిరెడ్డి నీ కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మండల నాయకులు

తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి (ఆగస్టు 08):కొడంగల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తిరుపతి రెడ్డి తన నివాసం హైదరాబాద్ లో కలిసి పుట్టినరోజు శుభాంక్షలు తెలిపారు దౌల్తాబాద్ మండల నాయకులు సైయాద్ జాకీర్ అలి విరాన్న తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మేడ్చల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా
- కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్.

మేడ్చల్ మల్కాజ్గిరి - తెలంగాణ కెరటంమేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి కలెక్టర్ కు మెమోరండం సమర్పించారు. ఈ సందర్భంగా మేడ్చల్ డివిజన్ కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలలు కావస్తున్న 6 వాగ్దానాలు నేటికీ పూర్తి కాలేదని అన్నారు, కలెక్టర్ కు సమర్పించిన మెమోరండంలో ప్రధానంగా ఆటో మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఇవ్వాలని, ఆటో మెయింటినెన్స్ కోసం సంవత్సరానికి 12,000 మృతి కల్పించాలని, మహాలక్ష్మి పథకం ద్వారా నష్టపోతున్న ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని అన్నారు. ఆర్టీసీలో పర్మనెంట్ ఉద్యోగాలు ఇవ్వాలని, వృద్ధులకు వికలాంగులకు నెలకు 4వేలు పెన్షన్, ఇండ్లు లేని పేదలకు ఇంటి స్థలం తో పాటు ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని, విద్యార్థులకు సంవత్సరానికి 5 లక్షల రూపాయల గ్యారెంటీ కార్డు ఇవ్వాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్ కార్డు ఇవ్వాలని కోరమని తెలిపారు. నిరుద్యోగులు అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వాలని, పోడు సాగుదారులందరికీ పట్టాలను సాగు హక్కులను కల్పించాలని, రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం నిత్యవసర సరుకులు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు స్వరూప, మేడ్చల్ డివిజన్ నాయకురాలు లక్ష్మీబాయి, ప్రభాకర్ మహమ్మద్ అష్టల్, మొహమ్మద్ కాజామియా, ఆటో యూనియన్ నాయకులు కృష్ణ ముదిరాజ్, అశోక్, ఎం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

అమెరికా పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి తో బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జి కాంగ్రెస్ నాయకులు

తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 8 :నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి తెలంగాణ రాష్ట్రసీ.ఎం.రేవంత్ రెడ్డి, ఐ.టీ. శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అమెరికా పర్యటనలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా పర్యటిస్తున్న నేపథ్యంలో బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి సైతం తమ వంతు కృషి చేస్తున్నారు. అమెరికాలో సీ.ఎం. రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తెలంగాణలో పరిశ్రమల పెట్టుబడుల కోసం కృషి చేస్తున్న నేపథ్యంలో, తన వంతు భాగంగా బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జ్ కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి సహాయ సహకారాలు అందిస్తున్నారు. అమెరికా పర్యటనలో సీ.ఎం. రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తోపాటు బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి వాషింగ్టన్ లో జరిగిన పెట్టుబడుల కార్యక్రమంలో భాగంగా కృషి చేస్తున్నారు.

కీసర ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సమీక్ష నిర్వాహణ..
- సందర్శించిన తమిళనాడు ఆరోగ్య అధికారుల బృందం..

కీసర - తెలంగాణ కెరటం తమిళనాడు రాష్ట్రానికి చెందిన ఆరోగ్య అధికారుల బృందం, అదనపు ముఖ్య కార్యదర్శి నేతృత్వంలో కీసరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన తమిళనాడు రాష్ట్రానికి చెందిన ఆరోగ్య అధికారుల బృందం వీరితో పాటు అదనపు ముఖ్య కార్యదర్శి నేతృత్వంలో వివిధ అంశాలను సూచిస్తూ వారు సమీక్ష నిర్వహించారు. ప్రధానంగా ప్రాథమిక సంరక్షణ యొక్క అవలోకనం, నాణ్యత ప్రమాణాలను నిర్వహించడం, డిజిటల్ హెల్త్ అప్లికేషన్స్ గూర్చి ఈ హెచ్ ఎం ఎస్, లోపలి రోగులకు ఆహార ఏర్పాట్లు, రోగి అనుభవం మరియు సంతృప్తి, రోగి సంరక్షణ, పారిశుధ్యం మరియు పరిశుభ్రత విధానాలతో సహా నాణ్యమైన సేవల నిర్వహణ మరియు విలువైన సూచనలను అందించడం అయిందని తెలిపారు. కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు చెందిన జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ టి. రఘునాథ్ స్వామి, కీసర డివిజన్ ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ సత్యవతి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా.సరస్వతిబీ జిల్లా కార్యక్రమ అధికారి, డా.మల్లీశ్వరిబీ జిల్లా నాణ్యత మేనేజర్, సురేష్ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు, డాక్టర్ సౌందర్యలత, డాక్టర్ సుష్మ, బస్తీ దవాఖాన వైద్యులు, పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్యం

వీకెండ్ పిల్లలతో బయటకు వెళ్లండి

వీకెండ్స్ పిల్లలతో తల్లిదండ్రులు బయటకు వెళ్లేందుకు ప్లాన్ చేయాలని సూచిస్తున్నారు నిపుణులు. చిన్నారులకు మెమొరబుల్ ఈవెంట్స్ అందించాలని చెప్తున్నారు. బిజీ షెడ్యూల్స్, ఇంట్లో ఉంటే బాగుండనే ఆలోచన అవుటింగ్స్, ఫ్యామిలీ ఎక్స్‌కర్షన్స్‌ను అవాయిడ్ చేస్తే బాగుంటుందని అనిపించొచ్చు. కానీ వీకెండ్ వెకేషన్స్ తో బోలెడు లాభాలున్నాయని ... ఫాలో కావడమే బెటర్ అని అంటున్నారు. ఇవి పిల్లల ఎదుగుదలపై కూడా ప్రభావం చూపుతాయని చెప్తున్నారు. మన బిజీ వర్క్ షెడ్యూల్స్ ఫ్యామిలీతో నాణ్యమైన సమయాన్ని గడిపేందుకు అడ్డంకిగా మారుతాయి. కాబట్టి వీకెండ్ వెకేషన్ పిల్లలతో స్ట్రాంగ్ కనెక్షన్స్ డెవలప్ చేసుకునే అవకాశాన్ని ఇస్తున్నాయి. పార్క్, బీచ్, ఫారెస్ట్ టూర్స్, కిడ్స్ వరల్డ్ లాంటివి ట్రై చేయమని సూచిస్తున్నారు నిపుణులు. ఈ అనుభవాలు శాశ్వత జ్ఞాపకాలను సృష్టిస్తాయి. కుటుంబ బంధాలను బలోపేతం చేస్తాయి. తల్లిదండ్రులు పిల్లల మధ్య నమ్మకం, పరస్పర అవగాహన పెంపొందే అవకాశం ఉంది. అంతేకాదు పేరెంట్స్ తమ ఆనందానికి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా పిల్లల్లో భద్రత, సొంతం అనే భావన ఏర్పడుతుంది. శారీరక ఆరోగ్యం: ప్రస్తుతం పిల్లలు మొబైల్స్ కు అలవాటు పడిపోయారు. స్కూల్ నుంచి వచ్చిందంటే చాలు ఫోన్, లాప్ టాప్, టీవీలకు అతుక్కుపోవడం, వీడియో గేమ్స్ ఆడటం మాత్రమే జరుగుతుంది. కానీ ఔట్ డోర్ గేమ్స్ అసలు ఇంపార్టెన్స్ ఇవ్వట్లేదు. దీనివల్ల శారీరక వ్యాయామం లేక ఊబకాయం, మధుమేహం లాంటి దీర్ఘకాలిక వ్యాధులు దరిచేరుతున్నాయి. ఫ్యాట్ పెరిగిపోయి గుండెపై కూడా ఎఫెక్ట్ పడుతుంది. అలా కాకుండా బయటకు వెళ్తే హైకింగ్, బైకింగ్, స్పోర్ట్స్, వాకింగ్ లాంటివి శారీరక శ్రమను కలిగిస్తాయి. హృదయ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, కండరాలను బలోపేతం చేయడంలో సహాయపడుతాయి. సహజ సూర్యరశ్మికి గురికావడం వల్ల ఎముకల ఆరోగ్యం, రోగనిరోధక శక్తి పనితీరుకు అవసరమైన విటమిన్ డి అందుతుంది. విద్యాభివృద్ధి: పిల్లల ఎడ్యుకేషన్ పై కూడా విహారయాత్రలు పాజిటివ్ ఇంపాక్ట్ కలిగిస్తాయి. తాము పుస్తకాల్లో చదివిన పురాతన లేదా గొప్ప స్థలాలను నేరుగా సందర్శించడం ద్వారా ప్రాక్టికల్ గా తెలుసుకోగలరు. అలాంటి అనుభవం జీవితాంతం గుర్తుండిపోతుంది. సబ్జెక్ట్ పై మరింత ఇంట్రెస్ట్ పెరుగుతుంది. అందుకే మ్యూజియంలు, చారిత్రక ప్రదేశాలు, ప్రకృతి నిల్వలు, సాంస్కృతిక కార్యక్రమాల సందర్శనలు ఆకర్షణీయంగా సమాచారంతో కూడిన అభ్యాస అనుభవాలను అందిస్తాయి. జ్ఞానాన్ని పెంపొందిస్తాయి. ఒత్తిడి దూరం: మోడ్రన్ లైఫ్ స్టైల్ పెద్దలతో పాటు పిల్లల ఒత్తిడికి కారణం అవుతుంది. కాబట్టి వీకెండ్స్ లో కొత్త ప్రాంతాల సందర్శన డెయిలీ రోటీన్ నుంచి బ్రేక్ తీసుకున్నట్లు ఉంటుంది. ప్రశాంతతను అందిస్తుంది. ప్రకృతి విహారయాత్రలు ముఖ్యంగా ఒత్తిడి, ఆందోళన, నిరాశ భావాలను తగ్గిస్తాయి. స్వచ్ఛమైన గాలి మానసిక శ్రేయస్సును మెరుగుపరుస్తుంది. సాహసాలను ఆస్వాదించడం మొదలుపెడతారు.

వర్షాకాలంలో ఆరెంజ్ జ్యూస్ తాగుతున్నారా?

ఆరెంజ్ జ్యూస్‌లో విటమిన్ సీ పుష్కలంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది. శ్వాసకోశ ఇబ్బందులను కూడా తగ్గించగలదు. ఇన్?ఫెక్షన్లు ఎక్కువగా వచ్చే వానాకాలంలో ఆరెంజ్ జ్యూస్ రెగ్యులర్‌గా తాగడం మంచిది.నారింజ జ్యూస్?లో యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. కణాలను ర్యాడికల్ డ్యామేజ్ నుంచి ఇవి సంరక్షిస్తాయి. గుండె వ్యాధులు లాంటి దీర్ఘకాలిక సమస్యలు వచ్చే రిస్క్‌ను నారింజ తగ్గించగలదు. ఆరెంజ్‌లో పొటాషియం, ఫోలేట్ అధిక పరిమాణంలో ఉంటాయి. ఇవి రక్తపోటును నియంత్రించేందుకు సహాయపడతాయని ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు. దీంతో పాటు గుండె సమస్యల నుంచి విముక్తి కలుగుతుంది. ఇవే కాకుండా ఇందులో శరీరానికి కావాల్సిన ఇతర పోషకాలు కూడా లభిస్తాయి. ఆరెంజ్ రసంలో ఫ్లేవోన్స్ అధికంగా ఉంటాయి. ఇది మెదడు పనితీరును మెరుగుపరచగలవు. జ్ఞాపకశక్తిని కూడా ఎక్కువ చేయగలదు.నారింజలోని విటమిన్ సీ శరీరంలో కొలేజెన్ ఉత్పత్తిని పెంచగలదు. చర్మ ఆరోగ్యానికి ఇది చాలా మేలు చేస్తుంది. ఎముకలు, కండరాల దృఢత్వాన్ని కూడా మెరుగుపరచగలదు. ఆరెంజ్ జ్యూస్?లో ఫైబర్ అధికంగా ఉంటుంది. దీంతో జీర్ణవ్యవస్థకు ఇది మేలు చేస్తుంది. ఆహారం త్వరగా జీర్ణమయ్యేందుకు ఈ జ్యూస్ సహకరిస్తుంది. బరువు తగ్గేందుకు కూడా తోడ్పడుతుంది.ఆరెంజ్ జ్యూస్‌లో అధిక మొత్తంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని ఆరోగ్యంగా చేసేందుకు ఎంతగానో సహాయపడుతుంది. దీంతో పాటు చర్మంపై ఉన్న ముడతలు, మచ్చలు సులభంగా తొలగిపోతాయి. అంతేకాకుండా చర్మం కూడా మెరిసేలా అందంగా కనిపిస్తుంది.

ఆరెంజ్ జ్యూస్‌లో ఉండే అధిక ఫైబర్ ఆరోగ్యానికి చాలా మంచిది. ఇది జీర్ణక్రియను ఆరోగ్యంగా చేసేందుకు కూడా కీలక పాత్ర పోషిస్తుంది. దీని కారణంగా మలబద్ధకం, జీర్ణక్రియ సమస్యల నుంచి విముక్తి కలుగుతుంది. అంతేకాకుండా పొట్ట నొప్పుల నుంచి విముక్తి కలుగుతుంది.

ఈ ఒక్క ఆకుతో శరీరంలోని తిప్పలన్నీ దూరం..

మన చుట్టూ ఉన్న ప్రకృతిలో ఎన్నో రకాల ఔషధ మొక్కలు ఉన్నాయి.. ఇవి అనేక సమస్యలను తీర్చే సహజ ఔషధాలుగా పనిచేస్తాయి.. అలాంటి వాటిలో తిప్పతీగ ఒకటి.. తిప్పతీగను ఆయుర్వేదంలో ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. తిప్పతీగను ఉపయోగించి జ్యూస్, పౌడర్, కాప్సూల్స్ తయారుచేస్తారు. దీనిని ఎలా తీసుకున్నా శరీరానికి మంచిదే.. దీని ఆకుల నుంచి కాండం, వేర్లను కూడా తీసుంటారు.. అందుకే.. తిప్పతీగను తిరుగులేని ఔషధ మొక్కగా పేర్కొంటారు.. ఒక్క తిప్పతీగ.. ఒంట్లో ఉన్న తిప్పలన్నీ దూరం చేస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతుంటారు.. అందుకోసమే తిప్పతీగ మూలికను అమృతం అంత శక్తివంతమైనదిగా పరిగణిస్తారు. దీన్ని రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల చాలా సమస్యలు నయమవుతాయి. ఈ తీగ కాండం, ఆకు, వేరు ఔషధ గుణాలు కలిగి ఉంటాయి. తిప్పతీగను ప్రాచీన కాలం నుండి ఆయుర్వేద వైద్యంలో ఉపయోగిస్తున్నారు. తిప్పతీగను తీసుకోవడం వల్ల కలిగే అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలేంటో ఇప్పుడు తెలుసుకోండి.. తిప్ప తీగలో కనిపించే అద్భుతమైన యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు తరచుగా దగ్గు, జలుబు, టాన్సిలిటిస్ వంటి ఏవైనా సాధారణ శ్వాసకోశ సమస్యలతో పోరాడటానికి సహాయపడతాయి. జలుబు, దగ్గు మాత్రమే కాకుండా, ఇది ఉబ్బసం రోగులకు కూడా ఉపశమనం కలిగిస్తుంది. ఛాతీ బిగుతుగా ఉండడం, శ్వాస ఆడకపోవడం, దగ్గు, గురక వంటి లక్షణాలను తిప్పతీగ తగ్గిస్తుంది. తిప్పతీగ రసం తీసుకోవడం వల్ల జీర్ణశక్తి పెరుగుతుంది. ఇది శరీరానికి శక్తిని అందిస్తుంది. శరీరం మూలకాలను మెరుగుపరచడానికి, పోషించడానికి సహాయపడుతుంది. మధుమేహం, చర్మవ్యాధులు, కొన్ని కీళ్ల వ్యాధులు, నులిపురుగులు, జ్వరం, దగ్గు మొదలైన వాటి నుంచి ఉపశమనం కలిగిస్తుంది.తిప్పతీగ వేర్లు, త్రిఫల చూర్ణం కలిపి కషాయాలను తయారు చేసి, తేనెతో కలిపి, క్రమం తప్పకుండా

తీసుకుంటే కంటి చూపు మెరుగుపడుతుంది. తిప్పతీగ ఆకులతోపాటు బెల్లం కలిపి సేవిస్తే మలబద్ధకం సమస్య తొలగిపోతుంది.10-20 మిల్లీలీటర్ల తిప్పతీగ రసాన్ని రోజుకు 3 సార్లు తాగితే చర్మవ్యాధుల నుండి ఉపశమనం లభిస్తుంది. దీంతోపాటు దీనిని తీసుకోవడం వల్ల శ్వాసకోశ సమస్యలు తగ్గుతాయి.. ఉబ్బసం దూరమవుతుంది.. తిప్పతీగ జ్యూస్ రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను మెరుగుపరచడం ద్వారా మధుమేహాన్ని నియంత్రించడంలో సహాయపడుతుంది. తిప్పతీగ శరీరంలో రోగ నిరోధకశక్తిని మెరుగుపర్చి అనేక వ్యాధులను నియంత్రిస్తుంది.

పసుపు దంతాలతో ఇబ్బందిపడుతున్నారా?

తెల్లటి ముత్యాల్లాంటి దంతాలు ఉండాలని అందరూ కోరుకుంటారు. కానీ, కొందరికీ పళ్లు పసుపు పచ్చగా మారుతుంటాయి. ఇలాంటి పళ్ల కారణంగా వారు నలుగురిలో నవ్వడానికి కూడా వెనుకాడతారు. మనం తినే ఆహారాలు, తాగే పానీయాలు, వయస్సు కారణంగా దంతాల సమస్యలకు కారణమవుతాయంటున్నారు నిపుణులు. అయితే, పళ్లపై పేరుకుపోయిన పసుపు రంగును తొలగించడానికి అనేక ప్రయత్నాలు చేస్తుంటారు. అయినా కూడా ఎలాంటి లాభం ఉండదు. కానీ, ఇంట్లో లభించే కొన్ని పదార్థాలు ఉపయోగించడం వల్ల మీ దంతాలు తెల్లగా ముత్యాల్ల మెరుస్తాయి. అంతేకాదు.. చిగుళ్లు ఆరోగ్యంగా కూడా ఉంటాయి. అలాంటి పదార్థాలేవో ఇక్కడ తెలుసుకుందాం..

ఉప్పు..ఉప్పును ఉపయోగించి పళ్లపై పేరుకుపోయిన మరకలను తొలగించుకోవచ్చు .ఇందుకోసం కొద్దిగా ఉప్పు వేలితో తీసుకుని దంతాలను తోముకోవడం వల్ల పసుపు రంగు తొలగిపోయి తెల్లని రంగు వస్తుంది. సుమారు 1-2 నిమిషాలు ఉప్పుతో మీ దంతాలను బ్రష్ చేయండి. అంతేగానీ, పళ్లను గట్టిగా రుద్దకుండా జాగ్రత్తగా తోముకోవాలి.. ఎందుకంటే ఎక్కువ గట్టిగా బ్రష్ చేయడం వల్ల పంటి ఎనామిల్, చిగుళ్లు దెబ్బతింటాయి. బ్రష్ చేసిన తర్వాత మీ నోటిని నీటితో బాగా కడగాలి. ఇలా రోజూ చేయడం వల్ల దంతాలకు రంగు వస్తుంది. కొబ్బరి నూనె పుల్లింగ్ కూడా నోటిని శుభ్రపరుస్తుంది. చిగుళ్ళ ఆరోగ్యానికి మంచిది. పుసుపు దంతాలు తెల్లగా మారుతాయి. మీ నోటిలో నూనె పోసుకున్న తర్వాత, 10-20 నిమిషాల పాటు పుక్కిల్లించాలి.. ఇది నోటిలోని అన్ని భాగాలకు చేరేలా చూసుకోవాలి. ఇందుకోసం మంచి స్వచ్ఛమైన కొబ్బరి నూనెను మాత్రమే ఉపయోగించాలి.యాపిల్ సైడర్ వెనిగర్ కూడా చిగుళ్ల పరిశుభ్రత, పసుపు దంతాలను తొలగించి తెల్లబడటంలో సహాయపడటానికి సహజ మౌత్ వాష్‌గా ఉపయోగించవచ్చు. రోజుకు రెండుసార్లు ఆపిల్ సైడర్ వెనిగర్ నీటితో మీ నోటిని శుభ్రం చేసుకోండి. ఇది నోటిలో బ్యాక్టీరియా పెరుగకుండా కాపాడుతుంది. దంతాలను తెల్లగా మార్చడంలో సహాయపడేందుకు బేకింగ్ పౌడర్, నిమ్మరసం కూడా ఉపయోగపడుతుంది. ఈ రెండింటినీ కొద్దిగా తీసుకుని దంతాల మీద బాగా రుద్ది 10 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. తర్వాత కడగాలి. ఇది దంతాల రంగును తెల్లగా మార్చేయడానికి సహాయపడుతుంది.

వాక్కాయ దొరికితే అస్సలు వదలకండి

వాక్కాయలు లేత గులాబీ రంగులో పుల్లగా ఉంటాయి. చాలా ప్రాంతాలలో వీటితో పచ్చడి, పప్పు వంటి వంటకాలు చేస్తుంటారు. అడవి ప్రాంతాలలో వాక్కాయ చెట్లు ఎక్కువగా పెరుగుతాయి. చాలా మందికి వాక్కాయలతో వంటలు చేస్తారని తెలుసు కానీ వాటితో కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి తెలియదు. అవేంటో తెలిస్తే వాక్కాయలు ఎక్కడ కనిపించినా వాటిని వదలలాని అనిపించదు. వాక్కాయలలో విటమిన్ సి కంటెంట్ అధికంగా ఉంటుంది. ఇది రోగనిరోధక వ్యవస్థను బలపరుస్తుంది, దీని వల్ల ఇన్ఫెక్షన్లు వ్యాధులకు దూరంగా ఉండవచ్చు. ముఖ్యంగా వర్షాకాలంలో ఎక్కువగా ఉండే ఇన్ఫెక్షన్ల నుండి దూరంగా ఉండాలంటే వాక్కాయలను తప్పనిసరిగా తినాలి. ఫైబర్ ఉన్న పండ్లు, కూరగాయలు జీర్ణవ్యవస్థకు చాలా మేలు చేస్తాయి. వాక్కాయలలో కూడా ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది ఆరోగ్యకరమైన జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది, ప్రేగు కదలికలను నియంత్రిస్తుంది, మలబద్ధకాన్ని నివారిస్తుంది.వాక్కాయలో యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి మంటను తగ్గించడంలో, చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. తద్వారా గుండె ఆరోగ్యం సేఫ్ గా ఉంటుంది.వాక్కాయలలో విటమిన్ ఎ, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టాన్ని ఎదుర్కుంటాయి. చర్మానికి ఆరోగ్యకరమైన మెరుపును ఇస్తాయి. చర్మ ఆరోగ్యానికి మేలు చేస్తాయి.రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో కూడా వాక్కాయలు మెరుగ్గా పనిచేస్తాయి. మధుమేహం ఉన్నవారు వాక్కాయలతో చేసిన ఆహార పదార్థాలు తింటూ ఉంటే మంచి ఫలితాలు ఉంటాయి.వాక్కాయను యాపిల్, నారింజ, లేదా నీటితో అయినా సరే కలిపి జ్యూస్ తయారుచేసుకుని తాగితే మంచిది. ఇది శరీరానికి పోషకాలనే కాదు.. మంచి రిఫ్రెష్మెంట్ కూడా ఇస్తుంది. వాక్కాయలు ఎల్లప్పుడూ అందుబాటులో లేని వారు వాక్కాయలను ఎండించి పొడి చేసుకుని వాటిని కూరల్లోనూ, పులుసు తయారీలోనూ జోడించవచ్చు. ఇది కూరకు అదనపు రుచిని ఇవ్వడమే కాకుండా వాక్కాయ నుండి లభించే ఫలితాలు లభిస్తాయి.



హైదరాబాద్ లో ఛార్లెస్ స్క్వాబ్

హైదరాబాద్‌లో ఈ కేంద్రం ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన సహకారం అందిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కంపెనీ కార్యకలాపాలను వేగవంతం చేసేందుకు అవసరమైన మార్గదర్శనం చేస్తామని చెప్పారు. తమ కంపెనీ విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతుకు కంపెనీ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు ఛార్లెస్ స్క్వాబ్ తుది అనుమతుల కోసం వేచి చూస్తోంది. త్వరలోనే తమ ప్రతినిధి బృందాన్ని హైదరాబాద్కు పంపించనున్నట్లు తెలిపింది. ఈ కంపెనీ విస్తరణతో ఆర్థిక సేవల రంగంలోనూ హైదరాబాద్ ప్రపంచం దృష్టిని ఆకర్షించనుంది.

ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి బృందం అమెరికా పర్యటన

ఇప్పటివరకు (ఆగస్ట్ 8 వరకు) కుదిరిన ఒప్పందాలు

1. కాగ్నిజెంట్:
అమెరికా తర్వాత హైదరాబాద్‌లో అతి పెద్ద క్యాంపస్. దాదాపు 15,000 ఉద్యోగాలు.
2. వాల్మ్ కార్రా హోల్డింగ్స్:
WE -హబ్ లో 5 మిలియన్ డాలర్ల పెట్టుబడులు. అభివృద్ధి చెందుతున్న తెలంగాణ స్టార్టప్‌లలో 100 మిలియన్ల పెట్టుబడి.
3. ఆర్సీసియం:
దాదాపు 500 హై-ఎండ్ టెక్ ఉద్యోగాలు.
4. స్వచ్ బయో:
రూ.1000 కోట్ల పెట్టుబడులు. 500 మందికి ఉద్యోగాలు.
5. ట్రైజిన్ టెక్నాలజీస్:
హైదరాబాద్ లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇన్నోవేషన్ డెవలప్‌మెంట్, డెలివరీ సెంటర్. దాదాపు 1000 ఉద్యోగాలు.
6. హెచ్?సీఏ హెల్త్ కేర్:
నాలుగు లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో క్యాంపస్ విస్తరణ.
7. కార్నింగ్:
గ్లాస్ ట్యూబింగ్ ఫెసిలిటీ కేంద్రంలో వచ్చే ఏడాదిలో (2025) వాణిజ్య ఉత్పత్తి ప్రారంభం.

8. వరల్డ్ బ్యాంక్:
తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల్లో భాగస్వామ్యం, సహకారం.
9. వివింట్ ఫార్మా:
రూ.400 కోట్ల పెట్టుబడి, దాదాపు1000 మందికి ఉద్యోగాలు.
10. చార్లెస్ స్క్వాబ్: హైదరాబాద్ లో భారతదేశంలోనే మొదటి టెక్నాలజీ డెవెలప్మెంట్ సెంటర్.

ఆదివాసి గూడేల అభివృద్ధిదే నిజమైన అభివృది

మొదటి పేజీ తరువాయి భాగం

డా.బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, పొలిటికల్ సైన్సు విభాగం, తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో "ఆదివాసీ జీవనోపాధి పద్ధతులు : సాధికారత సాధనలో సమస్యలు మరియు వ్యూహాలు" అనే అంశంపై నిర్వహిస్తున్న రెండు రోజుల అంతర్జాతీయ సదస్సును తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ %డ% గ్రామీణాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దాసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ ఆదివాసీ బిడ్డగా గర్వంగా ఉందని వెల్లడించారు. ఆదివాసీలు ఎవరినీ ఇబ్బంది పెట్టని జాతిగా ఆమే స్పష్టం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా ఆత్మగౌరవం కోసం ఆదివాసీలు పోరాటాలు చేస్తున్నారని, ఆ పోరాటం కొనసాగుతూనే ఉందని పేర్కొన్నారు. ఆదివాసీల సమస్యల పరిష్కారం, సాధికారతపై మేధావులు ఇలాంటి కాన్ఫరెన్స్ లు నిర్వహించి, సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలకు సూచనలు, సలహాలు ఇవ్వాలని, వాటి పరిష్కారం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో చర్చించి ఆదివాసీల సమస్యల పరిష్కారం కోసం పనిచేద్దామని పేర్కొన్నారు. గత కొన్ని దశాబ్దాలుగా సమాజం ఒక వైపే అభివృద్ధి చెందుతోందని, గ్రామీణ ప్రాంతం, ముఖ్యంగా ఆదివాసీలు నివసించే ప్రాంతాల్లో అభివృద్ధి అంతగా జరగట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలతో పాటు కార్పొరేట్ సంస్థలు కూడా గ్రామీణ ప్రాంతాలకు అభివృద్ధి బాటులో నడుపాలని, తమ ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలకు పలు కార్పొరేట్ సంస్థలు కూడా ఈ మధ్య ముందుకు వస్తున్నాయని, ఇది ఆహ్వానించదగ్గ పరిణామంగా మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో ముఖ్యంగా ఏజెన్సీ ఏరియా లో అడవుల పెంపకంపై దృష్టి పెట్టాల్సిన భాధ్యత అటు ప్రభుత్వాలపై ఇటు సమాజంపై ఉందని మంత్రి పిలుపునిచ్చారు. కార్యక్రమానికి హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ మాజీ డీన్, ఆచార్య. జి.హరగోపాల్ హాజరై కీలకోపన్యాసం చేశారు. ఆయన మాట్లడుతూ.....ఆదివాసీలతో తనకున్న సుదీర్ఘ అనుబంధాన్ని, వారి సమస్యలను గుర్తు చేసుకున్నారు. ఎప్పటికప్పుడు వచ్చే సమస్యలను పరిష్కరించడానికి ఆదివాసీ గ్రామాలను సందర్శించినట్లు వెల్లడించారు. ఏ అభివృద్ధి నమూనాలోనైనా ఆదివాసీలు వెనకంజలోనే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు , ఆదివాసీల ప్రయోజనాల మధ్య ఎల్లప్పుడూ వైరుధ్యం ఉంది, ఇక్కడ నష్టపోయేది గిరిజనులే. అటవీ ప్రాంతాల్లో రైల్వే లైన్లు వేయాలనే అజెండాతో అటవీ ప్రాంతాలను ఆక్రమించిన ఈస్ట్ ఇండియా కంపెనీ ప్రవేశంతో ఆదివాసీల పోరాటాలు తలెత్తాయి. వనరుల దోపిడీ ఘర్షణకు దారి తీస్తుంది. అభివృద్ధి పేరుతో ఆదివాసీలు నిర్వాసితులవుతున్నారని, వారిని అభివృద్ధిలో భాగస్వాములను చేసే ఆలోచన పాలకులకు ఉండాలన్నారు. సామాన్య ప్రజల వద్ద సంపద లేకపోతే, ఇది మానవత్వం కాదని ప్రొ.హరగోపాల్ పేర్కొన్నారు. సంక్షేమం అనే ఆలోచన లేకపోవడం ఆందోళన కలిగిస్తోందని, అయితే ప్రతిచోటా వృద్ధి, జిడిపి మరియు అభివృద్ధి భాష మాత్రమే ఉందన్నారు. అభివృద్ధి అనేది మానవులందరి ఎదుగుదల ప్రక్రియ, కానీ కొంత మందిది మాత్రమే కాదన్నారు. ఈ సమస్యలన్నింటి గురించి ఈ కాన్ఫరెన్స్ లో చర్చించాలి. సరైన సిఫార్సులతో ప్రభుత్వానికి నివేదిక అందించాలని ఆయన నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమానికి విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొ.ఇ. సుధా రాణి అధ్యక్షత వహించారు. ఆమే మాట్లాడుతూ అట్టడుగు వర్గాల విద్య అవసరాలను తీర్చడంలో తమ విశ్వవిద్యాలయం ముఖ్యమైన పాత్ర పోషిస్తోందన్నారు. ఆదివాసీ సమాజం సవాళ్లను పరిష్కరించడం కోసం విద్యావేత్తలు, పరిశోధకులు భాధ్యతగా వ్యవహరించాలని, ఆదివాసీ సమస్యలపై చర్చలకు ఇలాంటి సదస్సులు వేదికగా ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో గౌరవ అతిథులుగా పాల్గొన్న విశ్వవిద్యాలయ అకాడమిక్ డైరెక్టర్ ప్రొ. జి. పుష్ప చక్రపాణి మాట్లాడుతూ ఆదివాసీల అవసరాలపై శ్రద్ధ వహించాలని, వారి ప్రధాన సవాళ్లను పరిష్కరించాలని నొక్కి చెప్పారు. సాంప్రదాయ పద్ధతులు వారి ఆర్థిక కార్యకలాపాలే కాదు, వారి సంస్కృతికి వెన్నెముక అని పేర్కొన్నారు. నిర్వాసిత, పునరావాసం వంటి సమస్యలను ఆదివాసీలు ఎదుర్కొంటున్నారు. ఆదివాసీల అభ్యున్నతికి సమిష్టిగా కృషి చేయాలని సూచించారు.కార్యక్రమంలో సదస్సు డైరెక్టర్ ప్రొ. గుంటి రవీందర్ మాట్లాడుతూ ఆదివాసీల సాధికారత మరియు రిజర్వేషన్ల పోరాటంలో శ్రీ జైపాల్ సింగ్ ముండా పాత్రను ప్రధానంగా ప్రస్తావించారు. సదస్సు నిర్వహణ లక్ష్యాలు, ఆవశ్యకతను వివరించారు. సామాజిక శాస్త్రం విభాగ డీన్ ప్రొ.వడ్డాణం శ్రీనివాస్ మాట్లాడుతూ రాజనీతీ శాస్త్ర విభాగం మెటీరియల్ అభివృద్ధిలో ప్రముఖ సామాజిక శాస్త్రవేత్తల సహకారాన్ని ప్రొ.వడ్డాణం శ్రీనివాస్ అభినందించారు. ఆదివాసీల సవాళ్లు, సమస్యలు, వారి హక్కులపై చర్చించేందుకు ఈ సదస్సు మంచి అవకాశాన్ని కల్పిస్తోందని వెల్లడించారు. సదస్సు కో-డైరెక్టర్ ప్రొ.జి.లక్ష్మీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పలు విభాగాల అధిపతులు, డీన్లు, అన్ని విభాగాల అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

త్వరలో పడకల ఆసుపత్రి కి శంఖుస్థాపన

నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో త్వరలో 500 పడకల ఆసుపత్రి కి శంకుస్థాపన చేసుకుందామన్నారు. వైద్య వృత్తి చాలా పవిత్రమైందని , దానిని బాధ్యత జవాబుదారితనంతో నిర్వర్తించాలన్నారు. రోగులతో సమిష్టిగా కలిసిపోతూ వైద్య వృత్తికి న్యాయం చేయాలని వైద్య విద్యార్థులకు సూచించారు. తెలంగాణలో పేదవానికి, జబ్బు పడ్డ ప్రతి పౌరునికి నాణ్యతతో కూడిన ఉచిత వైద్యం అందించడమే ప్రభుత్వ ఉద్దేశం అన్నారు. సంగారెడ్డి చుట్టుపక్కల నుంచి వచ్చే నియోజకవర్గ ప్రజలకు ఆరోగ్యరీత్యా సంగారెడ్డి గుండెకాయ లాంటిదని అన్నారు. దవాఖానా పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ప్రైవేటు దవాఖానాలు ఇష్టారాజ్యంగా వైద్యం చేయకుండా మెడికల్ చట్టాలను పాటించాలని సూచించారు. జిల్లా హాస్పిటల్ లో అన్ని పరికరాలు యంత్రాలు అందుబాటులో ఉండాలన్నారు. ప్రజలందరూ ప్రభుత్వ దవాఖానా లో వైద్యం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ దవఖానాలో అనుభవం గల వైద్యులు అందుబాటులో ఉంటారని తెలియజేశారు. డయాలసిస్ బెడ్లు పెంచాలని , రోగులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. దవఖాన ఆవరణలో పెండింగ్ లో ఉన్న హాస్టల్ భవనాలను,అసంపూర్తిగా ఉన్న భవనాలను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లాకలెక్టర్ క్రాంతి వల్లూరు , ట్రైనీ కలెక్టర్ మనోజ్ , టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గా రెడ్డి , మునిసిపల్ చైర్మన్ విజయలక్ష్మి , ఆర్ డి ఓ వసంత కుమారి , డి ఏం ఈ డా ' ఎన్ .వాణి, జి జి హెచ్ సూపరెంటెండెంట్ డా ' అనిల్ , జి ఏం సి ప్రిన్సిపాల్ డా 'సుధా , డి ఏం %డ%హెచ్ ఓ డా ' గాయత్రీ ,టి పి సి సి ప్రెసిడెంట్ జగ్గారెడ్డి , ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు , వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బుద్ధదేవ్ భట్టాచార్యకు సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ నివాళి

సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో మాజీ సభ్యులు, పశ్చిమబంగాల మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య (80) మరణించడం పట్ల సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ సంతాపం ప్రకటించింది. గురువారం హైదరాబాద్‌లోని ఎంబీ భవన్‌లో ఆయన చిత్రపటానికి సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య పూలమాలవేసి నివాళులర్పించారు. 'జోహార్ బుద్ధదేవ్ భట్టాచార్య, సాధిస్తాం ఆయన ఆశయాలను'అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడుతూ బుద్ధదేవ్ భట్టాచార్య మరణించడం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరనిలోటని అన్నారు. ఆయన యువజనుడిగా ఉన్నప్పటి నుంచి కమ్యూనిస్టు ఉద్యమంలో కీలకపాత్ర పోషించారని అన్నారు. సుదీర్ఘకాలంపాటు మంత్రిగా పనిచేశారని గుర్తు చేశారు. 2000 నుంచి 2011 వరకు ముఖ్యమంత్రిగా పశ్చిమబెంగాల్‌కు సేవలందించారని వివరించారు. ఆ రాష్ట్ర అభివృద్ధి కోసం విశేష కృషి చేశారని చెప్పారు. యువతకు ఉపాధి అవకాశాలను కల్పించానికి, పరిశ్రమలను నెలకొల్పడానికి క్రియాశీలకపాత్ర పోషించారని అన్నారు. ఆయన మరణానికి శ్రద్ధాంజలి ఘటిస్తున్నామని చెప్పారు. ఆయన

కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డిజి నరసింహారావు, జాన్‌వెస్లీ, టి సాగర్, పి ప్రభాకర్, రాష్ట్ర కమిటీ సభ్యులు జె బాబురావు, ప్రజాసంఘాల నాయకులు కోట రమేష్, మూడ్ శోభన్ నాయక్ తదితరులు పాల్గొని బుద్ధదేవ్ భట్టాచార్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

బదిలీలు, పదోన్నతుల అప్పీల్స్ ను సత్వరమే పరిష్కరించాలి.

బదిలీల్లో అక్రమాలకు పాల్పడిన డిఈఒలపై చర్యలు తీసుకోవాలి.

హైదరాబాద్ : బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ ముగిసి 40 రోజులు గడుస్తున్నా అప్పీల్స్ ను పరిష్కరించకపోవడాన్ని టిఎస్ యుటిఎఫ్ నిరసిస్తున్నది. వెబ్ కౌన్సెలింగ్ పద్ధతిలో ప్రక్రియ పారదర్శకంగా జరిగినప్పటికీ కొన్ని సాంకేతిక కారణాలు, అధికారుల తప్పిదాలు, సమయాభావం, అవగాహనా లోపం వలన నష్టపోయిన ఉపాధ్యాయులకు విద్యాశాఖే అప్పీల్స్ కు వారం రోజులు గడువు ఇచ్చింది. ఆమేరకు కొందరు ఉపాధ్యాయులు తమకు నష్టం జరిగిందని అప్పీల్ చేసుకున్నారు. నలభైరోజులు గడిచినా అప్పీల్స్ పరిష్కారం కాకపోవడం చేత ఆ ఉపాధ్యాయులు నిత్యం డైరెక్టరేట్ చుట్టూ తిరుగుతున్నారు. పాత స్టేషన్లో రిలీవై కొత్త స్టేషన్లో చేరకుండా కొందరు, రిలీవ్ కాకుండా కొందరు, కొత్త స్టేషన్లో జాయిన్ అయి మరికొందరు తమ అప్పీల్ పరిష్కారం కోసం ఆశగా ఎదురు చూస్తున్నారు. ఆ ఉపాధ్యాయుల అప్పీల్స్ ను పరిశీలించి సత్వరమే పరిష్కరించాల్సిన బాధ్యత విద్యాశాఖపై ఉన్నది. కనుక వెంటనే పరిష్కరించాలని టిఎస్ యుటిఎఫ్ పక్షాన కోరుతున్నాము.బదిలీలు, పదోన్నతుల్లో అక్రమాలకు పాల్పడిన ఆదిలాబాద్, మహబూబాబాద్ డిఈఒలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని టిఎస్ యుటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె జంగయ్య, చావ రవి డిమాండ్ చేశారు. ఆదిలాబాద్ డిఈఒ ప్రణీత ఉపాధ్యాయురాలి భర్తపై కోపంతో ఉపాధ్యాయురాలికి బదిలీల్లో పాయింట్లు తగ్గించి కావాల్సిన పాఠశాల రాకుండా చేశారు. మహబూబాబాద్ లో ఎస్సీ మహిళా రోష్టర్ పాయింట్లలో పురుషులకు ప్రమోషన్ ఇచ్చి అన్యాయం చేశారు. డియస్ఈ జోక్యంతో సరిచేసినప్పటికీ రావాల్సిన పాఠశాలలు వారికి దక్కలేదు. సర్వీసు నష్టపోయారు. విద్యాహక్కు చట్టం నిబంధనలకు విరుద్ధంగా ఒక ఉపాధ్యాయుడిని కార్యాలయంలో క్లరికల్ వర్క్ కోసం డెప్యుటేషన్ వేసుకుని అతని ద్వారా అక్రమాలకు పాల్పడుతున్నాడనే ఆరోపణలున్నాయి. డిఈఒ అక్రమాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఉపాధ్యాయులు పెద్దయెత్తున ఆందోళన చేస్తున్నారు. డిఈఒలపై వచ్చిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని టిఎస్ యుటిఎఫ్ పక్షాన విద్యాశాఖ కార్యదర్శికి పిర్యాదు చేసినట్లు టిఎస్ యుటిఎఫ్ నాయకులు తెలిపారు.

లంచం తీసుకుంటూ

సిబిఐకి చిక్కిన ఇడి అధికారి

ముంబై ఆగష్టు 8 : ముంబైకు చెందిన ఒక నగల వ్యాపారి నుంచి రూ. 20 లక్షల లంచం పుచ్చుకుంటున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఇడి) అసిస్టెంట్ డైరెక్టర్ ఒకరిని సిబిఐ గురువారం అరెస్టు చేసింది. ఆగస్టు 3, 4 తేదీలలో ఆ నగల వ్యాపారి ప్రాంగణాలలో ఇడి సోదాలు నిర్వహించింది. తనకు రూ. 25 లక్షల లంచం ఇవ్వకపోతే నగల వ్యాపారి కుమారుడిని అరెస్టు చేస్తానని ఇడి అసిస్టెంట్ డైరెక్టర్ సందీప్ సింగ్ యాదవ్ బెదిరించినట్లు సిబిఐ వెల్లడించింది. బేరసారాలు జరపగా రూ. 20 లక్షలకు వారి మధ్య ఒప్పందం కుదిరిందని సిబిఐ అధికారులు తెలిపారు. సెంట్రల్ బోర్డు ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సెస్(సిబిడిటి) నుంచి ఇడిలో చేరిన యాదవ్‌ను లంచం తీసుకుంటుండగా ప్రత్యక్షంగా పట్టుకున్నట్లు అధికారులు చెప్పారు.

ఉన్నమాటే చెబుతున్నాం- పంచాయతీరాజ్ గ్రామీనాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క

గ్రామ స్వరాజ్యాన్ని గంగలో కలిపి ఇప్పుడు నీతి సూక్తులు వల్లిస్తే ఎలా?

ప్రజాసేవ కోసం వచ్చిన సర్పంచ్లను పాడెనెక్కించింది మీరే

మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యలను తప్పు పట్టిన మంత్రి సీతక్క

హైదరాబాద్ : హయాంలో నిర్లక్ష్యానికి గురైన పంచాయతీలను బాగుపరిచేందుకు ఈ ప్రభుత్వం కృషి చేస్తుంది. గత ప్రభుత్వంలో ఏండ్లుగా బిల్లులు పెండింగ్ పెట్టడంతో గ్రామపంచాయతీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. తాంబూలాలు ఇచ్చాము తన్నుకు చావండి అన్నట్టు నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా పనులు చేయించి వేల కోట్ల రూపాయల బిల్లులను పెండింగ్లో పెట్టారు. కనీసం ఉపాధి హామీ బకాయిలను కూడా గదా ప్రభుత్వం చెల్లించలేదు. రాష్ట్ర స్వచ్ఛభారత్ కార్యక్రమం చేసి 940 కోట్ల బిల్లులను మా నెత్తిమీద రుద్దిపోయారు. ఇలా ఎన్నో రకాలుగా బిల్స్ పెండింగ్ లో పెట్టారు. రాష్ట్ర మాజీ ఆర్థిక మంత్రిగా హరీష్ రావు గారికి పెండింగ్ బిల్లుల బాగోతం తెలుసు. అయినప్పటికీ పదేపదే వాస్తవాలను వక్రీకరించడం అంటే ఆత్మవంచన చేసుకోవడమే అవుతుంది.అయినప్పటికీ వాటన్నిటిని ఒక్కొక్కటిగా చెల్లిస్తూ వస్తున్నాం. అయినా మా ప్రభుత్వం మీద రాజకీయ కారణాలతో లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు. గ్రామ పంచాయతీలకు నయా పైసా చెల్లించలేదని, 15%ష్ట% ఫైనాన్స్ కమిషన్ నిధులను పక్కదారి పట్టించినట్లు అవాస్తవాలను మాట్లాడటాన్ని మీ విజ్ఞతకే వదిలేస్తున్నాము. గ్రామపంచాయతీలకు మేము ఏమి చేశామో ప్రజలకు తెలుసు. 15 ఫైనాన్స్ కమిషన్ కి సంబంధించి 431.32 కోట్ల నిధులను గ్రామపంచాయతీలకు విడుదల చేశాము. దీనికి అదనంగా 323.99 కోట్ల %ఎతీఎ% నిధులను గ్రామపంచాయతీలకు విడుదల చేశాము. అయినప్పటికీ తొమ్మిది నెలల్లో 9 పైసలు కూడా విడుదల చేయలేదనడం విడ్డూరంగా వుంది. పారిశ్యుద్ధ కార్మికులకు సంబంధించి వేతనాలు విడుదల చేయలేదనడం పూర్తి అవాస్తవం. పారిశుద్ధ కార్మికుల బకాయిలు 150.57 కోట్ల నిధులను విడుదల చేస్తూ జూలై 15 న ప్రొసీడింగ్స్ ఇచ్చిన సంగతి మీకు తెలియనిది కాదు. అయినా వాటిని మరుగునపరిచి లేనిపోని ఆరోపణలు చేయడం తగదు.గ్రామాల్లో జరుగుతున్న స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో పారిశ్యుద్ధ నిర్వహణ చేపడుతున్నాం. దోమలు ప్రభలకుండా ఫాగింగ్ చేయిస్తున్న సంగతి ఢిల్లీలోనే ఎక్కువగా ఉంటున్న మీకు కనిపించడం లేదేమో.సర్పంచులను రాచి రంపాన పెట్టి.. ఇప్పుడు వారి పట్ల మోసలి కన్నీరు కార్చడం మీకే చెల్లింది. సర్పంచులకు స్వేచ్ఛ లేకుండా బలవంతంగా పనులు చేయించి వందల కోట్ల బిల్లులను పెండింగ్లో పెట్టింది మీరు కాదా? అపుడు సర్పంచ్లపై లాఠీలు జులిపించింది మీరు కాదా? అప్పుడు సర్పంచులు చేసిన పనులకు ఏండ్ల తరబడి బిల్లులు మీరు చెల్లించకనోవడంతో ఎంతో సర్పంచ్ లు ఆత్మహత్యలు చేసుకున్నారు. ప్రజాసేవ కోసం వచ్చిన సర్పంచ్లను పాడెనెక్కించింది మీరే.గ్రామ పంచాయతీల సమస్యలపై మీరు మాట్లాడటం అంటే దయ్యాలు వేదాలు వల్లించినట్టే. గ్రామ స్వరాజ్యాన్ని గంగలో కలిపి ఇప్పుడు నీతి సూక్తులు వల్లిస్తే ఎలా?అధికారం పోయిందన్న అక్కసు తప్ప పల్లెలపై మీకు ప్రేమ లేదు. వుంటే మీరు పదేళ్లలో గ్రామపంచాయతీలను ఎందుకు పట్టించుకోలేదు?

Edited, Printed Published & Owned by **KUKKLA RAJU**, Printed at: **VARNITHA PRINTING PRESS**, 6 49/99, BEEDI WORKS COLONY, ADLOOR, KAMAREDDY DISTRICT 503111. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, EDITOR: **KUKKLA RAJU**. **RNI NO TELTEL/2022/82307** Cell: 9032191112 **Email:** telanganakeratamnewspaper@gmail.com https://telanganakeratam.net